తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 255 పేజీలు: 16 వెల: 6.50











GST కార్డ్: మీరు ఎంత ఆదా చేశారో తెలుసుకోండి

## GST 2.0 సంస్కరణల ఉత్సవ్ కార్యక్రమం మరియు అభివృద్ధి కార్యక్రమాల కోసం కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌కు విచ్చేస్తున్న..

గౌ॥ భారత ప్రధాని

# శ్రీ నరేంద్ర మోదీ గారికి

గౌ॥ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

## శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు

## మరియు ఆంధ్ర రాష్ట్ర ప్రజల సహృదయ సుస్వాగతం!

**16 అక్టోబర్ 2025, సాయంత్రం 4 గంటలకు రాగమయూరి గ్రీన్‌హిల్స్‌లో**

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బహిరంగ సభ

### ప్రధాని పాల్గొనే కార్యక్రమాలు

**గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారిచే రూ.13,429 కోట్లు విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపన । ప్రారంభోత్సవాలు । జాతికి అంకితం**

### శంకుస్థాపనలు

- కర్నూలులో రూ.2,886 కోట్ల విద్యుత్ ప్రాజెక్టులు
- కర్నూలు జిల్లా, ఓర్వకల్లులో రూ.2,786 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- కడప జిల్లా, కొప్పర్తిలో రూ.2,136 కోట్ల పారిశ్రామిక కేంద్రం
- రూ.677 కోట్లతో చేపడుతున్న రైల్వే ప్రాజెక్టులు
- రూ.964 కోట్లతో చేపడుతున్న సబ్బవరం-షీలా నగర్ రోడ్డు

### ప్రారంభోత్సవాలు

- రూ.1,142 కోట్లతో చేపట్టిన 6 రహదారి ప్రాజెక్టులు
- కృష్ణాజిల్లా, నిమ్మలూరులో రూ.362 కోట్లతో చేపట్టిన రక్షణ పరికరాల ఉత్పత్తి ప్రాజెక్టు
- రూ.200 కోట్లతో చిత్తూరులో చేపట్టిన ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్

### జాతికి అంకితం

- రూ.546 కోట్లతో చేపట్టి పూర్తిచేసిన రైల్వే ప్రాజెక్టులు
- రూ.1,730 కోట్లతో నిర్మించిన 422 కి.మీ.ల శ్రీకాకుళం-అంగుల్ సహజ వాయు పైప్‌లైన్

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

**జీఎస్టీ లాభాలకు ధన్యవాదాలు - ప్రధాని, ముఖ్యమంత్రి కృషికి అభినందనలు**

16-10pg2exHMNWJQEK.qxd:16-10pg2exHMNWJQEK.qxd 1/1/02 7:23 AM Page 1





బుధవారం శ్రీశైలంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు



శ్రీశైలంలోని బహిరంగ సభ ప్రాంతంలో టిడిపి, జనసేన, బిజెపి పతాకాలు



ముస్తాబైన ప్రధాని మోడీ బహిరంగసభ వేదిక

# బెంగళూరులో గుంతల రోడ్లు ట్రాఫిక్ జామ్

## ఆస్తిపన్ను కట్టేదిలేదంటూ ప్రజల ఆగ్రహం

**బెంగళూరు, అక్టోబర్ 15:** భారీ వర్షాలు, నిర్వహణ లోపాలతో కర్ణాటక రాజధాని బెంగళూరులో గుంతల మయమైన రోడ్లపై సర్వత్రా చర్చ జరుగుతోంది. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, గుంతలు నిండిన రోడ్ల మీద ప్రయాణంలో ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అధ్వాన్నంగా మారిన రహదారులు, మౌలిక సదుపాయాలపై నగరవాసులు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. గుంతల రోడ్లతో విసిగిపోయిన స్థానికులు కర్ణాటక సర్కార్‌పై విమర్శలు చేస్తున్నారు. ఇకపై తాము ఆస్తి పనులు చెల్లించేది లేదంటూ తెగేసి చెబుతున్నారు. ప్రజలబెదిరింపుల నేపథ్యంలో ఈ సమస్యపై కర్ణాటక డిప్యూటీ సిఎం డికె శివకుమార్ స్పందించారు. రోడ్లపై గుంతలు పూడ్చే పనులు వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. అంతేకాదు నగరంలో ట్రాఫిక్‌సమస్యను సరిచేసేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పోస్ట్ చేశారు. బెంగళూరు నగరంలో ట్రాఫిక్ సజావుగా సాగేలా ప్రాధాన్యత ఇస్తున్నాం. నగరంలోని వివిధ ప్రాంతాల్లో గుంతలు పడిన రోడ్లను తారుతో పూడ్చే పనులు వేగంగా జరుగుతున్నాయి అని ఎక్స్ పోస్టులో డికె రాసుకొచ్చారు. గుంతల రోడ్లు, చెత్తకుప్పలు దర్శనమిస్తున్న బెంగళూరు దుస్థితి గురించి తీవ్ర చర్చ నడుస్తోంది. బెంగళూరును సందర్శించిన ఓ విదేశీ అతిథి తనకు ఎదురైన ప్రశ్నను బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజుందార్ షా నెటిజన్లతో పంచుకున్నారు. బెంగళూరు రోడ్లు మాత్రమే కాదు వీధుల్లో పేరుకున్న చెత్తను గురించి చైనానుంచివచ్చిన ఆ సందర్శకురాలు వేసిన ప్రశ్నను భారతీయుల దృష్టికి తీసుకువస్తున్నట్లు తెలిపారు.

# యూనిఫాంతో షూ వేసుకురాలేదని విద్యార్థినికి పనిష్మెంట్

## అవమానభారంతో విద్యార్థిని అనుమానాస్పద మృతి

**రాంచీ, అక్టోబరు 15:** చెప్పులు వేసుకుని స్కూల్‌కు వచ్చిన విద్యార్థిని చెంపపై ప్రిన్సిపాల్ కొట్టింది. నాటి నుంచి మానసికంగా కుంగిపోయిన ఆ బాలిక ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మరణించింది. జార్ఖండ్‌లోని గర్వా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బార్‌గఢ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని స్కూల్‌లో దివ్య కుమారి 12వ తరగతి చదువుతున్నది. సెప్టెంబర్ 15న ఆ విద్యార్థిని బూట్లకుబదులుగా చెప్పులు ధరించి స్కూలుకు వచ్చింది. అసెంబ్లీకి అలాగే హాజరైంది. డ్రెస్ కోడ్ పాటించని విద్యార్థిని దివ్య కుమారిని, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ద్రౌపది మింజ్ అందరి ముందు తిట్టింది. అంతేగాక ఆమె చెంపపై కొట్టింది. దీంతో కుటుంబ సభ్యులు డాల్టన్‌గంజ్‌లోని ఆసుపత్రిలో దివ్యకు ప్రాథమిక చికిత్స అందించారు. ఆ తర్వాత రాంచీలోని రిమ్స్‌కు ఆమెను రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతున్న దివ్య అక్టోబర్ 14న మరణించింది.

# ప్రధాని మోడీ రాక నేడే

>> పీఠంలో కొలువైన భ్రమరాంబిక దేవిని ప్రధాని మోడీ దర్శించుకుంటారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో ప్రధాని పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. 2024 ఎన్నికల తర్వాత అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కూటమి నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడినతర్వాత ఎపిలో ప్రధాని విశాఖ, అమరావతి ప్రాంతాల్లో పర్యటించారు. గురువారం రాయలసీమ ప్రాంతంలో ప్రధాని పర్యటన జరగనుంది.

**సభకు భారీ ఏర్పాట్లు**

జిఎస్‌టి 2.0 నిర్ణయంపై రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగ నుంచి భారీ ఎత్తున రాష్ట్ర వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం ఈ ప్రచారంలో భాగమైంది. యోగా డే సందర్భంగా ప్రభుత్వం ఏ స్థాయిలో ప్రచారం చేపట్టిందో... ఇప్పుడు సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమాన్ని అంతే ప్రతిష్టాత్మకంగా తీసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. మండలాల వారీగా, జిల్లాల వారీగా జరుగుతున్న కార్యక్రమాల పర్యవేక్షణకు.. మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేకంగా ఓ డ్యాష్ బోర్డు ఏర్పాటు చేసుకుని మరీ జిఎస్‌టి సంస్కరణలపై ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, కూటమికిచెందిన మూడు పార్టీలు చేపట్టాయి. ప్రస్తుతానికి 90 వేలకుపైగా ఈవెంట్లను రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు. సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమం సూపర్ సక్సెస్ అయిన క్రమంలో కర్నూలులో ప్రధాని హాజరు కానున్న భారీ బహిరంగ సభను అంతే సక్సెస్ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసింది. వివిధ శాఖల సమన్వయంతో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది రాష్ట్ర ప్రభుత్వం. గత 15 రోజుల నుంచి వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు నిరంతరం కర్నూలు సభను మానిటర్ చేస్తున్నారు.

సభకు వచ్చే వారికి భోజన సౌకర్యం మొదలుకుని... పార్కింగ్, సభలో సీటింగ్ ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, తిరిగి వెళ్లేటప్పుడు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా... అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం భారీ ఎత్తున ఏర్పాట్లు చేసింది. ఇక ఉమ్మడి కర్నూలు జిల్లాల నుంచి భారీ ఎత్తున ప్రజలు ఈ సభకువస్తారని అంచనా. లక్షలాది సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున దానికి తగ్గ ఏర్పాట్లు, బందోబస్తు చేపట్టారు. సభకు వచ్చే వారికి ప్రయాణ సౌకర్యం కల్పించారు. అలాగే భారీ బందోబస్తు చేశారు. సుమారు 1800 మంది బలగాలతో ప్రధాని సభకు బందోబస్తు పెడుతున్నారు. ఇక ట్రాఫిక్ జాంలు కాకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్లు పెట్టారు.

**ముఖ్యమంత్రి మానిటరింగ్... మంత్రుల మకాం**

ఇక ప్రధాని పర్యటనను సూపర్ సక్సెస్ చేసేందుకు సిఎం ప్రత్యేక దృష్టి సారించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తూనేఉన్నారు. అలాగే జిఎస్‌టి సంస్కరణ లపై క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రచారానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉన్నారు. సభకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శ్రీశైల క్షేత్రాన్ని ప్రధాని సందర్శి స్తుండటంతో ఆ దేవాలయంలో ఏర్పాట్లను.. ప్రధాని దృష్టికి తీసుకురావాల్సిన అంశాలపై అధికారులతో ముఖ్యమంత్రి, డిప్యూటీ సిఎం ఎప్పటికప్పుడుచర్చిస్తూనే ఉన్నారు. ఇక కర్నూలు జిల్లాలో మంత్రులు దాదాపు వారంరోజులనుంచి మకాంవేశారు. సభ ఏర్పాట్లపై దగ్గరుండి పర్యవేక్షి ంచారు. శాఖల వారీగా బాధ్యతలు పంచుకుంటూ, సమిష్టిగాసభకు సంబంధించిన ఏర్పాట్లపై సమీక్షి ంచు కుంటూ వారం రోజుల నుంచి కర్నూలులోనే ఉన్నారు మంత్రులు.

**రూ. 13,429 కోట్ల విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్న ప్రధాని**

కర్నూలు, నంద్యాల జిల్లాలో ప్రధాని పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ భారీ ఎత్తున ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాలను చేపట్టనున్నారు. మొత్తంగా రూ.13,429 కోట్ల మేర అభివృద్ధి పనులకు మోడీ శ్రీకారం చుట్టనున్నారు. వీటిల్లో కొన్ని శంకుస్థాపనలు, కొన్ని ప్రారంభోత్సవాలు ఉండగా.. ఓ రెండు ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు ప్రధాని. రూ.9449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేస్తుండగా... రూ.1704 కోట్ల విలువైన ప్రాజెక్టులను మోడీ ప్రారంభించనున్నారు. ఇక రూ.2276 కోట్ల విలువైన ప్రాజెక్టులను జాతికి అంకితం చేస్తున్నారు.

**అభివృద్ధి కార్యక్రమాల వివరాలివి:**

- విద్యుత్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థకు శంకుస్థాపన-రూ. 2886కోట్లు
- ఓర్వకల్లు- కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ శంకుస్థాపన రూ. 4922 కోట్లు
- కొత్త వలస- విజయనగరం మధ్య 4వ లైన్ శంకుస్థాపన రూ.493 కోట్లు
- పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య రైల్ ఫ్లైఓవర్ లైన్ శంకుస్థాపన రూ.184 కోటు
- సబ్బవరం- షీలానగర్ జాతీయ రహదారి శంకుస్థాపన రూ.964 కోట్లు
- రేణిగుంట-కడప-మదనపల్లె రోడ్డు ప్రారంభం రూ. 82 కోట్లు
- కడప-నెల్లూరు చునియంపల్లి రోడ్లు ప్రారంభం రూ. 286 కోట్లు
- కనిగిరి బైపాస్ రోడ్ ప్రారంభం రూ.70 కోట్లు
- గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి ప్రారంభం రూ.98 కోట్లు
- కళ్యాణదుర్గం- రాయదుర్గం- మొలకలమూరు రోడ్డు ప్రారంభం రూ.13 కోట్లు
- పీలేరు నుండి కలసూర్ సెక్షన్ వరకు నాలుగు లేన్ల రోడ్ ప్రారంభం రూ.593 కోట్లు
- నిమ్మకూరులోని తీనిలిలో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రారంభం రూ.362 కోట్లు
- చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ ప్రారంభం రూ. 200 కోట్లు
- కొత్తవలస -కొరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను జాతికి అంకితం రూ. 546 కోట్లు
- శ్రీకాకుళం అంగుల్ నాచురల్ గ్యాస్ పైప్‌లైన్ జాతికి అంకితం రూ.1730 కోట్లు

**ప్రధాని పర్యటన ఇలా:**

ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు ఎయిర్ పోర్టుకు ప్రధాని చేరుకుని అక్కడి నుంచి శ్రీశైల దేవస్థానానికి చేరుకుంటారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు ప్రధాని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం శ్రీశైలంలోని శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం ప్రధానమంత్రి మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో కర్నూలు సభకు చేరుకుని సభలో పాల్గొంటారు. అనంతరం ప్రధాని హెలీకాప్టర్ ద్వారా కర్నూలు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. ఢిల్లీకి తిరుగుపయనం అవుతారు.

# చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్

>> రాష్ట్రాల కంటే మనం ముందున్నాం. రాష్ట్ర పరిధిలో ఒకేసారి 16 చిత్తడి నేలలకు టెక్నికల్, గ్రీవెన్స్ కమిటీ ఆమోదం లభించింది. వీటిని అధికారికంగా గుర్తిస్తూ నోటిపై చేయబోతున్నాం. దక్షి ణ భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి చిత్తడి నేలలకు గుర్తింపు ఇచ్చి చరిత్ర సృష్టించబోతున్నాం. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో 5 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పెద్ద బీల, చిన బీల, తుంపర, చిత్తడి నేలలను ఒక కారిడార్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. 2018లో పోరాట యాత్ర సందర్భంగా సోంపేట ప్రాంతంలో చిత్తడి నేలలను పరిశీలించాను. పర్యవేక్షణ లేక పేద బీల, చిన బీల ప్రాంతం ఆక్రమణలకు గురైన విషయం స్థానికులు నా దృష్టికి తీసుకువచ్చారు. అధికారంలోకి వస్తే ప్రకృతి ప్రసాదితమైన ఆ చిత్తడి నేలలకు రక్షణ కల్పించడంతోపాటు అభివృద్ధి చేయాలని భావించాము. అటవీ, పర్యావరణ శాఖ మంత్రిగా సోంపేట చిత్తడి నేలలకు అధికారిక గుర్తింపు తీసుకువచ్చే చర్యల్లో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. పెద బీల, చిన బీల, తుంపర కలిపి వేలాది ఎకరాల్లో విస్తరించి ఉన్న చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం ఆ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తాం. ఎకో టూరిజం అభివృద్ధి చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అనంతపురం జిల్లా పరిధిలోని వీరాపురం, రాజమండ్రి సమీపంలోని పుణ్యక్షేత్రంలో విస్తరించి ఉన్న చిత్తడి నేలలు అరుదైన పక్షి జాతులకు నెలవుగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ప్రత్యేక పక్షుల సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకర్షించే విధంగా చర్యలు తీసుకుంటాం. రాష్ట్రంలోనే అతిపెద్ది చిత్తడినేలగా రాంసర్(అంతర్జాతీయ) గుర్తింపు పొందిన కొల్లేరు లాంటి సరస్సుల పరిరక్షణపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సి న అవసరం ఉంది. కొల్లేరు చిత్తడి నేల పరిరక్షణ కోసం అటవీశాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో కొల్లేరు లేక్ మేనేజ్మెంట్ అథారిటీ ఏర్పాటు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించాను. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన మిగిలిన చిత్తడి నేలలకు కూడా అంతర్జాతీయ గుర్తింపు లభించేందుకు కృషి చేయాల్లి అని చెప్పారు. నాలుగు గ్రేడుల పంచాయతీల విధానం కచ్చితంగా గ్రామీణ ప్రజలకు మేలు చేస్తుందని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ తెలిపారు.. రూర్బన్ పంచాయతీలు గుర్తించినవాటిలో పట్టణ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తాము. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. స్థానిక సంస్థల పాలనలో పారదర్శకత తీసుకువచ్చేలా సంస్కరణలు తీసుకువచ్చాము. వీటిని క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో సిబ్బంది పాత్ర కీలకం" అన్నారు. పంచాయతీలను నాలుగు గ్రేడులుగా వర్గీకరించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుందని అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పన చేపట్టడంతో అందరూ సంతోషంగా ఉన్నామని, మరింత ఉత్తేజంతో విధులు చేపడతామని వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేసిన పలు అంశాలపై ఉప ముఖ్యమంత్రి స్పందించి... వాటిపై పరిశీలన చేసి తగిన నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎపి పంచాయతీ వ్యవస్థలో సంస్కరణలు చేపట్టి నాలుగు గ్రేడులుగా పంచాయతీలను వర్గీకరించడం శుభ పరిణామమని ఎపి పంచాయతీ సెక్రెటరీస్ అసోసియేషన్ తెలిపింది. ఈ రోజు సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో అసోసియేషన్ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్‌తో సమావేశమయ్యారు. పంచాయతీ పరిపాలన వ్యవస్థలో పునర్వ్యవస్థీకరణ చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలియచేశారు.

# రాష్ట్రంలో అద్భుతాలు

>> కృత్రిమ మేధస్సును (ఏఐ)ని స్వీకరించాలి, పాఠ్యాంశాలను పునర్వ్యవస్థీకరించాలి. మన యువతను కొత్త అవకాశాలకు సిద్ధం చేయాలి. గతంలో ఐటీ విప్లవం వల్ల భారత్ లాభపడింది. 2రీ విప్లవం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల రూపురేఖలు మార్చింది. ఇప్పుడు కృత్రిమ మేధస్సు (ఏఐ)తో కొత్తతరం నగరాలు అభివృద్ధి చెందబోతున్నాయి. అందుకే విద్యకు అంతటి ప్రాధాన్యమైన పాత్ర ఉంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ విషయన్ని గ్రహించారు. అందుకే విద్య, ఐటీని ఒకే మంత్రిత్వ శాఖ కిందకు తెచ్చి, ఆ బాధ్యతలను నాకు అప్పగించారు. ఈ రెండు రంగాల్లో క్షేత్రస్థాయి అత్యుత్తమ ఫలితాలను తేవడమే నా లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో మరో ముఖ్యమైన శాఖ రియల్ టైం గవర్నెన్స్ (ఆర్టీజీ). దీనిద్వారా కృత్రిమ మేధస్సు ఆధారిత పద్ధతులను అమలుచేయడం ద్వారా రైతులు, కూలీలు వంటి వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వినియోగిస్తున్నాం. తద్వారా సమా జంలో వెనుకబడిన వర్గాల వారి ఆదాయం పెంచడమే లక్ష్యం మని అన్నారు. గ్రేటర్ విశాఖ ఎకనమిక్ కారిడార్ ను 1ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలన్నదే మా లక్ష్యం. ఇందుకోసం ప్రత్యేక అధికారులను నియమించి, ఇంటిగ్రేటెడ్ ప్రణాళికలు (ఎయిర్ పోర్టు, రైల్వే, రహదారులు) రూపొందిస్తున్నాం. హైదరాబాద్ అభివృద్ధికి 30ఏళ్లు పడితే, పదేళ్లలోనే విశాఖను అదేతరహాలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. విశాఖ, అమరావతి, రాయలసీమ ఎకనమిక్ కారిడార్ లను ప్రపంచస్థాయి అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ఎపి నెం.1గా నిలబడుతుంది. ఎంఓయులను పట్టించుకోకుండా నేరుగా ఎగ్జిక్యూషన్ కే వెళ్తున్నాం. ఆర్సెలర్ మిట్టల్ తో ఇప్పటికీ ఎంఓయు లేదు, నవంబర్ లో భూమి పూజ చేస్తున్నాం. చాలామంది దావోస్ వెళ్లి ఏంచేశారని అడిగారు. దావోస్ లో గూగుల్ క్లౌడ్ సిఇఓను సిఎంకలిశారు. నేను ముంబాయి వెళ్లినపుడు టిసిఎస్ చైర్మన్ చంద్రశేఖరన్‌తో పలు ప్రాజెక్టుల పురోగతిపై చర్చించాను. పెట్టుబడుల కోసం క్రియాశీలకంగా ముందుకెళ్తున్నామన్నారు.

# ఎపి పర్యటనపై ప్రధాని మోడీ తెలుగులో ట్వీట్

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ పర్యటనపై ప్రధాని నరేంద్ర మోడీ "ఎక్స్" వేదికగా తెలుగులో ట్వీట్ చేసారు. రేపు, అక్టోబర్ 16న నేను ఏపీలో ఉంటా.. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రార్థనలు చేస్తా.. కర్నూలులో 13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొంటా.. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతోపాటు మరిన్ని రంగాలను సంబంధించినవి అంటూ ప్రధాని మోడీ ట్వీట్ చేసారు.

# విశాఖ ఉక్కుప్లాంట్‌కు ఊరట

## షేర్లుగా విద్యుత్తు బకాయిలు మారుస్తూ ఉత్తర్వులు

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ ఉక్కు ప్లాంటుకు ఊరట లభించింది. ప్లాంట్‌కు సంబంధించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వైజాగ్ స్టీల్స్ చెల్లించాల్సిన రూ.2400 కోట్ల విద్యుత్ బకాయిలు షేర్లుగా మార్పు చేసింది. ఇందుకు సంబంధించి ఉక్కు మంత్రిత్వశాఖ ప్రతిపాదన చేసింది. ఇందుకు ఏపీ ప్రభుత్వ సుముఖతను వ్యక్తం చేసింది. మొత్తం 7 శాతం బకాయిలను షేర్ కేపిటల్‌గా మార్చేందుకు నిర్ణయం తీసింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## వారం - వర్జ్యం

16-10-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
దశమి ఉ.10.38
ఆశ్లేష మ.12.45
వర్జ్యం : రా.1.22-3.03
దు.ఉ.9.56-10.43, 2) మ.2.39-3.26
శుభసమయం: ఉ.8.15-9.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** పనులు నిదానంగా పూర్తి చేస్తారు. కోర్టు కేసులు ఓ కొలిక్కి వస్తాయి.

**వృషభం:** దూరప్రాంత ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మిథునం:**సంఘ సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కర్కాటకం :** సన్నిహితులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు.

**సింహం:**బాధ్యతలు సమర్థవంతంగా పూర్తి చేస్తారు. ఆర్థిక పరిస్థితి అనుకూలం.

**కన్య :** సంతానం కోసం అధికంగా ఖర్చు చేస్తారు. నూతన ప్రయత్నాలు కలిసివస్తాయి.

**తుల :** బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. స్థలాలు కొనుగోలు.

**వృశ్చికం:** నూతన పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి. వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**మకరం:**కొత్త కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేయటానికి విఫల యత్నం చేశారు.

**కుంభం:**ఆరోగ్య విషయంలో మెలుకువ అవసరం. చర్చాగోష్టులలో పాల్గొంటారు.

**మీనం :** పుస్తక పఠనం యందు ఆసక్తి కలిగియుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# బాలసరస్వతీ దేవి ఇక లేరు

>> తెలుగు వారికి సుపరిచితం. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగానూ ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు.తెలుగు, తమిళం, కన్నడ, హిందీతో సహా పలు భాషల్లో ఇప్పటివరకు 2000కు పైగా పాటలు ఆలపించి లలిత సంగీత సామ్రాజ్ఞిగా పేరు పొందింది బాల సరస్వతి దేవి. స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్ళిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి మ్మ, మంచి మనసుకు మంచి రోజులు తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏపి కోమల లాంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు.రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రుల పేర్లు విశాలాక్షి , కావేటి పార్థసారథి. ఆమె తండ్రి గాయకులు, ప్రధానంగా వీణ, సితారు వాయించేవారు. చెన్నైలో కొంత కాలం ఉండి అనంతరం గుంటూరుకి మారారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్లి, హిందుస్తానీ సంగీత ప్రముఖులైన ఖేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. కాగా రావు బాలసరస్వతి దేవి మరణం పట్ల సినీ,రాజకీయ ప్రముఖులు, సంగీత అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు సినీ చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం ముగిసినట్లైందని పేర్కొన్నారు.

# ఇక క్షేత్రస్థాయి తనిఖీలు

>> మరింతగా పెరుగుతుంది. ఈ అవకాశాలను రాష్ట్రం అందిపుచ్చుకోవాలి. దీని కోసం రాష్ట్రాన్ని, అమరావతి సహా వివిధ ప్రాంతాలను సిద్ధం చేస్తున్నాం. క్వాంటం వ్యాలీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇక విప్లవాత్మక అంశాలుగా మారబోతున్నాయి. నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధించటంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం ఉంటేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు అందించగలం. దీంట్లో భాగంగానే అమరావతి నగరం క్వాంటం కంప్యూటింగ్ హబ్‌గా అభివృద్ధి చెందుతుంది. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా రియల్ టైమ్ డేటాను విశ్లేషించి క్షేత్రస్థాయిలో అమలు చేస్తాం" అని చంద్రబాబు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఒక ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. విశాఖలో డేటాసెంటర్ గూగుల్‌తో ఎపి ఒప్పందం చేసుకున్నాం, ప్రపంచంలోనే ఈ నగరం అతి ఎఐ హబ్‌గా మారుతుంది.ఒక వైపు సందప సృష్టిస్తూనే.. పేదల అభివృద్ధికి కృషి చేస్తున్నాం. పి4 కింద పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఓవైపు సంపద సృష్టి.. మరోవైపు పేదల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నాం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ సొసైటీగా ఎపిని మారుస్తాం. ప్రజల జీవన ప్రమాణాలను పెంచటమే లక్ష్యం. డేటా లేక్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమాచారం, పౌరసేవలు ఇలా అన్నిటినీ అనుసంధానం చేశాం. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం డిజినెర్వ్ సెంటర్ ప్రాజెక్టులోనూ టాటాతో కలిసి పనిచేస్తున్నాం. ప్రస్తుతం కుప్పంలో అమలు అవుతోంది. దీనికి సంజీవని అని పేరు పెట్టాం. సంజీవని ద్వారా ప్రపంచంలో ఉన్న వైద్య చికిత్సల టెక్నాలజీని ఒక చోటకు తెచ్చి రాష్ట్రంలోని అందరి ఆరోగ్యాన్ని పరిరక్షించాలన్నది మా లక్ష్యమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ట్రాఫిక్ చలానాల పేరిట వాహనదారులను ఇబ్బందులు పెట్టవద్దని సిఎం సూచించారు.

రాష్ట్రంలోని కొన్ని అంశాలను రాజకీయంగా ఉపయోగించుకుని నేరాలు చేసేందుకు కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని.. ఈ తరహా వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఎం సూచించారు. పిపిపి విధానంలో మెడికల్ కళాశాలలు నిర్మిస్తుంటే ..ప్రైవేటు పరం చేస్తున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం ఆక్షేపించారు. పిపిపి ద్వారా వచ్చే మెడికల్ కాలేజీల్లో పేద విద్యార్థులకు అదనంగా మరిన్ని సీట్లు అందుబాటులోకి రావటంతో పాటు పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యం కూడా లభిస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెంచేందుకు కూడా కొందరు కుట్రలు చేశారని.. సకాలంలో సాంకేతికత వినియోగించి వారి బండారం బయట పెట్టామన్నారు. ఇప్పుడు నకిలీ మద్యం తయారు చేసి తిరిగి ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, ఐటీ, ఆర్టిజిఎస్, ఎక్సైజ్, భూగర్భ జల వనరుల శాఖ అధికారులు హాజరయ్యారు.

# గోవా మాజీ సిఎం రవినాయక్ కన్నుమూత

**పనాజి, అక్టోబరు 15:** గోవా రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ సీఎం రవి నాయక్ ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన గుండెపోటుతో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాలుగు దశాబ్దాలుగా గోవా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన రవి నాయక్ మృతితో రాష్ట్రంలో విషాద ఛాయలు అలముకున్నాయి. రవి నాయక్ మరణం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోవా మంత్రి రవి నాయక్‌జీ మరణవార్త నన్ను కలచివేసింది. అనుభవజ్ఞుడైన పరిపాలనాదక్షుడిగా, గోవా అభివృద్ధికి పాటుపడిన అంకితభావం గల ప్రజాసేవకుడిగా ఆయన చిరకాలం గుర్తుండిపోతారు. ముఖ్యంగా అణగారిన వర్గాల సాధికారత కోసం ఆయన ఎంతో తపన పడ్డారు. ఈ విషాద సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, మద్దతుదారులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా నివాళులర్పించారు.

గోవా సీఎం ప్రమోద్ సావంత్ కూడా రవి నాయక్ మృతిపై సంతాపం ప్రకటించారు. మా సీనియర్ నేత, కేబినెట్ మంత్రి రవి నాయక్ మరణం తీవ్రంగా బాధించింది. ముఖ్యమంత్రిగా, మంత్రిగా అనేక కీలక శాఖల్లో ఆయన దశాబ్దాల పాటు అందించిన సేవలు రాష్ట్రంపై చెరగని ముద్ర వేశాయి. ఆయన నాయకత్వం, వినయం, ప్రజా సంక్షేమానికి చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. రవి నాయక్ తన రాజకీయ ప్రస్థానాన్ని 1980లలో మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీ (ఎంజీపీ)తో ప్రారంభించారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరి కీలక నేతగా ఎదిగారు. ఆయన రెండుసార్లు గోవా ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. 1991లో, ఆ తర్వాత 1994లో సీఎంగా పనిచేశారు. 1998 నుంచి 1999 వరకు లోక్‌సభ సభ్యుడిగా కూడా సేవలందించారు. 2022 గోవా అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన బీజేపీలో చేరారు. ప్రమోద్ సావంత్ నేతృత్వంలోని ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో బలమైన సంబంధాలు కలిగిన నేతగా, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వ్యక్తిగా ఆయనకు మంచి పేరుంది.

# మన్యంలో మళ్లీ రగులుతున్న పోలవరం

## నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలంటూ ఆందోళన

**చింతూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త:** మన్యంలో మళ్లీ పోలవరం రగులుతుంది.పోలవరం బ్యాక్ వాటర్‌తో ఈ ఏడాది పంటలు పండే పరిస్దితి కూడా లేకుండా పోయింది.నాలుగు నెలల పాటు రహదారులు నీటమునిగి ప్రజలు అవస్దలు పడ్డారు.వ్యవసాయం చేయాల్సిన సమయంలో చేయాటనికి వాతావరణం అనుకూలించక,పోలవరం బ్యాక్ వాటర్‌తో పంటభూములు నీటమునిగి వ్యవసాయం దాదాపు కనుమరుగు అయ్యే పరిస్దితి.దాంతో రోజు వారి కూలీలకు కూలి దొరకని పరిస్దితి.కాస్తో కూస్తో ఆర్దికంగా ఉన్న కుటుంబాలు గ్రామాలను వదిలి వేరే ప్రాంతాలకు తరలిపోతున్నాయి.సామాన్యులు, మద్య తరగతి కుటుంబాలు పోలవరం పరిహారం కోసం ఎదురుచూస్తు కాలం వెళ్ళ దీస్తున్నారు.బుధవారం చింతూరు ఐటిడిఎలో జిల్లా కలెక్టర్ గ్రీవెన్సె నిర్వహిస్తున్న సమయంలో కడుపు మండిన ముంపు గ్రామాల ప్రజలు తమ సమస్యను జిల్లా కలెక్టర్ ఎయస్ దినేష్‌కుమార్,చింతూరు ఐటిడిఎ పివో శుభం నోక్వాల్‌కు తెలియజేయటానికి తరలివచ్చిన సుమారు 2వేల మంది చింతూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐటిడిఎ ముందు బైటాయించారు.ఐటిడిఎ కార్యాలయం గెట్లను మూసేసిన పోలీసులు ఆందోళకారులు ఎవరు లోపలి రాకుండా గెట్ల వద్ద అడ్డుకున్నారు.బుధవారం ఎండ తీవ్రత కూడా ఎక్కువగా ఉండటంతో జిల్లా కలెక్టర్ బయటకు రావాలని నినాదాలు చేసిన ఆందోళకారులు గెట్లను నెట్టివేసి గ్రీవెన్స్ సెల్ లోపలికి ప్రవేశించే ప్రయత్నం చేశారు.ఐటిడిఎ కార్యాలయం లోపలి గేట్లు మూసివేన పోలీసులు ఆందోళకారులను నిలువరించారు.విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి వెళ్ళటంతో బయటకు వచ్చిన ఆయన ఆందోళకారులతో మాట్లాడి వారి సమస్యలు విన్నారు.బాధితులు తమకు పోలవరం పరిహారం త్వరగా ఇచ్చి గ్రామాలను ఖాళీ చేయించి తమకు పునరావాసం కల్పించాలని,ఈ ఏడాది వేసిన పంటలు వరదలు, బ్యాక్ వాటర్ కారణంగా కుళ్ళిపోయాయని,తమకు పంట నష్ట పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఇంకా లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ఉందని ,వాణిజ్య పంటలు వేసుకునే కాలం కూడా వెళ్ళిపోయిందని,ఈ ఏడాది తమకు పంటలు పండే అవకాశం లేదని,తమ భాధను అర్దం చేసుకోని తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు వివరించారు.దాంతో స్పందించిన కలెక్టర్ పోలవరం ప్రాజెక్టు ఉన్నతాధికారు లతో మాట్లాడి మొదటి దశగా 41.15కాంటూరు ఉన్నవాటిని పర్వేలు పూర్తి చేసి న్యాయం చేయటానికి ప్రయత్నం చేస్తామని హామి ఇచ్చారు.

16-10Pg3fV.qxd:16-10Pg3fV.qxd 1/1/02 7:21 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

16-10-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 255 పేజీలు: 16 వెల: 6.50

గోవా మాజీ సీఎం రవినాయక్ కన్నుమూత 2లో

పోర్టులు, రైల్వే ద్వారా సంపద సృష్టి: సిఎం చంద్రబాబు 6లో




# ఇక క్షేత్రస్థాయి తనిఖీలు



గురువారం జరిగిన ఆర్టిజిఎస్, గవర్నెన్స్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు

### ప్రభుత్వ పథకాల అమలుతీరును స్వయంగా పరిశీలిస్తా

### ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నాం

### వన్ గవర్నమెంట్-వన్ సిటిజన్ విధానం అమలు

### ఆర్టీజిఎస్, గవర్నెన్స్‌పై సమీక్షలో సిఎం చంద్రబాబు

**విజయవాడ ,అక్టోబరు15, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, కార్యక్రమాల అమలు తీరు తెలుసుకునేందుకు నవంబరు నెల నుంచి క్షేత్రస్థాయిలో పర్యటిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రతీ పౌరుడికీ సంక్షేమ ఫలాలు ఎలా అందుతున్నాయో అనే అంశాన్ని తనిఖీ చేస్తానని సిఎం అన్నారు. బుధవారం సచివాలయంలోని ఆర్టిజిఎస్ కేంద్రంలో ప్రభుత్వ సేవల్లో సంతృప్త స్థాయి సహా రియల్ టైమ్ గవర్నెన్స్ పనితీరుపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు మెచ్చేలా సుపరిపాలన అందిస్తున్నామని.. పాలనలో సుస్థిర విధానాలను అమలు చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. గతనెల 22వ తేదీ నుంచి నిర్వహిస్తున్న సూపర్ జిఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా జిఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగిన ప్రయోజనాలు, లబ్ధి తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ఫీడ్ బ్యాక్ వివరాలను సిఎం పరిశీలించారు. నిత్యావసరాలు, ఇతర ఉత్పత్తులపై పన్నులు తగ్గిన అంశంపై గిరిజన ప్రాంతాల్లో మరింత అవగాహన కల్పించాలని సిఎం సూచించారు. దీపావళి పండుగ తర్వాత కూడా సూపర్ జిఎస్టీ ద్వారా పన్నుల తగ్గింపు, తద్వారా ధరలు తగ్గిన అంశాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పేర్కొన్నారు. జిఎస్టీ 2.0 సంస్కరణల వల్ల కలిగే లబ్ధిని స్లైడ్స్ ద్వారా సినిమా థియేటర్లలో ప్రదర్శించాలని సిఎం సూచించారు. వివిధ శాఖలు అందించే ప్రభుత్వ సేవలపై టెక్నాలజీ డేటా ఆడిటింగ్ ద్వారా సంతృప్త స్థాయిని అంచనా వేస్తామని సిఎం స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలకు అధికారులు ఇచ్చే సమాచారానికి పొంతన ఉండాలని సిఎం అన్నారు. సామాన్యుడికి మెరుగైన సేవలు అందించటమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. వన్ గవర్నమెంట్ వన్ సిటిజన్ అన్న విధానంతో సమర్థవంతంగా ప్రజలకు సేవలందిస్తామని అన్నారు. దీనిపై నవంబరు మొదటి వారంలో మంత్రులు, కార్యదర్శులు, కలెక్టర్ల పనితీరును మదింపు చేస్తామని సిఎం అన్నారు. ఇన్సిడెంట్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా వేర్వేరు ఘటనల్ని సమన్వయంతో పర్యవేక్షించటంతో పాటు త్వరితగతిన బాధితులకు స్వాంతన కలిగించేలా చర్యలుతీసుకోవాలని సూచించారు. సంపద సృష్టి జరగాలంటే ఆర్థిక వృద్ధి అవసరం. గత 10 యేళ్లలో 11వ ఆర్థిక వ్యవస్థ నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాం. త్వరలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్నాం. అప్పుడు సంపద

>>2


బుధవారం శ్రీశైలం ప్రాంతంలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న పోలీసు ఉన్నతాధికారులు

## ప్రధాని మోడీ రాక నేడే

**• కర్నూలు, నంద్యాల జిల్లాల్లో పర్యటన • మల్లన దర్శనం, ప్రత్యేక పూజలు • పిఎం టూర్ ప్రాంతాల్లో భారీ భద్రత • ఏర్పాట్లు పర్యవేక్షించిన మంత్రులు, డిజిపి • పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**



**విజయవాడ, కర్నూలు, శ్రీశైలం, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** జిఎస్‌టి సంస్కరణలతో ప్రజలకు ధరల భారాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేపడుతోంది. జిఎస్‌టి సంస్కరణల నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రచార కార్యక్రమాన్ని పండుగలా జరుపుతోంది. దసరా నుంచి దీపావళివరకు సూపర్ జిఎస్‌టి సూపర్ సేవింగ్స్ పేరుతో ఈ ప్రచారాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తోంది. ఈవేడుకల్లో పాల్గొనేందుకు గురువారం ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి రానున్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్ పోస్టు సమీపంలో జరిగే బహిరంగ సభలో ప్రధాని పాల్గొననున్నారు. అలాగే సభకు వచ్చే ముందు శ్రీశైలం దివ్యక్షేత్రానికి వెళ్లి జ్యోతిర్లింగ మూర్తి శివుణ్ణి, శక్తి

>>2



## నాటి మేటి గాయని రావు బాలసరస్వతీ దేవి ఇక లేరు

### తెలుగు, తమిళం, కన్నడం, హిందీ సహా పలు భాషల్లో నేపథ్యగాయనిగా ప్రసిద్ధి

**హైదరాబాద్, అక్టోబరు 15,ప్రభాతవార్త:** తెలుగు సినీ సంగీతప్రపంచంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది.తెలుగు చిత్రసీమ తొలి తరం నేపథ్య గాయనిగా ప్రసిద్ధి చెందిన రావు బాలసరస్వతిదేవి (97) బుధవారం ఉదయం హైదరా బాద్‌లో కన్నుమూశారు. హైదరాబాద్ మణి కొండలోని స్వగృహంలో బుధవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 1928 ఆగస్ట్ 29నజన్మించినబాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాలతో

>>2

## సోంపేట చిత్తడి నేలల్లో టూరిజం కారిడార్



### ఒకేసారి 16 చిత్తడి నేలల గుర్తింపు గర్వకారణం

### వీరాపురం పుణ్యక్షేత్రంలో ప్రత్యేక పక్షి సంరక్షణ కేంద్రాలు

### కొల్లేరు లేక్ మేనేజ్‌మెంట్ అథారిటీకి ప్రతిపాదనలు: డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్తడి నేలల సంరక్షణ భావితరాల భవిష్యత్తుకు అవసరమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణ, భూగర్భ జలాల పెరుగుదల, పర్యాటక అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున చిత్తడి నేలల గుర్తింపు ప్రక్రియకు శ్రీకారం చుట్టామన్నారు., ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 16 చిత్తడి నేలలను గుర్తించి, వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దక్షిణ భారతదేశ చరిత్రలో ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున చిత్తడి నేలలకు గుర్తించిన రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్ర సృష్టించబోతోందని తెలిపారు. అందులో సోంపేట, తవిటి మండలాల పరిధిలో వేలాది ఎకరాల్లో విస్తరించి వున్న మూడు చిత్తడి నేలలను అనుసంధానిస్తూ భారీ పర్యాటక ప్రాజెక్టుకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. కొల్లేరు మాదిరిగా మరిన్ని చిత్తడి నేలలకు రాంసర్ గుర్తింపు దక్కేలా అటవీ శాఖ వన్యప్రాణి విభాగం ఆధ్వర్యంలో చర్యలు చేపడతామని చెప్పారు.మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన స్టేట్ వెట్ ల్యాండ్ అథారిటీ సమావేశం జరిగింది. సుప్రీంకోర్టు ఆదేశాలకు అనుగుణంగా చిత్తడి నేలల భౌగోళిక సరిహద్దుల గుర్తింపు, అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "సుప్రీం కోర్టు ఆదేశాలకు లోబడి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిత్తడినేలల భౌగోళిక గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా 23,450 చిత్తడి నేలలు ఉన్నాయి. అందులో 99.3 శాతం నేలలకు డిజిటల్ సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. వీటికి ఈ నెల 28 లోపు భౌతిక సరిహద్దుల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అందుకోసం అటవీ శాఖ, రెవెన్యూ, సర్వే విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి ఆ ప్రక్రియను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలన్నారు. పోరాటయాత్రలో సోంపేట చిత్తడి నేలలను పరిశీలించానన్నారు. చిత్తడినేలల గుర్తింపు, అభివృద్ధి ప్రక్రియలో అన్ని

>>2

## మన్యంలో మళ్లీ రగులుతున్న పోలవరం

2లో

## పరకామణి చోరీ కేసు రికార్డులు హైకోర్టుకు

**రేపు సమర్పించనున్న సిఐడి అధికారులు, ఇక సూత్రధారులు బట్టబయలు!**

**తిరుమల,అక్టోబరు 15ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి భక్తులు ఎంతో భక్తివిశ్వాసాలతో శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించే కానుకల లెక్కింపు పరకామణి నుండి విదేశీ కరెన్సీ ని చోరీచేసినఘటనలో సిఐడిఅధికారులు హైకోర్టుకు సమర్పించనున్న రికార్డులు కీలకంకానున్నాయి. ఈ కేసుకు సంబంధించిన రికార్డులను సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ తిరుమల వన్‌టౌన్ పోలీసుస్టేషన్ నుండి స్వాధీనం చేసుకున్న విషయంతెలిసిందే. హైకోర్టు ధర్మాసనం ఆదేశాలతో స్వయంగా సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్ తిరుమలకు చేరుకుని మంగళవారం టిటిడి పరకామణి భవనం,లోపల కరెన్సీ నోట్లు, నాణేల లెక్కింపు ప్రక్రియ,భద్రత అంశాలపై గమనించారు. ఈ కేసుపై తిరుమల పోలీసు,విజిలెన్స్ అధికారులతో చర్చించారు. విచారణ చేపట్టారు. అయితే స్వాధీనం చేసుకున్న రికార్డులను రెండురోజుల్లో హైకోర్టుకు అప్పగిస్తామని డిజి అయ్యన్నార్ తెలిపారు. 2023 మార్చినెలలోని పరకామణిలో చోరీ కేసు వివరాలను తిరుమల పోలీసుల నుండి స్వాధీనం చేసుకున్న అయ్యన్నార్ తదుపరి కోర్టుకు సమర్పిస్తే సూత్రధారులెవరనేది తేల్చేయనుంది. ఇప్పుడు ఆ రికార్డుల్లోని కీలక ఆధారాలపై తదుపరి ఏం జరగనుందనే ఉత్కంఠ టిటిడిలో నెలకొంది.2023 మార్చిలో జరిగిన ఈ చోరీ కేసు విచారణ, పూర్తిస్థాయి దర్యాప్తు చట్టపరంగానే సాగించారా!లేక ఏదేని అక్రమాలు చోటుచేసుకున్నాయా అనేది ఇప్పుడు హైకోర్టు ధర్మాసనం వెలువడించే నిర్ణయంపై ఆధారపడనుంది. సిఐడి డిజి ప్రత్యేక బృందం రికార్డులు హైకోర్టుకు సమర్పించిన తరువాత ఏం జరగనుందినేది టిటిడిలో,పోలీసుశాఖలో ఉత్కంఠనెలకొంది.

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ

### 70 మంది అనుచరులతో లొంగుబాటలో ఆశన్న

### జగ్దేవ్‌పూర్‌కు రెండు బస్సుల్లో చేరుకున్న బృందం

**హైదరాబాద్, అక్టోబరు 15, ప్రభాతవార్త:** ఆపరేషన్ కగార్‌తో కకావికలం అవుతున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురు దెబ్బ తగిలింది. పార్టీ కేంద్రకమిటీ సభ్యుడు, మహారాష్ట్ర అధిపతి మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ భూపతి 62 మంది అనుచరులతో మహారాష్ట్ర సిఎం దేవేంద్ర పడ్న వీస్ సమక్షంలో ఆయుధాలతో బుధవారం నాడు లొంగిపోగా ఆయన బాటలోనే మరో సీనియర్ నేత కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవ రావు అలియాస్ ఆశన్న 70 మంది అనుచరులతో ఆయుధాలతో గురువారం నాడు చత్తీస్‌ఘడ్ సిఎం విష్ణుదేవ్ సాయ్ ఎదుట లొంగి పోనున్నారు. ఇం దుకు సంబంధించి ఛత్తీస్‌ఘడ్‌లోని జగ్దల్‌పూర్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. కాగా ఆశన్న బృందం రెండు బస్సుల్లో ఆయుధాలతో బుధవారం సాయంత్రం జగ్దల్‌పూర్‌కు చేరుకుంది.

## డబుల్ ఇంజిన్ బుల్లెట్ రైలుతో రాష్ట్రంలో అద్భుతాలు


బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి లోకేష్

**• సమష్టి కృషివల్లే రాష్ట్రానికి గూగుల్ రాక • ఉత్తరాంధ్రకు భారీ పెట్టుబడులు • పేద విద్యార్థుల మేలుకే పిపిపి విధానం • మీడియాతో మంత్రి లోకేష్**

**విజయవాడ,అక్టోబరు 15, ప్రభాత వార్త ప్రతినిధి:** చరిత్ర సృష్టించాలన్నా, దాన్ని తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దేశంలోనే అతిపెద్ద ఎఫ్‌డీఐ సాధించామని తెలిపారు. 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడులతో గూగుల్ ఏఐ హబ్ ఏర్పాటు చేయబోతుందని వెల్లడించారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని, ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేష్ అన్నారు. 'కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి. గూగుల్ పెట్టుబడితో లక్షమందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయి. సెప్టెంబర్ 2024లోగూగుల్ ప్రతినిథులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను.వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా.నవంబర్‌లో గూగుల్ ప్రతినిథులు సిఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోడీ,కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్ని చోట్లా చర్చలు జరుగుతున్నాయి.విశాఖపట్నంలో ఏర్పాటుకానున్న ఏఐ హబ్ కేవలం భారతదేశానికి, ఆంధ్రప్రదేశ్‌కు సేవలు అందించడం మాత్రమే కాదు... ప్రపంచ వేదికపై భారత్ కీలకపాత్ర పోషించేలా చేస్తుంది, అందుకే యావత్ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం ఈ ప్రాజెక్టు కోసం సమష్టిగా కలిసి పనిచేసిందని రాష్ట్ర మంత్రి లోకేష్ అన్నారు. అంతర్జాతీయంగా అధునాతన సాంకేతికతలోవస్తున్న మార్పులకు అనుగుణంగా మన యువత నైపుణ్యం పెంచుకోవాలి,

>>2

## మద్యం కొనాలంటే.. క్యుఆర్ కోడ్ తప్పనిసరి!

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నకిలీమద్యం నివారణకు రాష్ట్రప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు ప్రభుత్వం చేపట్టింది నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలను ఎక్సైజ్ శాఖ అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన విధించింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఎపి ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్‌కోడ్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శించాలని ఆదేశాలు జారీ చేసింది. 'ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం' అని బోర్డులు పెట్టాలని నిబంధనల్లో తెలిపింది.వినియోగదారులకు విక్రయించే ముందు, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ ప్రామాణికతను ధృవీకరించాలని నిబంధన విధించింది ప్రభుత్వం. మద్యం బాటిల్‌పై సీల్, క్యాప్, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతిదుకాణం, బార్‌లో 'డైలీ లిక్కర్ జెన్యునైనెస్ వెరిఫికేషన్ రిజిస్టర్' అమలు చేయాలని ఆదేశించింది. క్యుఆర్ కోడ్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలోర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని, తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిస్టర్లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకంచేయాలని పేర్కొంది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో పేర్కొంది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని.. నకిలీమద్యం కనుక్కుంటే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

16-10pg7exHMNWJQE.qxd:16-10pg7exHMNWJQE.qxd 1/1/02 7:43 AM Page 1



# రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీ

## ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ

● తాత్కాలిక భవనాలలో ఏర్పాటు యోచన ● ఈ ఏడాది నుంచే అడ్మిషన్లకు చర్యలు
● రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర కసరత్తు ● ప్రత్యేక అధికారుల నియామకానికి ప్రతిపాదనలు

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎట్టకేలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొట్టి శ్రీరాములు తెలుగు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాలు ప్రత్యేకంగా ఏర్పడనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రారంభించేందుకు ఏపీ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ చర్యలు చేపట్టింది. ఉమ్మడి ఏపీలో ఏర్పాటైన ఈ రెండు విశ్వవిద్యాలయాలు హైదరా బాద్‌లో ఉన్నాయి. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం గత సంవత్సరం జూన్ 2 నాటికి 10 ఏళ్లు పూర్తయినందున అవి ఏపీలో సేవలను నిలిపివేశాయి. దీంతో రాష్ట్రంలో కొత్తగా తెలుగు విశ్వవిద్యాలయాన్ని రాజమహేంద్రవరంలో, అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యా లయాన్ని ఏలూరు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు.




ఇందుకోసం ఏలూరు జిల్లాలో రెండుచోట్ల భూములను పరిశీలించిన కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక పంపారు. వీటిల్లో ఒకటి ఎంపిక చేయనున్నారు. భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు అంబేద్కర్ వర్సిటీని తాత్కాలికంగా ఎక్కడో, చోట ఏర్పాటు చేసి, ప్రవేశాలు నిర్వహిస్తారు. తెలుగు విశ్వవిద్యాలయానికి శ్రీశైలం, కూచిపూడి, రాజమహేంద్రవరంలో పీఠాలు ఉన్నాయి. గత ఏడాది ప్రవేశాలు నిర్వహించనందున ఇప్పుడు రెండో ఏడాది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. రాజమహేంద్రవరంలో భవనాలను ఆధునికీకరించి విశ్వవిద్యాయాల కార్యకలాపాలు ప్రారంభిస్తారు. విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రారంభ బడ్జెట్ కింద రూ.20 కోట్లు, జీత భత్యాలు, మౌలిక సదుపాయాల కల్పనకు మరో రూ.30 కోట్లు అవసరం కావొచ్చని ఇటీవల అధికారులు ప్రతిపాదించారు. ప్రస్తుతం హైదరాబాద్ వర్సిటీలో 22 విభాగాలు, 40 కోర్సులు ఉన్నాయి. వీటన్నింటినీ ఇక్కడ ప్రారంభించాలంటే 72 బోధన పోస్టులు, 115 బోధనేతర పోస్టులు అవసరమవుతాయి. మొదట డిమాండ్ ఉన్న కోర్సులను ప్రారంభిస్తారు.

**తాత్కాలిక భవనాల్లో అంబేద్కర్ వర్సిటీ:**

అంబేద్కర్ విశ్వవిద్యాలయం తరఫున ఏపీలో 76 దూరవిద్య కేంద్రాలున్నాయి. డిప్లొమో, డిగ్రీ, పీజీ కోర్సుల్లో కలిపి ఏటా 16 వేల మంది వరకు ప్రవేశాలు పొందుతారు. ఫీజుల రూపంలోనే విశ్వవిద్యాలయాలకు ఏపీ నుంచి రూ.21 కోట్ల ఆదాయం వస్తోంది. ఏపీ స్టడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి జీతాల కింద ప్రభుత్వం ప్రతి సంవత్సరం రూ.5.40 కోట్లు చెల్లిస్తోంది. రాష్ట్రంలో కొత్తగా వర్సిటీ ఏర్పాటు చేస్తే బోధన 50, బోధనేతర పోస్టులు 68 వరకు అవసరమవుతాయి. అద్దె భవనంలో దీన్ని ఏర్పాటు చేసి, వీటిని నిర్వహించేందుకు రూ.63.85 కోట్లకు పైగా కావాలని ఇటీవల అధికారులు ప్రతిపాదించారు.

**ఈ ఏడాది నుంచే ప్రవేశాలు:**

తెలుగు, అంబేద్కర్ వర్సిటీల్లో గత ఏడాది ఎలాంటి ప్రవేశాలు చేపట్టలేదు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు నిర్వహిస్తారు. అంబేద్కర్ సార్వత్రిక వర్సిటీ ఏపీలోని స్టడీ కేంద్రాల్లో పనిచేస్తున్న సిబ్బందికి 10 నెలలుగా జీతాలు పెండింగ్‌లో ఉన్నాయి. గతంలో ఏపీ నుంచి జీతాల బిల్లు పంపిస్తే విశ్వవిద్యాలయాలు ఆమోదించిన తరువాతే చెల్లింపులు చేసేవారు. ఇకపై ఈ పరిస్థితులు ఉండవంటున్నారు. ఇప్పటికే ప్రత్యేక అధికారులను నియమించాలని నిర్ణయించింది. తెలుగు వర్సిటీకి మునిరత్నం నాయుడు, అంబేద్కర్ వర్సిటీకి ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ విజయభాస్కర్‌ను ప్రత్యేక అధికారులుగా నియమించేందుకు ప్రభుత్వం దగ్గర ప్రతిపాదనలు ఉన్నట్లు సమాచారం. ఈ విశ్వవిద్యాలయాల వ్యవస్థ గాడిలో పడాలంటే ప్రత్యేకాధికారులుగా వారినే నియమించాలనే ఆలోచనలో ఉన్నత విద్యాశాఖాధికారులు ఉన్నారంటున్నారు.



## రైల్వే స్క్వాడ్ తనిఖీలు

### ఒక్కరోజే రూ.37.06 లక్షలు వసూలు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 15 ప్రభాతవార్త:** రాయలసీమ రైల్వే డివిజన్‌లో టిక్కెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిపై ప్రత్యేక ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు సోదాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత పండుగల సీజన్‌లో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో టిక్కెట్‌లు తీసుకోకుండా ప్రయాణిస్తున్న వారి నుండి ఒకేరోజున రికార్డు స్థాయిలో రూ.37.06 లక్షలు వసూలు చేసి సరికొత్త రికార్డును గుంతకల్లు రైల్వే డివిజన్ నెలకొల్పింది. దక్షి ణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఇతి పాండే, డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, సీనియర్ డిసిఎం మనోజ్ ఆదేశాలమేరకు డిసిఎం శ్రీకాంత్ రెడ్డి, ఏసిఎం ధనుంజయ్ కుమార్ సింగ్ అధ్వర్యంలో ప్రత్యేక స్క్వాడ్ బృందాలు మంగళవారం రైల్వే డివిజన్ వ్యాప్తంగా ఏకకాలంలో ఆకస్మిక తనిఖీలను నిర్వహించాయి. యాత్రికులు టిక్కెట్ తీసుకోకుండా/ సరైన టిక్కెట్ లేకుండా రైళ్ళలో ప్రయాణిస్తున్న వారి నుండి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ దాడులలో మంగళవారం సాయంత్రానికి రూ.28 లక్షలు వసూలు చేయగా, నిర్ణీత గడువు అర్ధరాత్రి 12:00 గంటల సమయానికి నమోదైన మొత్తం 5,343 కేసుల నుండి మొత్తం రూ.37.06 లక్షలు వసూలు చేయడం విశేషం.



## తమ్ముని చావుచూసి ఆగిన అక్క గుండె

### - మరణంలోనూ వీడని అక్కాతమ్ముళ్ళ బంధం

**చౌడేపల్లి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** అన్నింటికంటే పేగు బంధాన్ని ఉత్తమమైనది. నలుగురు ఆడపిల్లలకు ఒకడే మగబిడ్డని చిన్నతనం నుంచి తమ్ముడ్ని అల్లారు ముద్దుగా చూసిందా సోదరి... అలాంటి తమ్ముడు ఆకస్మికంగా మృతి చెందిన విషయాన్ని జీర్ణించుకోలేక పోయిందా అక్క... మృతదేహాన్ని చూసిన వెంటనే గుండె పగిలి అక్కడే ప్రాణాలు విడిచింది. ఈ విషాదకరమైన సంఘటన చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలం పెద్దయల్లకుంట్ల పంచాయతీ చెడుగుట్లపల్లిలో చోటు చేసుకొంది. గ్రామంలోని ఓబులప్ప, గుంటెమ్మలకు నలుగురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లడు జన్మించారు. వారిలో గంగరాజు(45) చివరి వాడు. కాగా జయమ్మ(55) అందరికంటే పెద్దావిడ. తల్లిదండ్రులు మరణించడంతో అందరి బాధ్యతలను జయమ్మ మరికొందరు అక్కాచెల్లెళ్ళు చూసుకొంటూ వచ్చారు. ముఖ్యంగా గంగరాజు అంటే చిన్నతనం నుంచి వారందరికీ మమకారం ఎక్కువగా వుండేది. ఈక్రమంలో గంగరాజు క్యాన్సర్ బారిన పడ్డాడు. వ్యాధి తీవ్రత అధికం కావడంతో మరణించాడు. దీంతో సోమల మండలం సోమాదిగుట్టపల్లిలో వున్న జయమ్మ సోదరుడి మరణవార్త విని వెంటనే అమ్మగారిళ్ళు చెడుగుట్లపల్లికి చేరుకొంది. గంగరాజు మృతదేహాన్ని చూసి రోదిస్తూ కుప్పకూలి పడిపోయింది. గుర్తించిన బంధువులు ఆమెను స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మార్గమధ్యలోనే జయమ్మ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఒకే పేగును తెంచుకొని పుట్టిన బంధం చావులోనూ వీడలేదని గ్రామస్తులు, బంధువులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. కాగా జయమ్మ మృతదేహానికి సోమాదిగుట్టపల్లిలో అంత్య క్రియలు నిర్వహించారు.

## అమరావతిలో రాజభవన్ నిర్మాణం

## రూ.212 కోట్లు మంజూరు

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతిలో రాజ్‌భవన్ నిర్మాణానికి రూ.212.22 కోట్లు మంజూరుచేస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 8న జరిగిన సీఆర్డీఏ 53వ అథారిటీ సమావేశంలో ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అనంతరం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశంలోను ఈ అంశంపై ఆమోదం లభించింది,. గవర్నర్ రెసిడెన్స్ కాంప్లెక్స్ లో గవర్నర్ నివాస సముదాయం, సమావేశ మందిరం, గవర్నర్ కార్యాలయం, రెండు అతిథి గృహాలు, ఆరు ఆఫీసు క్వార్టర్ల నిర్మాణాలు చేపట్టనున్నారు. రాజ్‌భవన్‌ను కుడా నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## కోనసీమలో దారుణం

### ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 15 ప్రభాతవార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు మండలం, మడికి శివారులోని చిలకపాడు గ్రామంలో బుధవారం రాత్రి హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా సెలూన్ షాప్ నిర్వహిస్తున్న పావులూరి కామరాజు అలియాస్ చంటి (36) తన ఇద్దరు చిన్నారులను విషం తాగించి, అనంతరం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చంటి భార్య నాగదేవి ఐదేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకుంది. ఆ ఘటనపై అప్పటినుంచి కోర్టులో కేసు నడుస్తుండగా, ఇటీవలే రాజీ కుదిరిందని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఏమైందో తెలియదు కానీ, బుధవారం రాత్రి అయిదవ తరగతి చదువుతున్న కుమారుడు అభిరామ్ (11), ఒకటవ తరగతి చదువుతున్న త్రినాథ్ గౌతమ్ (8)లకు పురుగుమందు తాగించి, అనంతరం ఫ్యాన్‌కు ఉరివేసుకుని చంటి ప్రాణాలు తీసుకున్నాడు. ఈ ఘటనకు సంబంధించి చంటి ఓ వీడియో రికార్డు చేసినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే రావులపాలెం రూరల్ సిఐ సి.హెచ్. విద్యాసాగర్, ఆలమూరు ఎస్సై జి.నరేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఉదయపూర్‌లో లేక్‌లో పర్యటిస్తున్న మంత్రి దుర్గేష్


## ఉదయపూర్‌లో మంత్రి దుర్గేష్

### - కృత్రిమ మంచినీటి సరస్సు లేక్ పిచోలా, మాన్సూన్ ప్యాలెస్ సందర్శన

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ పర్యాటక శాఖ మంత్రి మంత్రి కందుల దుర్గేష్ ఉదయపూర్‌లో పర్యటించారు. అక్కడి పర్యాటక ప్రాంతాలను సందర్శించారు. సరస్సుల నగరం ఉదయపూర్ అద్భుతంగా ఉందని ప్రశంసించిన మంత్రి దుర్గేష్, ఇక్కడ పర్యాటక ప్రాంతాల్లో అవలంబిస్తున్న విధానాలు ఏపీలో అమలు చేస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అధ్యక్షతన జరిగిన కాన్ఫరెన్స్‌కు హాజరై, సమావేశం ముగిసిన అనంతరం ఉదయపూర్‌లోని ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాలను మంత్రి కందుల దుర్గేష్ దర్శించారు. ఈ సందర్భంగా బోట్‌లో వెళ్లి కృత్రిమ మంచినీటి సరస్సు లేక్ పిచోలాను సందర్శించారు. అక్కడే ఉన్న జగ్ నివాస్, జగ్ మందిర్‌లను దర్శించారు. అక్కడి కోట చారిత్రక వైభవాన్ని స్థానిక గైడ్స్ ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఉదయపూర్ మాన్సూన్ ప్యాలెస్‌ను సందర్శించి కలియ తిరిగారు. అక్కడ చారిత్రక విశేషాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ భారతదేశంలోని అత్యంత అందమైన నగరాల్లో సరస్సుల నగరంగా పేరుగాంచిన ఉదయపూర్ ఒకటని కొనియాడారు. పెద్ద రాజభవనాలు, ప్రశాంతమైన సరస్సులు, చారిత్రక కోటలు ఇక్కడి వైభవాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు. ఈ పర్యాటక పర్యటన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లోని పర్యాటక ప్రాంతాల్లో ఇక్కడ అవలంబిస్తున్న విధానాలు అమలు చేస్తే బాగుంటుందని అపించిందన్నారు.

## స్కూళ్లల్లో 23 నుంచి ఆధార్ క్యాంపులు

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ, వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 30 వరకు రాష్ట్రంలోని పాఠశాలల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ డైరెక్టర్ కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. 5 నుంచి 15 సంవత్సరాల మధ్య వయసు గల 8,88,923 మందితో పాటు 15 ఏళ్ల పైబడిన వారు మరో 7.6 లక్షల మంది తప్పనిసరిగా తమ ఆధార్ బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి ఉందన్నారు. వారి కోసం పాఠశాలల్లో క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## రైతు సంక్షేమ పాలన

### - కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**విడవలూరు (నెల్లూరు), అక్టోబరు 15 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతు సంక్షేమ పాలన జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో యూరియా కార్డుల పంపిణి కార్యక్రమానికి విడవలూరు మండల కేంద్రానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి రైతులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో యూరియా నిల్వలు పుష్కలంగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని భరోసా యిచ్చారు. ప్రతి ఎకరాకు 3 బస్తాల చొప్పున యూరియా అందచేస్తామని హామీ యిచ్చారు. యూరియా అక్రమంగా నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారి చేశారు. బ్లాక్ మార్కెట్ నియంత్రించి రైతులకు పారదర్శకంగా యూరియా అందచేసే కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం యూరియా కార్డులు పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. యూరియా కొరత గురించి ప్రతిపక్షం పనికట్టుకొని దుష్ప్రచారాన్ని రైతులు నమ్మవద్దన్నారు.

## పొట్టి శ్రీరాములు విగ్రహ నమూనాలు సిఎం పరిశీలన

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని అమరావతిలో 58 అడుగుల ఎత్తులో నిర్మించనున్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహ నమూనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. బుధవారం సచి వాలయంలో ఏర్పాటు చేసిన ఈ నమూనాలను సీఎం పరిశీలించారు. రాజధాని ప్రాంతంలోని శాఖమూరు లో 6.8 ఎకరాల్లో ప్రభుత్వం పొట్టిశ్రీరాములు స్మృతి వనాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ స్మృతి వనానికి గత నెల 3వ తేదీన మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. వచ్చే ఏడాది మార్చి 16న పొట్టి శ్రీరాములు 125వ జయంతి నాటికి ఈ స్మృతివనంలో 58 అడుగుల విగ్రహాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో విగ్రహ డిజైన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రిఫైస్ గా నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ పారేపల్లి డూండీ రాకేష్, తదితరులు పాల్గొన్నారు.





## అమ్మ కమ్మనైనా పాట ఇక ఆమె నోట విన్పించదు

### - రావు బాలసరస్వతి కన్నుమూత - సినీ, రాజకీయ ప్రముఖులు సంతాపం
### - తొలి గ్రామఫోన్ రికార్డు పాడింది ఆవిడే... తొలి ప్లేబ్యాక్ సింగర్ ఆవిడే... తొలిసారిగా లలిత సంగీతాన్ని ప్రారంభించింది కూడా ఆవిడే

**విజయవాడ, అక్టోబరు 15 ప్రభాతవార్త ప్రతినిధి:** "కమ్మనైన అమ్మ పాట ఎంత మధురమో....' ఈ గీతం విన్నప్పుడల్లా రావు బాల బాలసరస్వతి గుర్తు కొస్తారు. నిజానికి ఈ పాట అమ్మ పాడలేదు. అయినా అమ్మ పాటను తలుచుకుంటే బాలసరస్వతి(అమ్మ) గుర్తు కొస్తారు. తీవ్ర అడ్డంకులు, ఆంక్షలు నడుమ దుఃఖాన్ని దిగమింగుకుని అమ్మ పాడిన ప్రతి పాట హృదయరంజకమే. ఆల్ఇండియా రేడియోలో రావు బాలసరస్వతి పాడిన పాటలకున్న ప్రాచుర్యం చలనచిత్ర గీతాలకు రాలేదు. తెలుగు చలన చిత్ర పరిశ్రమలో తొలి మహిళా సింగర్ రావు బాలసరస్వతి దేవి (97) బుధవారం ఉదయం హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలతోపాటుగా అనారోగ్యంతో ఆమె గత కొంతకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. 1928లో పుట్టిన ఆమె ఆరేళ్ల వయస్సు నుంచే పాటలు పాడటం మొదలు పెట్టారు. మొదటగా రేడియోలో ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగువారికి పరిచయమయ్యారు.

**గుంటూరులో బాల్యం..**

మద్రాస్‌లో పుట్టిన బాల సరస్వతి, 1934 నాటికి అంటే తన ఐదవ ఏట గుంటూరుకి చేరుకున్నారు. అక్కడ వీరికి రత్న మహల్ అనే సినిమా థియేటర్ వుండేది. 1936 నాటికి ఆ థియేటర్‌ని నాటకరంగ స్థలంగా మార్చారు. అక్కడే సరస్వతి కుటుంబం పలు నాటకాలు ప్రదర్శించే వారు. ఆ నాటకాల్లో పాటల సన్నివేశాలు వచ్చినప్పుడు సరస్వతి ఆలపించే వారు. గుంటూరులోనే కర్నాటక సంగీతం సాధన చేశారు. కర్నాటక సంగీతంలో ప్రావీణ్యుడైన తండ్రి చొరవతో బొంబాయిలో హిందూస్తానీ సంగీతం కూడా నేర్చుకున్నారు. ఆరో ఏట ఒకసారి నాటకంలో పాటలు పాడుతున్న సరస్వతి గానాన్ని, హెచ్ఎంవి కంపెనీ గ్రామఫోన్‌లో రికార్డు చేసింది. ఆకాశవాణి కేంద్రాలు మద్రాసు, విజయవాడ స్టేషన్ల కోసం ప్రారంభగీతం పాడిన రికార్డు కూడా ఆమెదే. చిన్న వయసులో పాటలు పాడుతున్న ఈమెని బాల సరస్వతి అని పిలిచేవారు.

**సినిమాల్లో...**

'సతీ అనసూయ (1936) సినిమాలో తొలిసారి సరస్వతి పాట పాడారు. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ అనేక పాటలు ఆలపించారు. దాదాపు రెండువేలకి పైగా పాటలు పాడిన గొప్ప చరిత్ర ఆమెది. తెలుగులో తొలి నేపథ్య గాయని రికార్డు కూడా తనదే. భక్త ధ్రువ, ఇల్లాలు, రాధిక వంటి పలు తెలుగు చిత్రాలతో పాటు తమిళ సినిమాల్లోనూ ఆమె నటించారు.

1944 నాటికి తిరిగి మద్రాసు చేరుకున్న బాలసరస్వతికి కోలంక రాజావారితో వివాహం చేశారు. పెళ్లి తరువాత కూడా తన పాటల ప్రవాహానికి అడ్డురానని మాట ఇచ్చిన భర్త ఆ తరువాత ఆమెపై నిర్బంధం పెట్టారు. సరస్వతి పాడిన హిట్‌సాంగ్స్ గురించి ప్రస్తావిస్తూ తన ఫొటోతో ఓ పత్రికలో అచ్చయ్యింది. ఆ రోజుల్లో అది అవమానంగా భావించిన రాజావారు ఆమె ఇక పాటలు పాడకూడదని షరతు పెట్టారు. పెళ్లి తర్వాత సినిమాల్లో పాడటం మానేశారు. కానీ గొంతు సవరించుకోవడం ఆపలేదు. పుట్టింటికి వచ్చినప్పుడల్లా పాటలు పాడేవారు. ప్రసిద్ధ సంగీత దర్శకులు ఎస్. రాజేశ్వరరావుతో కలిసి ఎన్నో లలిత గీతాలు పాడారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, బసవరాజు అప్పారావు, ఆరుద్ర, ఇంద్రగంటి హనుమచ్ఛాబాలాంత్రపు రజనీకాంతారావు రచించిన ఎన్నో గేయాలు రేడియోలో పాడారు. సినారె తెలుగులోకి అనువదించిన మీరాభజన్ గీతాలను ఆలపించారు. కొన్ని లలిత గీతాలను ఎంచుకుని స్వీయ సంగీత దర్శకత్వం వహించి రాధా మాధవం సీడీ విడుదల చేశారు. అలా చివరి వరకు పాడుతూనే ఉన్నారు.

ఫస్ట్ రికార్డు పాడేటప్పటికి రావు బాలసరస్వతి వయస్సు కేవలం ఆరేళ్ళు. ఆ వయసులో దక్షి ణాదిన పాడిన మొదటి గాయని సరస్వతి. ఇదొక్కటే కాదు, ఎన్నో ఘనతలు ఆమె సొంతం. తొలి గ్రామఫోన్ రికార్డు పాడింది ఆవిడే. తొలి ప్లేబ్యాక్ సింగర్ ఆవిడే. తొలిసారిగా లలిత సంగీతాన్ని ప్రారంభించింది కూడా ఆవిడే. ఇవన్నీ పదిహేనేళ్ళ వయస్సు లోపే సాధించారు.

బాలసరస్వతి మృతికి తెలుగు సినీ పరిశ్రమకు చెందిన పలువురు పెద్దలు, ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె మృతిపట్ల తెలుగు చిత్రసీమ సంతాపం వ్యక్తం చేసింది. సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నేపథ్య గాయకులు నాగూరు బాబు, ఉపద్రష్ట సునీత, గీతామాధురి, మండలి బుద్ధప్రసాద్, గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు సంతాపం వ్యక్తం చేసారు.

## ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా సావిత్రి ఏకగ్రీవ ఎన్నిక

**అనంతపురం, అక్టోబరు 15 ప్రభాతవార్త బ్యూరో:** మహిళా సమస్యలపై సమస్యల పోరాటాల నిర్వహించిన మహిళా నాయకురాలు సావిత్రి ఐద్వా రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతపురానికి చెందిన సావిత్రి రాష్ట్ర కార్యదర్శి పదవికి ఎంపిక కావడం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అనంతపురం ఎంకేఎం ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన ఐద్వా 16వ రాష్ట్ర మహాసభలు సందర్భంగా 57 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. కరువు జిల్లా అనంతపురం నుండి నూతన రాష్ట్ర కార్యదర్శిగా సావిత్రి ఎన్నికైన శుభ సందర్భంగా మహిళా నాయకులు, ప్రజా సంఘాల నాయకులు ఉద్యమ అభినందనలు తెలియజేశారు.



## దుర్గమ్మవారి ఆలయంలో ఆధ్యాత్మికతకు ప్రాధాన్యం


**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 15 ప్రభాతవార్త:** దుర్గమ్మవారిని దర్శించుకోవటానికి వచ్చే భక్తులకు ఆధ్మాత్మిక వాతావరణ వెల్లివిరిసేలా చర్యలు తీసుకుంటున్నామని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. బుధవారం ఆయన ఆలయ ప్రాంగణ మంతా పర్యటించారు. ఈ సందర్భంగా రాజగోపురం వద్ద వున్న ప్రథమ వైద్య కేంద్రం అభివృద్ధికి చర్యలు తీసుకో వాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే యాగశాల వద్ద అన్ని రకాల పూజాదికాలు నిర్వహించడానికి తగు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. రాబోయే కార్తీక మాసానికి సంబంధించిన పూజలన్నీ లక్షకుంకుమార్చన సహా పూజామండపంలో నిర్వహిస్తామన్నారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టే చోటును శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం వద్దకు మార్పు చేశామన్నారు. ప్రస్తుతం కొబ్బరికాయలు కొట్టేచోట కొంత దుర్వాసన వస్తున్నట్లు భక్తులు అసౌకర్యానికి గురవుతున్నట్లు చేసిన సూచనలప్రకారం ఈ మార్పు చేశామన్నారు. శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయం మరింత సుందరంగా తీర్చిదిద్దటానికి ఇఓ పలు సూచనలు చేశారు. మరింత ఆధ్యాత్మిక శోభలీనేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. దుర్గమ్మవారి ఆలయంలోజరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన జి మంగపతి దంపతులు రూ.1,01,116ల విరాళాన్ని బుధవారం అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం దుర్గమ్మవారి ప్రసాదాలు, జ్ఞాపిక, శేషవస్త్రం అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలందించారు.



## ఎసిబికి పట్టుబడ్డ ఆడిటింగ్ సిబ్బంది

**అనంతపురం, అక్టోబరు 15 ప్రభాతవార్త బ్యూరో:** పెన్షనర్ నుంచి లంచం తీసుకుంటూ ఆడిటింగ్ సిబ్బంది ఎసిబికి పట్టుబడ్డారు. అనంతపురం జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఆడిటింగ్ విభాగంలో సీనియర్ ఆడిటర్ లక్ష్మినారాయణ, అటెండర్ నూర్‌లు బుధ వారం ఎసిబి అధికారులకు పట్టుబడ్డారు. ఎసిబి డిఎస్పీ సోమన్న తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీనివాసులు మే 31న రిటైర్డ్ అయ్యారు. తన పెన్షన్ ఫైల్ జడ్పి ప్రాంగణంలోని ఆడిటింగ్ విభాగానికి చేరగా ఫైల్ క్లియర్ చేసేందుకు సీనియర్ ఆడిటర్ లక్ష్మినారాయణ రూ.10 వేలు డిమాండ్ చేశారు. తన ఆరోగ్య పరిస్థితిని వివరించినా లక్ష్మినారాయణ డబ్బు ఇస్తేనే పని జరుగు తుందంటూ డిమాండ్ చేసి చివరకు రూ.8 వేలు చెల్లించాలన్నారు. దీంతో బాధితుడు శ్రీనివాసులు లంచం ఇచ్చేందుకు ఇష్టపడక, తమను సంప్రదించారన్నారు. మధ్యవర్తుల సమక్షంలో బుధవారం సాయంత్రం బాధితుడు శ్రీనివాసులు లక్ష్మినారాయణకు డబ్బు ఇచ్చేందుకు వెళ్లగా అటెండర్ నూర్‌కు ఇవ్వాలని సూచించాన్నారు. అటెండర్ నూర్ తీసుకుని సీనియర్ ఆడిటర్ లక్ష్మినారా యణకు అందజేస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా ఇద్దరిని పట్టుకున్నా మన్నారు. నిందితులను విచారణ అనంతరం ఎసిబి కోర్టుకు హాజరు పరుస్తామని ఆయన పేర్కొన్నారు. దాడుల్లో ఎసిబి ఎస్ఐలు హామిద్‌ఖాన్, జయమ్మ తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.






సత్యమేవ జయతే
భారత ప్రభుత్వం

# వృద్ధి. అవకాశం. శ్రేయస్సు.
# ఆంధ్ర ముందుంది

## ₹13,400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం & జాతికి అంకితం




## శ్రీ నరేంద్ర మోదీ
గౌ॥ ప్రధానమంత్రి
వారి అమృత హస్తాల మీదుగా

గురువారం, 16 అక్టోబర్, 2025 మధ్యాహ్నం 12:00 గంటల నుండి
రాగ మయూరి గ్రీన్ హిల్స్, నన్నూరు, కర్నూలు, ఆంధ్రప్రదేశ్

### శంకుస్థాపన
- కర్నూలు-III పిఎస్ వద్ద పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టుల సమీకరణ కోసం ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ బలోపేతం
- జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద ఓర్వకల్ పారిశ్రామిక ప్రాంతం
- జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి కార్యక్రమం కింద కొప్పర్తి పారిశ్రామిక ప్రాంతం
- NH-516C లోని సబ్బవరం నుండి షీలానగర్ సెక్షన్ వరకు 6 లేన్ల యాక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ హైవే
- రెండు రైల్వే ప్రాజెక్టులు - కొత్తవలస మరియు విజయనగరం మధ్య 4వ రైలు మార్గం & పెందుర్తి మరియు సింహాచలం నార్త్ మధ్య రైలు ఫ్లైఓవర్ మార్గం

### ప్రారంభోత్సవం
- NH-71 లోని పీలేరు నుండి కాలురు సెక్షన్ (భాక్రపేట వరకు) నాలుగు లేన్లతో సహా ఆరు రోడ్లు & హైవేల ప్రాజెక్టులు
- కృష్ణా జిల్లా నిమ్మలూరు గ్రామంలో అడ్వాన్స్డ్ నైట్ విజన్ ప్రొడక్ట్స్ ఫ్యాక్టరీ
- చిత్తూరులో LPG బాట్లింగ్ ప్లాంట్

### జాతికి అంకితం
- శ్రీకాకుళం - అంగుల్ సహజ వాయువు పైప్ లైన్
- కొత్తవలస - బొడ్డవర సెక్షన్ & షిమిలిగూడ - గోరాపూర్ సెక్షన్ మధ్య రైలు మార్గాన్ని డబ్లింగ్ చేయడం

### ప్రయోజనాలు
- కర్నూలు నుంచి జాతీయ గ్రిడ్‌కు పునరుత్పాదక విద్యుత్తు సరఫరా, అనుసంధానం.
- రాయలసీమ ప్రాంతంలో కొప్పర్తి మరియు ఓర్వకల్లు వద్ద పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి ద్వారా భారీ ఉపాధి కల్పన.
- విశాఖపట్నం, ఎస్ ఆర్ పురం, డి జి పేట, సి ఎస్ పురం, గుడివాడ, మరియు ఎన్. గుండ్లపల్లి పట్టణాలలో వివిధ రోడ్లు & హైవేలు ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గింది.
- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు మరియు తెలంగాణల మధ్య వేగవంతమైన మరియు సులభతరమైన అంతర్రాష్ట్ర ప్రయాణం.
- తిరుపతి మరియు శ్రీ కాళహస్తి వంటి ప్రధాన పుణ్యస్థానాలకు మెరుగైన రాకపోకలు.
- కొత్తవలస - విజయనగరం మార్గంలో 4వ లైన్ ద్వారా విజయనగరం జిల్లాతో మరింత సౌకర్యవంతమైన రైలు అనుసంధానత వల్ల వాణిజ్య కేంద్రాలు, స్థానిక వ్యాపారానికి ఊతం.
- పెందుర్తి - సింహాచలం నార్త్ - దువ్వాడ రైలు కారిడార్ ద్వారా ఆర్థిక వృద్ధిని మరియు వేగవంతమైన రవాణాను పెంచడం.
- ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో గృహాలు, పరిశ్రమలు, వాణిజ్య యూనిట్లు, ఆటోమొబైల్ రంగాలు మరియు CNG స్టేషన్లకు పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న సహజ వాయువు సరఫరా.
- చిత్తూరులోని LPG బాట్లింగ్ ప్లాంట్ ద్వారా తక్కువ ధరలో అందుబాటులో ఉండనున్న గ్యాస్, దాదాపు 7.2 లక్షల మంది వినియోగదారులకు సేవలందించనున్న బాట్లింగ్ ప్లాంట్.

### వీరి సమక్షంలో

| | | | | |
|---|---|---|---|---|
| శ్రీ ఎస్. అబ్దుల్ నజీర్<br>గవర్నర్, ఆంధ్రప్రదేశ్ | శ్రీ నారా చంద్రబాబు నాయుడు<br>ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ | శ్రీ కింజరపు రామ్మోహన్ నాయుడు<br>కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి | డా. చంద్రశేఖర్ పెమ్మసాని<br>కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి | శ్రీ భూపతి రాజు శ్రీనివాస వర్మ<br>భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి |
| శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్<br>ఉప ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ | శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి<br>రోడ్లు మరియు భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల మంత్రి, ఆంధ్రప్రదేశ్ | శ్రీ గొట్టిపాటి రవి కుమార్<br>విద్యుత్ శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్ | శ్రీ టి. జి. భరత్<br>పరిశ్రమలు & వాణిజ్య శాఖ, ఆహార ప్రాసెసింగ్ మంత్రి, ఆంధ్రప్రదేశ్ & ఎమ్మెల్యే, కర్నూలు | శ్రీ బస్తిపాటి నాగరాజు పంచలింగాల<br>పార్లమెంట్ సభ్యులు, కర్నూలు |

DD NEWS ఈ కార్యక్రమాన్ని DD న్యూస్ ప్రత్యక్ష ప్రసారంలో చూడండి.

16-10Pg6exHMNWJQE.qxd:16-10Pg6exHMNWJQE.qxd 1/1/02 6:41 AM Page 1





కారు డిక్కీలో లభ్యమైన ఎర్రచందనం దుంగలు

## రూ.14 లక్షల విలువైన ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**చిత్తూరు, అక్టోబర్ 15 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం చిత్తూరు-బెంగళూరు రహదారిలో కాటప్పగారిపల్లి వద్ద బుధవారం జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన కారు నుండి 14 లక్షల రూపాయల విలువైన ఎర్రచందనం దుంగలు లభ్యమయ్యాయి. వేగంగా వచ్చిన కారు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనంను ఢీకొని అదుపు తప్పి రోడ్డు ప్రక్కన వున్న ముళ్ళ చెట్లలో దూరింది. కారులో ప్రయాణిస్తున్న దుండగులు అక్కడి నుండి పరారీ అయ్యారు. ప్రమాదం జరిగిన విషయంను స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలంకు చేరుకున్న పోలీసులు ద్విచక్రవాహనంలో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో ప్రమాదానికి గురైన కారును పరిశీలించిన పోలీసులకు కారు డిక్కీలో 9 ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. దీంతో ఎర్రచందనం స్మగ్లర్లు పలమనేరు వైపు నుండి చిత్తూరు వైపుకు కారులో ఎర్రచందనం దుంగలను స్మగ్లింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. కారులో పట్టుబడ్డ 9 ఎర్రచందనం దుంగల విలు 14 లక్షల రూపాయలు వుంటుందని పోలీసులు నిరారించారు. బంగారుపాళ్యం ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ రాష్ట్రానికి రావడం అభినందనీయం : మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ.అక్టోబరు 15,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకమైన గూగుల్ డేటా సెంటర్ రావడం పట్ల లోకేష్, చంద్రబాబులను అభినందించాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సముద్రంలో నుంచి ఒక డేటా కేబుల్ రాబోతోంది.. పదేళ్ళలోపే ఏపీ స్వరూపమే మారబోతోంది. రాష్ట్రానికి అద్భుతమైన అభివృద్ధి రాబోతోంది.. మాజీమంత్రి అమర్నాథ్ కు వీటిపై మాట్లాడే అర్హత ఉందా ? అని రవీంద్ర ప్రశ్నించారు. నవంబర్ 15న కూడా ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ విశాఖలో జరగబోతోంది. 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం.. రాష్ట్రంలో అస్థిరత తీసుకు రావాలని చూస్తున్నారు. పాస్టర్ ప్రవీణ్ మరణడాన్ని మతాల మధ్య చిచ్చుగా చేయాలని చూశారని మంత్రి రవీంద్ర చెప్పుకొచ్చారు. వైఎస్సార్ సిపి నేతలు కులాల్ని మతాలని రెచ్చగొట్టాలని చూస్తున్నారని అని మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. గోరంట్ల మాధవ్ కు మాట్లాడే అర్హత ఉందా? కియా మోటార్స్ ను ఏపీకి రాకుండా చేశారు. చాలా ఇండస్ట్రీస్ పక్క రాష్ట్రాలకు వెళ్ళిపోయాయంటే గోరంట్ల మాధవ్ కారణం కాదా ? అని ఆయన ప్రశ్నించారు. బందరులో ఉన్న వైన్ షాపులన్నీ పేర్ని నాని మను షులవే.. అన్ని షాపుల ముందూ డివైజ్ పెడుతున్నాం.. సామాన్యుడు కూడా ఆ డివైజ్ లలో చెక్ చేసుకోవచ్చు.. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించాలని చూస్తున్నారు.. ప్రజలను భయాందోళనలకు గురి చేయాలని చూస్తే మీ ప్రయత్నాలు సాగవు.



# పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి

### - ప్రధాని పర్యటన విజయవంతం చేయాలి : సిఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబరు 15,పభాతవార్త ప్రతినిధి:** ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ నేతలకు ఏపీ సిఎం చంద్రబాబు సూచించారు. ఈ పర్యటనపై ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 'బడుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలున్నాయి. ప్రధాని శ్రీశైలం,కర్నూలు పర్యటనలను విజయవంతం చేద్దాం. కేంద్రం సహకారంతో రాష్ట్రానికి పెద్ద ఎత్తున లాభం చేకూరుతోంది. గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు మంగళవారం ఒప్పందం చేసుకున్నాం. ఈ హబ్ రావడంలో ప్రధాని,కేంద్ర మంత్రుతల చొరవ ఉంది. గూగుల్ రావడానికి మంత్రి నారా లోకేష్ ప్రధాన పాత్ర పోషించారు. అధికారం లోకి రాగానే గూగుల్ ప్రతినిథులను సంప్రదించారు.15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు ఆ సంస్థ ముందుకొచ్చింది. దేశం లోనే ఇది అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి. గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. వారి తప్పులను సరిచేయడానికే చాలా సమయం పట్టింది. యోగాంధ్ర,అమరావతి రీస్టార్ట్స్ కార్యక్రమాలను విజయవంతం చేశాం.ఇప్పుడు ప్రధాని మోడీ పాల్గొనే 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' విజయవంతం చేద్దాం. రాయలసీమకు పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నాం. గత పాలకులు సీమ లోని సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోలేదు. తిరుపతి,శ్రీశైలం,గండికోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నాం. హెల్తీ,వెల్తీ,హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలి' అని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని చంద్రబాబు ధ్వజమెత్తారు. పాలనాపరంగా అనేక తప్పులు చేశారని వాటిని సరిచేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందని వెల్లడించారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల రోజులుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని, సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయని సీఎం చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతుందన్నారు. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం రూ. 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని ధ్వజమెత్తారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని స్పష్టం చేశారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా మనం అంతా పని చేయాలని పిలుపునిచ్చారు.ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు దిల్లీలో మంగళవారం ఆ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు.

## కాపు, బలిజ, తెలగ కులాల విద్యార్థుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతా

### - కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు

**సచివాలయం,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** విదేశీ విద్యాపథకం కింద అరు లై ఉన్నత విద్య అభ్యసించేందుకు విదేశాలకు వెళ్ళి కాపు,బలిజ,తెలగ,ఒంటరి కులాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు బుధవారం తాడేపల్లిలోని కాపు కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు ని కలసి తమ సమస్యను వివరించారు.అనంతరం చైర్మన్‌తో వారు మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్న అర్హులైన తమ పిల్లలకు విడుదల చేయాల్సిన విదేశీ విద్య ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని,తమ తరపున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి బకాయి నిధులను విడుదల చేయాల్సిందిగా చైర్మన్‌కి అర్జీలు అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేసా_్తనన్నారు.

## ఆలయాన్ని దేవాదాయశాఖ అధీనంలోకి తీసుకోవాలి

### - తిరుపతిలో ప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయం నిర్మాణం వివాదం

**తిరుపతి,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** భగవంతునిపై విశ్వాసం..బలమైన ఆకాంక్షతో తిరుపతి నగరంలోని ఏఐఆర్ బైపాస్‌మార్గంలో దూరదర్శన్‌కేంద్రం సమీపంలో గతంలో నిర్మించిన లక్ష్మీపద్మావతిసమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దేవాదాయశాఖ ,టిటిడి ఆధీనంలోకి తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. ఇటీవల ఈ ఆలయం జీర్ణోద్ధారణ,కుంభాబిషేకం కార్యక్రమం చేపడుతున్నందున ఆలయంపై పలువురు రాద్ధాంతం చేయడంతో బుధవారం సాయంత్రం జనసేనపార్టీ తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్, కిశోర్‌తో కలసి ఆలయాన్ని సందర్శించారు. 2016వ సంవత్సరంలో అర్బన్ తాశీల్దార్‌గా పనిచేసిన అధికారి దేవునిపై భక్తి విశ్వాసాలతో ప్రభుత్వస్థలంలో ఆలయాన్ని నిర్మించారు. ఆ ఆలయాన్ని ఇప్పుడు జీర్ణోద్ధారణ పనులు జరుగుతున్నాయి. వివాదాస్పదంగా మారడంతో వస్తున్న విమర్శలతో ఆలయాన్ని సందర్శించారు. అక్కడ అర్చకులతో మాట్లాడి ఆలయం చాలా అద్భు తంగా నిర్మించారని, తాశీ ల్దార్‌గా ఎవరు బాధ్యతలు చేపడితే వాళ్ళే ఆలయ నిర్వహణ చూస్తార న్నారు. అయితే హిందూ యేత రులు వస్తే ఆలయం పరిస్థితి ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. దీనిపై టిటిడికిగానీ, దేవాదాయశాఖగానీ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కలసి విన్నవించనున్నామన్నారు. అంతేగాక సిఎం,డిసిఎం దృష్టికి తీసుకెళ్ళి శ్రీవేంకటేశ్వరస్వామి భక్తులు, హిందువుల మనోభావాలు దెబ్బతినకుండా ఆలయాన్ని నిర్వహించేలా చూడాలని కోరుతామని కిరన్‌రాయల్ తెలిపారు. ఆలయ నిర్వహణ వ్యక్తుల కన్నా భక్తులకే ప్రాధాన్యత అన్నారు.



## సీమ రైల్వేలో మరో రెండు సెక్షన్‌లలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 15, ప్రభాత వార్త:** రైల్వే మంత్రిత్వశాఖ ప్రతిష్టాత్మకంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన ఆటోమేటిక్ సిగ్నల్ (ఎ బి ఎస్) వ్యవస్థను రాయలసీమలోని దక్షి ణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో మరో రెండు కీలక సెక్షన్ లలో తెచ్చేందుకు సంబంధిత ఉన్నతాధికారులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సుమారు 750 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 536.57 కిలోమీటర్ల రైలుమార్గాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు రైల్వే అధికార వర్గాలు తెలిపాయి. భద్రత,సమయపాలనలను మెరుగు పరిచే చర్యల్లో భాగంగా భారతీయ రైల్వేలోనే అత్యధిక కిలోమీటర్లను ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. దక్షి ణ మధ్య రైల్వే జోన్ పరిధిలో ఈరైళ్ళ నిర్వహణలో ఎలాంటి అవరోధం,ఆలస్యం కలుగకుండా ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నల్ వ్యవస్థను డబ్లింగ్ రైలు (అప్ అండ్ డౌన్) రైలు మార్గాలను ఏకకాలంలో పూర్తి చేసేందుకు అధికార యంత్రాంగం ప్రణాళిక సిద్ధం చేసింది. గుంతకల్లు డివిజన్ లో రేణిగుంటగుంతకల్లువాడి మార్గంలో పనులను ప్రారంభించిన విషయం పాఠకులకు విధితమే. తాజాగా చెన్నైముంబైచెన్నై ప్రధాన రైలు మార్గంలోని వాడిగుంతకల్లువాడి సెక్షన్, సైదాపూర్‌లింగేరియాద్గిర్ సెక్షన్ లో 23.4 కిలోమీటర్ కిలోమీటర్లలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థను అందుబాటులో తీసుకోరానుంది. ఇందుకు సంబంధించిన నాన్‌ఇంటర్లాంకింగ్ సాంకేతిక పనులను బుధవారం చేపట్టి అదేరోజు పూర్తిచేసి ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులో తీసుకోరానున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.తద్వారా రైళ్ళనిర్వహణకు ఎలాంటి అంతరాయం లేకుండా రైళ్ళను సమర్థవంతంగా నడిపేందుకు మార్గంసుగమం అయింది.

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థి హఠాత్తుగా మృతి



**మక్కువ (పార్వతీపురం మన్యం జిల్లా) అక్టోబర్ 15 ప్రభాతవార్త:** ఎర్ర సామంతవలస గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న విద్యార్థి తాడంగి చిన్నారి బుధవారం ఉదయం మృతి చెందాడు. బాలుడికి అనారోగ్యంగా ఉందని పాఠశాల సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబరలో వైద్యం చేయించి పనసభద్ర పంచాయతీ మూలవలస గ్రామానికి చెందిన తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి ఇంటికి పంపించేశారు. తల్లిదండ్రులు పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించి అక్కడ నుంచి విజయనగరం ఆసుపత్రికి తరలించి వైద్యం అందించినప్పటికీ, పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తరలిస్తుండగా విద్యార్థి మృతి చెందాడు. బాలుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు తాడంగి ముదిరి తల్లి కాంతమ్మ మృతదేహం వద్ద రోధించారు. విద్యార్థి మరణంతో మూలవలస గ్రామం విషాదఛాయలు అలుముకున్నాయి.

## సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు

### డిజిపి హరీష్‌కుమార్ గుప్తా హెచ్చరిక

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** సోషల్ మీడియాలో వ్యక్తులు, వ్యవస్థల ప్రతిష్టకు భంగం కలిగించేలా, దురుద్దేశాలను ఆపాదిస్తూ, అసత్యాలను ప్రచారం చేస్తే డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తీవ్రంగా స్పందిస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా, అనుచిత, విద్వేషపూరిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసారు.ఈ మేరకు డీజీపీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేసారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించేలా... సోషల్ మీడియా వేదికలను దుర్వినియోగం చేస్తున్న కొంతమందిని ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. సోషల్ మీడియాను బాధ్యతగా వినియోగించుకోవాలి. మతం, వర్గ, ప్రాంతీయ భావాలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు, వీడియోలు లేదా వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు అనివార్యం అని డీజీపీ స్పష్టం చేశారు. అటువంటి పోస్టులు పెట్టిన వారిని గుర్తించి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారన్నారు. తప్పుడు వార్తలు దుష్ప్రచారం చేసినా కూడా అది నేరమేనని హెచ్చరించారు. అలాగే సోషల్ మీడియా పోస్టుల ద్వారా సమాజంలో ఉద్రిక్తతలు రేపే ప్రయత్నం చేసే వారిపై పలు సెక్షన్ల క్రింద క్రిమినల్ కేసులు నమోదు అవుతాయని తెలిపారు.



## ఆర్మీ మేజర్‌కు నివాళులర్పించిన గుంటూరు కలెక్టర్, ప్రజాప్రతినిధులు

**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 15,ప్రభాతవార్త :** రాజస్థాన్‌లోని సైనిక స్థావరంలో యుద్ధ విన్యాసాలు చేస్తు గుంటూరు సంగడిగుంటకు చెందిన తేజ్ భరద్వాజ్ మరణించారు.ఈ సందర్భంగా బుధవారం మేజర్ భరద్వాజ్ అంత్యక్రియలు పూర్తి అధికార లాంఛనాలతో జరిగాయి.కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పుష్పగుచ్ఛం సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అంత్యక్రియల్లో జిల్లా కలెక్టర్‌తోపాటు సా నిక ఎమ్మెల్యేలు మహ్మద్ నసీర్,గళ్ళా మాధవి,జీఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పొగాకు కంపెనీల ఆఫర్లకు దూరంగా ఉండాలి: వైద్య, ఆరోగ్యశాఖ

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ శాఖలకు వైద్య ఆరోగ్య శాఖ పిలుపు పొగాకు ఉత్పత్తిదారులు, కంపెనీల చిహ్నాలు, ప్రచారం ప్రభుత్వ శాఖల్లో లేకుండా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కోరింది. సదరు సంస్థ భాగస్వామ్యంతో క్రీడలు కానీ, సాంస్కృతిక, ఇతర ఎటువంటి కార్యకలాపాలను నిర్వహించొద్దని స్పష్టంచేసింది. పొగాకు వాడకం తగ్గింపు చర్యల్లో భాగంగా పొగాకు ఉత్పత్తిదారులు, కంపెనీలతో స్పాన్సర్ షిప్, ఒప్పందాలు చేసుకోకూడదని, ఇతర నియంత్రణ చర్యలు పాటించాలని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేకంగా మార్గదర్శకాలు జారీ చేసింది. వీటిపై ప్రభుత్వ శాఖల అధికారులకు అవగాహన కల్పించే నిమిత్తం విజయవాడలో బుధవారం ప్రత్యేక కార్యశాలను(వర్క్ షాప్‌ను) వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించింది. విజయవాడలోని బెంజి సర్కిల్లోని ఓ హోటలులో జరిగిన ఈ కార్యశాలకు పోలీసు, పంచాయతీ రాజ్, పర్యాటక, మహిళా శిశు, గిరిజన సంక్షేమ శాఖ, పాఠశాల, ఇంటర్, కళాశాల, సాంకేతిక విద్య శాఖలకు చెందిన అధికారులు హాజరయ్యారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ ఓ) రూపొందించిన ఎఫ్ సీటీసీ (ఫ్రేమ్ వర్క్ కన్వెన్షన్ ఆన్ టూబాకో కంట్రోల్) ఆర్టికల్ 5.3 అమలు గురించి ఈ కార్యశాలలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న వైటల్ స్ట్రాటజీస్ సంస్థ ముఖ్య ప్రతినిధులు డాక్టర్ అమిత్ యాదవ్ ఉన్నారు.

## విజయవాడ మెట్రో రైల్ టెండర్ల గడువు పెంపు

**విజయవాడ,అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ మెట్రో ప్రాజెక్టులో రూ.4,150 కోట్ల సివిల్ పనులకు సంబంధించి టెండర్లు వేసేందుకు మరోసారి గడువు పొడిగించారు. వివిధ సంస్థల నుంచి వచ్చిన విజ్ఞప్తిపై ఈ నెల 24 వరకు గడువు పెంచాలమని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి తెలిపారు. 'మెట్రో రైల్ ప్రాజెక్ట్ పనుల కోసం ముందు నిర్ణయించిన ప్రకారం మంగళవారం బిడ్లు తెరవాలి. ఎక్కువ సంస్థలు టెండర్లు వేయడం ద్వారా పోటీ పెరుగుతుందన్న ఉద్దేశ్యంతో గడువు మరో 10 రోజులు పెంచాం'అని ఎండీ వివరించారు. మెట్రో రైల్ పనులకు సంబంధించి టెండర్ల గడువు పెంచడం ఇది రెండోసారి. మొదటి టెండర్ నోటిఫికేషన్ ప్రకారం గత నెల 18న బిడ్లు తెరవాలి. గుత్తగా కాకుండా పనులు విడదీసి టెండర్లు పిలవాలన్న సంస్థల వినతి.

# తిరుమల సమాచారం

## వెంకన్న సేవలో విద్యావల్లభతీర్థస్వామి


**తిరుమల,అక్టోబర్ 15ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని బుధవారం ఉదయం ఉడిపి కణియూరుమఠం పీఠాధిపతి విద్యావల్లభతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజారావు, అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికిచేరుకున్న విద్యావల్లభతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ సింఘాల్ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## 22నుండి కపిలతీర్థంలో కార్తీకమాస పూజలు

**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడికి అనుబంధంగా ఉన్న తిరు పతి లోని శైవాలయం కపిలేశ్వరస్వామి ఆల యంలో 22వతేదీ నుండి నవంబర్ 20వతేదీ వరకు నెలరోజులు కార్తీకమాస విశేష పూజ మహోత్సవాలు జరగనున్నాయి. 22వతేదీ హోమమహోత్సవాలకు అంకురార్పణ జరుగుతుంది. 22,23తేదీల్లో గణపతిహోమం, 24న సుబ్రమణ్యస్వామి హోమం, 27న దక్షిణామూర్తిస్వామి హోమం, 28న నవగ్రహహోమం, 29న కాలభైరవస్వామి హోమం, 30న కామాక్షి అమ్మవారి హోమం ఇలా నవంబర్ 20వతేదీ వరకు పలు రకాల హోమాలు నిర్వహిస్తారు. నవంబర్ 20వతేదీ చండికేశ్వరస్వామి హోమం,

త్రిశూలస్నానం, పంచమూర్తుల తిరువీధి ఉత్సవం ఉంటాయి. 500 రూపాయలు చెల్లించి గృహస్థభక్తులు ఒకరోజు హోమంలో పాల్గొనవచ్చునని టిటిడి తెలిపింది. గృహస్థులకు ఒక ఉత్తరీయం, ఒక రవిక, అన్నప్రసాదం అందజేస్తారు. భక్తులు సంప్రదాయ వస్త్రధారణలో హాజరుకావాలి. కార్తీకమాస హోమమహోత్సవాలకు విశేష ఆదరణ ఉంటుంది.



## అందరికి శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై కలగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. బుధవారం ఉదయం తమిళనాడు రాష్ట్ర ఎమ్మెల్యేలు కె.రాధాకృష్ణన్, కదంబూరురాజు, ఎమ్మెల్యే కన్నాలక్ష్మీనారాయణ, హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోపాలకృష్ణారెడ్డి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు, పుదుచ్చేరి ప్రభుత్వ విఫ్ ఆర్ముగం వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. దేవదేవుని దర్శనంతో అన్నీ శుభాలు కలుగుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. వీరికి టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## తిరుమలలో తప్పిపోయిన మహిళ

### - కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో వెలుగులోకి

**తిరుమల,అక్టోబర్ 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం గతనెలలో తిరుమలకు వచ్చిన ఓ భక్తబృందంలో ఓ మహిళ తప్పిపోయిన ఉదంతం ఆలస్యంగా కుటుంబసభ్యులు ఫిర్యాదుతో వెలుగుచూసింది. తిరుమల వన్‌టౌన్ సిఐ విజయకుమార్, స్టేషన్ రైటర్,ఏఎస్ఐ మోహన్‌నాయుడు వివరాలు తెలిపారు. అన్నమయ్యజిల్లా టి.సుండుపల్లిమండలం మదిలేడుకు చెందిన బుక్కే సోమ లమ్మ('59)భర్తతో కలసి గతనెల 2వతేదీ తిరుమలకు వచ్చారు. పదిరోజులు తిరుమలలోనే ఉండి సెప్టెంబర్ 12వతేదీ శ్రీవారి దర్శనం చేసుకున్నారు. అదేరోజు సాయంత్రం 4గంటలకు లడ్డూకౌంటర్‌కెళ్ళే మార్గంలో అధిక రద్దీతో ఆమె తప్పిపోయింది. తిరుమల అంతటా తిరుపతిలో వెదికినా ఆచూకీ తెలియలేదు. ఆ తరువాత కుటుంబంతో కలసి స్వగ్రామం వెళ్లారు. బంధువులు, కుటుంబసభ్యుల ఇళ్ళలో వెదికినా ఫలితం లేకపోయింది.ఇప్పటివరకుఆమె ఆచూకీ తెలియలేకపోవడంతో బుధవారం తిరుమలకు చేరుకుని వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశారు. మహిళ ఆచూకీతెలిస్తే 0877-2289027,9440796769, 9440796771 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.



# రోడ్డుప్రమాదంలో ముగ్గురు మృతి, ఒకరికి గాయాలు

**కలిగిరి (నెల్లూరు), అక్టోబర్ 15, ప్రభాతవార్త :** కలిగిరి మండలం తెల్లపాడు క్రాస్‌రోడ్డువద్ద, కొండాపురం కలిగిరి రోడ్డుపై బుదవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఒకేకుటుంబానికి చెందిన నలుగురిలో ,ముగ్గురు మృతి చెందగా ఓబాలిక గాయాలతో బయట పడింది. పోలీసులు, ప్రత్యక్ష సాక్షులు కథనం మేరకు కలిగిరి మండలం తూర్పు దూబగుంటకు చెందిన చవలమూడి బాబు కుటుంబసబ్యులు పనిమీద కలిగిరివచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం జరిగింది. కలిగిరినుండి మృతుడుకుటుబం దూబగుంటకు బార్య ఇద్దరు పిల్లలతో బైక్‌పై వెళ్తుండగా మార్గమద్యంలో రోడ్డుప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న బోర్లు వేసే లారీని తప్పించే ప్రకమంలో రోడ్డుకిందకు దిగారని, బైక్‌ను అదుపుచేసుకోలేక రోడ్డుపై పడడంతో ఎదురుగా వస్తున్న లారీ వీరిపైకి ఎక్కింది. ఈ ప్రమాదంలో మృతుడు చవలమూడి బాబు(27) మమత(22)కూతురు చవలమూడిదుగ్గి(10) మృతిచెందగా మరోకూతురు మేఘన గాయాలతో బయటపడింది. గాయాలపాలైన బాలికను వైద్య నిమిత్తం వింజమూరు, మెరుగైన వైద్యంకోసం ఆత్మకూరు తరలించారు. బోర్లువేసే లారీ ఎదురుగా రావడంతో లారీని తప్పించే క్రమంలో రోడ్డుకిందకు బైక్ దిగిందని ఆక్రమంలోనే బైక్‌పైనుండి మృతుడు, బార్యఇద్దరు పిల్లలు రోడ్డుమీద పడ్డారు. ఎదురుగా వస్తున్నలారీ కిందపడ్డవారిపైకి దూసుకెళ్లడంతో ముగ్గురు చనిపోగా ఒక బాలికమాత్రం గాయాలతో బయట పడింది. కేసునమోదుచేసి ప్రమాదానికి కారణమైన లారీని అదుపులోకి తీసుకున్నామనిఉదయగిరి సిఐ వెంకట్రావు తెలిపారు.కాగా మృతుడు బేల్దారి పని చేసుకుంటూాయ మహబూబ్‌నగర్‌లో ఉన్నాడని గ్రామంలో బందువుల వివాహానికి హాజరయ్యేందుకు దుబగుంటకు వచ్చిన వీరు కలిగిరికి పనిమీద వచ్చితిరుగు ప్రయాణంలో మృత్యువాత పడ్డారు. ఈ ప్రమాదం జరగడంతో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.ఒకేకుటుం బానికి చెందిన ముగ్గరు చనిపోవడం, ఓబాలికమాత్రం గాయాలతో పయటపడింది. ఈవార్త తెలిసిన కుటుంబ సబ్యులు బోరునవిలపిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశంలో రోడ్డుపనులు జరుగుతున్నాయి. ఎదురుగా వస్తున్న లారీని తప్పిచబోయిబైక్‌ను కంట్రోలు చేసుకోలేక రోడ్డుపైన పడడంతో ఈ ప్రమాదం సంభవించిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు.

## రాష్ట్రంలో విద్యుత్ సంఘాల సమ్మె వాయిదా

**విజయవాడ, అక్టోబరు 15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో విద్యుత్ సంఘాల సమ్మె వాయిదా పడింది. సీఎస్ విజయానంద్, విద్యుత్ సీఎండీలో నిన్న విద్యుత్ సంఘాల నేతలు చర్చలో పాల్గొన్నారు. కొన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, మరికొన్ని పెండింగ్లో ఉన్నాయని జేఏసీ నేత కృష్ణయ్య తెలిపారు. ప్రధాని మోదీ పర్యటన కారణంగా సమ్మెను రెండు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 17న మధ్యాహ్నం 3 గంటలకు తిరిగి చర్చలకు హాజరై, ఆ తర్వాత సమ్మెపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

16-9-TERA PAGE 8.qxd:16-9-TERA PAGE 8.qxd 1/1/02 7:44 AM Page 1



# 'కె-ర్యాంప్' అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుంది

## -ప్రొడ్యూసర్స్ రాజేశ్ దండ, శివ బొమ్మకు



**సక్సెస్ ఫుల్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా 'కె-ర్యాంప్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేశ్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'కె-ర్యాంప్' సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీ దీపావళి పండుగ సందర్భంగా ఈ నెల 18న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈసందర్భంగా.. ప్రొడ్యూసర్ రాజేశ్ దండ మాట్లాడుతూ కిరణ్ అబ్బవరం గారితో నేను ఒక సినిమా చేయాలి. రూల్స్ రంజన్ తర్వాత మా కాంబోలో ఒక సినిమా చేయాలని నిర్ణయించాం. దర్శకుడు జైన్స్ నాని కిరణ్ గారితో ఏడాదిన్నరగా ట్రావెల్ చేస్తున్నారు. ఆయన చెప్పిన కథ నచ్చి నా దగ్గరకు పంపించారు. కథ వినగానే నాకూ నచ్చింది. ఇందులో హీరో పాత్ర పేరు కుమార్. ఆ క్యారెక్టరైజేషన్ ఆకట్టుకుంది. ముందుగా ఈ చిత్రానికి కుమార్ ర్యాంప్ అనే టైటిల్ అనుకున్నాం. అయితే అది కాస్త లెంగ్తీగా ఉందని 'కె-ర్యాంప్' అని పెట్టాం. 'కె-ర్యాంప్' అనే టైటిల్ కొందరికి బూతులా అనిపించవచ్చు. అది వారి దృష్టి కోణం. కుమార్ అనే పేరున్న హీరో క్యారెక్టరైజేషన్ నేపథ్యంగా 'కె-ర్యాంప్' అని పెట్టాం. కిరణ్ గారి గత సినిమా 'క' సినిమా కూడా కె అనే అక్షరంతో ఉంది కాబట్టి అది కూడా సెంటిమెంట్ గా భావించాం. నేను బాలకృష్ణ గారి అభిమానిని. 'కె-ర్యాంప్' ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌కు మూడు వేల మందికిపైగా రావడం సర్ ప్రైజ్ అయ్యాను. ఆ హైలో బాలకృష్ణ గారిలా తొడగట్టి మా మూవీ విజయం సాధిస్తుందని చెప్పాను. నేను సాధారణంగా ఎక్కువగా మాట్లాడను. కానీ మన సినిమా గురించి మనం చెప్పుకోకుంటే ఎలా ఉంటుందని మాట్లాడుతున్నా. మా సంస్థలో అతి తక్కువ టైమ్‌లో రిలీజ్ అవుతున్న చిత్రమిదే. సినిమా ప్రారంభించిన ఆరో నెలలో రిలీజ్‌కు తీసుకొస్తున్నాం. ఈ చిత్ర కథపై దర్శకుడు, హీరో ముందే ప్రిపేర్ అయి ఉండటం, అనవసర సన్నివేశాలను స్క్రిప్ట్ దశలోనే ఎడిట్ చేసుకోవడంతో మేకింగ్ టైమ్ చాలా తగ్గింది. అనుకున్నది అనుకున్నట్లు త్వరగా చేయగలిగాం. కథానుసారమే కేరళ బ్యాక్ డ్రాప్ ఉంది. కేరళలో షూటింగ్ చేయడం వల్ల సినిమాకు కొత్త లుక్ వచ్చింది. విజువల్‌గా బ్యూటీ యాడ్ అయ్యింది. కథలో హీరోయిన్ కేరళ అమ్మాయి. అక్కడ కాలేజ్‌లో చేసిన సీన్స్, ఓనమ్ సాంగ్ విజువల్‌గా కలర్ ఫుల్‌గా వచ్చాయి. థియేటర్స్‌లో ఆ విజువల్ బ్యూటీని మీరంతా ఎంజాయ్ చేస్తారు.

మా సంస్థకు ప్రధాన బలం ఫ్యామిలీ ఆడియెన్స్. మా సంస్థలో వచ్చిన సామజవరగమన, ఊరు పేరు భైరవకోన, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం వంటి చిత్రాలన్నీ ఫ్యామిలీ ఆడియెన్స్ ఆదరించారు. 'కె-ర్యాంప్' చూస్తున్నప్పుడు కూడా ఫ్యామిలీ ఆడియెన్స్ ఎక్కడా ఇబ్బంది పడరు. మీరు మా సినిమా టీజర్‌కు, ట్రైలర్‌కు తేడా చూసే ఉంటారు. కావాలనే కొన్ని తగ్గించాం. హీరో క్యారెక్టరైజేషన్ కోసం డైరెక్టర్ కొన్ని డైలాగ్స్ సహజంగా రాసుకున్నారు. మనం ఫ్రెండ్స్‌తో చిల్ అయ్యేప్పుడు ఎలా మాట్లాడుకుంటామో అలా డైలాగ్స్ ఉంటాయి. సెన్సార్ నుంచి ఎ సర్టిఫికెట్ వచ్చింది. ప్రేక్షకులు ఈ క్యారెక్టర్స్‌ను ఫాలో అవుతారేమో అనే సందేహంతో ఎ సర్టిఫికెట్ ఇచ్చారు. ఎ సర్టిఫికెట్ ఉన్నా, మాకు ఇంకా చాలా డైలాగ్స్ పెట్టుకునే అవకాశం ఉన్నా, ఫ్యామిలీ ఆడియెన్స్ ఇబ్బంది పడవద్దనే వాటిని చేర్చలేదు. కిరణ్ అబ్బవరం గారితో చాలా కంఫర్ట్‌గా వర్క్ చేశాం. ఆయన హీరో, మేము ప్రొడ్యూసర్ అనే భావన కలగలేదు. సినిమా చిత్రీకరణ సమయంలో కిరణ్ గారు ఎంతో సహకరించారు. ఆయన ఇంకా ముందే మాకు పరిచయం అయిఉంటే బాగుండేది అనిపించింది. ఇకపై కిరణ్ గారితో వరుసగా సినిమాలు చేయాలనిపిస్తోంది. మా సంస్థతో అల్లరి నరేష్ గారికి, సందీప్ కిషన్ గారికి ఎలాంటి మంచి అనుబంధం ఉందో కిరణ్ గారితో కూడా అలాంటి రిలేషన్ ఏర్పడింది. దీపావళికి బాక్సాఫీస్ పోటీ ఉంది. అన్ని సినిమాలూ ఆదరణ పొందాలని కోరుకుంటున్నా. మేము నాలుగు నెలల కిందటే దీపావళి రిలీజ్ అని అనౌన్స్ చేశాం. గతేడాది దీపావళికి కిరణ్ గారికి క సినిమాతో హిట్ దక్కింది. అంతకు మించిన విజయాన్ని మా 'కె-ర్యాంప్' సినిమా అందిస్తుందని ఆశిస్తున్నాం. చేతన్ భరద్వాజ్ ది బెస్ట్ మ్యూజిక్ ఇచ్చారు. మా బ్యానర్‌లో వచ్చిన చిత్రాల్లో ఇంటర్వెల్ సర్ ప్రైజ్ చేస్తుంది. అలాగే'కె-ర్యాంప్' లోనూ ఇంటర్వెల్ ఆసక్తి కలిగిస్తుంది. హీరో క్యారెక్టరైజేషన్‌తో పాటు, నరేష్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్స్ ఆకట్టుకుంటాయి. మేము ఒక మూవీ చేస్తే క్వాలిటీలో కాంప్రమైజ్ కాకుండా చేస్తాం. కావాల్సిన ఆర్టిస్టులను వెయిట్ చేసైనా తీసుకుంటాం. అలాగే కామ్నా జఠ్మలానీ, విమలారామన్ గారిని తీసుకున్నాం. మా పాప కూడా ఈ చిత్రంలో ఓ రోల్ చేసింది. ఇప్పటిదాకా మా సంస్థలో చేసిన ప్రతి సినిమాకు అన్ని విధాలా మంచి బిజినెస్ జరిగింది. 'కె-ర్యాంప్' ట్రేడ్ నుంచి అలాంటి రెస్పాన్స్ వచ్చింది. శివ బొమ్మకు నా స్నేహితుడు. ఈ చిత్రంతో నాతో పాటు ప్రొడక్షన్‌లో భాగమయ్యారు. నా మీద నమ్మకంతో కథ కూడా వినకుండా పార్టనర్‌గా చేసేందుకు ముందుకొచ్చారు. మా కాంబినేషన్‌లో ఇకపై మరిన్ని మూవీస్ చేయబోతున్నాం. నా ఫేవరేట్ హీరో బాలకృష్ణ గారితో సినిమా చేయాలనేది నాకోరిక. మంచి కథ కుదిరితే ఆయనను అప్రోచ్ అవుతాం. మా సంస్థలో సామజవరగమన 2 చేస్తాం. అదే టీమ్ కాంబినేషన్‌లో సీక్వెల్ మూవీ ఉంటుంది. ప్రస్తుతం హీరోయిన్ సంయుక్త గారితో ఫీమేల్ ఓరియెంటెడ్ మూవీ జరుగుతోంది. ఈ దీపావళికి ఆ సినిమా ఫస్ట్ లుక్, టైటిల్ రిలీజ్ చేస్తాం. నెక్స్ట్ ఇయర్ రిలీజ్ ఉంటుంది. అన్నపూర్ణ స్టూడియోస్‌తో కలిసి అల్లరి నరేష్ గారితో ఓ సినిమా నిర్మిస్తున్నాం. అన్నారు.

ప్రొడ్యూసర్ శివ బొమ్మకు మాట్లాడుతూ దీపావళి పండక్కి మీ అందరి ముందుకు 'కె-ర్యాంప్' సినిమాతో వస్తుండటం సంతోషంగా ఉంది. ఈ కథను ఎంతో మెచ్యూర్డ్‌గా తెరకెక్కించారు మా డైరెక్టర్ నాని. ప్రొడ్యూసర్ రాజేశ్ గారితో కలిసి కంఫర్ట్‌గా ఈ మూవీకి ప్రొడక్షన్ చేశాం. కుమార్ పాత్రలో హీరో కిరణ్ అబ్బవరం ఎనర్జిటిక్ గా పర్ ఫార్మ్ చేశారు. ప్రొడక్షన్ టైమ్ లోనే ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుందనే నమ్మకం కలిగింది. మ్యూజిక్, ఎడిటింగ్, డీవోపీ..ఇలా మా టీమ్ లోని వాళ్లంతా సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారు. హీరోయిన్ క్యారెక్టర్ సర్ ప్రైజ్ చేస్తుంది. నరేష్ గారు, వెన్నెల కిషోర్ పాత్రలను ప్రేక్షకులు గుర్తుపెట్టుకుంటారు. 'కె-ర్యాంప్' సినిమాను అన్ని వర్గాల ప్రేక్షకులు ఆదరించాలని కోరుకుంటున్నాం.

# 'మిత్ర మండలి'కి ఫ్యామిలీతో రండి.. మనస్ఫూర్తిగా నవ్విస్తాం: బన్నీ వాస్



**బీవీ వర్క్స్ బ్యానర్ మీద** బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహించారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబర్ 16న విడుదల చేస్తున్నారు. ఇక కంటెంట్ మీదున్న నమ్మకంతో అక్టోబర్ 15న సాయంత్రం ప్రీమియర్లతో ఆడియెన్స్ ముందుకు వచ్చారు. ప్రీమియర్ల ప్రదర్శన కంటే ముందు చిత్రయూనిట్ ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో.. బన్నీ వాస్ మాట్లాడుతూ.. 'మిత్ర మండలి' ప్రీమియర్లకు మంచి స్పందన వస్తోంది. డిమాండ్ పెరుగుతుండటంతో స్క్రీన్లను పెంచుకుంటూ వెళ్తున్నాం. సెకండ్ షోలకి కూడా డిమాండ్ పెరిగింది. విజయవాడ, వైజాగ్‌లోనూ ప్రీమియర్లకు డిమాండ్ పెరిగింది. ప్రీమియర్లతో వచ్చే మౌత్ టాక్‌తో మరింత ప్రయోజనం చేకూరుతుందని మేం భావిస్తున్నాం. అందరూ ఫ్యామిలీతో సినిమాకు రండి.. అందర్నీ హాయిగా నవ్వించి బయటకు పంపిస్తాం. మనస్ఫూర్తిగా నవ్విస్తామని మాత్రం చెప్పగలను. ఇప్పటి వరకు అయితే మేం మంచి చిత్రాన్ని తీశామని అనుకుంటున్నాం. ఈ మూవీ కోసం పని చేసిన నా టీంకు థాంక్స్. ఇప్పటి వరకు సహకరించిన మీడియాకి థాంక్స్ అని అన్నారు. ప్రియదర్శి మాట్లాడుతూ.. 'మిత్ర మండలి' అందరినీ నవ్వించేలా ఉంటుంది. ఓ కొత్త కంటెంట్‌తో అందరి ముందుకు రాబోతోన్నాం. ఇక ఇందులో నేను డ్యాన్స్ మూమెంట్స్ కూడా చేయాల్సి వచ్చింది. ఇందులో మేం ఏం చేసినా కూడా సినిమా, స్క్రిప్ట్‌కు తగ్గట్టే ఉంటుంది. బన్నీ వాస్ గారు ఎప్పుడూ సినిమా కోసం తపిస్తూనే ఉంటారు. ఈ మూవీకి అసలు సిసలు హీరో ఆయనే' అని అన్నారు. నిహారిక ఎన్ ఎం మాట్లాడుతూ.. 'మిత్ర మండలి' లాంటి చిత్రంలో నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన టీంకు థాంక్స్. తెలుగులో ఇదే నాకు మొదటి చిత్రం. సాయంత్రం ప్రీమియర్లు పడుతున్నాయి. ఎలాంటి ఫలితం వస్తుందో అని నేను ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. సినిమా పెద్ద హిట్ అవ్వాలని, అందరికీ మంచి పేరు రావాలని ఈరోజు దేవుడికి వంద సార్లు దండం పెట్టుకుని ఉంటాను' అని అన్నారు. దర్శకుడు విజయేందర్ మాట్లాడుతూ.. 'మిత్ర మండలి' స్క్రిప్ట్ రాసుకున్నప్పుడే.. ఏ పాత్ర ఎలా ప్రవర్తించాలి?.. ఎలా మాట్లాడాలి? అన్నది రాసుకున్నాను. నాకు మొదటి సినిమా కావడం, ఇంత మందిని హ్యాండిల్ చేయడం కాస్త ఇబ్బందిగానే అనిపించింది. కానీ నాకు బన్నీ వాస్ గారు మాత్రం చాలా సహకరించారు. ఈ కార్యక్రమంలో బన్నీ వాస్ మాట్లాడుతూ 'మిత్ర మండలి' ట్రైలర్ ఓ వర్గానికి బాగా నచ్చింది. మా మూవీ కంటెంట్ మీదున్న నమ్మకంతో ప్రీమియర్లు వేయాలని అనుకున్నాం. బుధవారం సాయంత్రం ప్రీమియర్లు వేస్తున్నా కూడా మంచి స్పందన వస్తోంది. చాలా వరకు అన్ని చోట్లా షోలు ఫుల్ అవుతున్నాయి. ఒక షో ఫుల్ అవుతూ ఉంటే.. ఇంకో షోని ఓపెన్ చేస్తున్నాం. ప్రీమియర్లతో రిస్క్ కూడా ఉంటుంది. ఆ రిస్క్‌ని కూడా నేను తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాను అన్నారు. నా చేతిలో ఉన్న థియేటర్లకి కూడా మిగిలిన చిత్రాలకు ఛాన్స్ ఇచ్చాను. నా మూవీని రెండు షోలు వేస్తే.. మిగతా చిత్రాలకు రెండు షోలు ఇస్తున్నాను. అన్ని సినిమాలు బాగుండాలి.. అన్ని చిత్రాలు ఆడాలన్నదే నా ఉద్దేశం. 'మిత్ర మండలి' చిత్రానికి అనుకున్న దాని కంటే ఎక్కువే పెట్టాం. భారీ తారాగణం, వారి డేట్లు, మధ్యలో ఇండస్ట్రీలో స్ట్రైక్ ఇలా అన్నింటితో కలిపి బడ్జెట్ పెరిగింది. కానీ ఓ సినిమాని మనం ఎత్తుకున్న తరువాత ఎన్ని కష్టాలు ఎదురైనా కూడా పూర్తి చేయాలి. ఈ మూవీ అన్ని రకాలుగా మాకు లాభాల్ని తెచ్చి పెడుతుందని నమ్ముతున్నాను.బాగున్న సినిమాకు మంచి రేటింగ్ వస్తే పర్లేదు.. కానీ బాగున్న మూవీకి కూడా తప్పుడు రేటింగ్ ఇస్తే ఎలా? ఈ టాపిక్ మీద ఛాంబర్‌లోనూ చర్చించాం' అన్నారు.



## 'జటాధర' నుంచి సాంగ్ రిలీజ్

**నవదళపతి** సుధీర్ బాబు మోస్ట్ అవైటెడ్ ఫాంటసీ యాక్షన్ మూవీ జటాధర నుంచి ప్రమోషనల్ సాంగ్ 'ట్రెండ్ సెట్ చెయ్' రిలీజ్ అయింది. ఇన్‌స్టంట్‌గా ఈ సాంగ్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎంటర్‌టైనింగ్ బీట్స్, కలర్ఫుల్ విజువల్స్, సుధీర్ బాబు ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో పాట మంచి వైబ్ క్రియేట్ చేస్తోంది. రీస్ జైన్ సామ్ కంపోజ్ చేసిన ఈ సాంగ్ యూత్‌ఫుల్ ఎనర్జీతో అదిరిపోయింది. లిరిసిస్ట్ శ్రీమణి తెలుగుతో ఇంగ్లీష్ మిక్స్ చేస్తూ, ఆకట్టుకునే వర్డ్ ప్లేతో సాంగ్‌ను ట్రెండీగా రాశారు. జితేందర్ ,రాజీవ్ రాజ్ వోకల్స్‌తో పాటకు మరింత ఎనర్జీ ఇచ్చారు. స్టైలిష్ పబ్ సెట్‌లో తెరకెక్కిన వీడియోలో సుధీర్ బాబు, శ్రేయా శర్మతో కలసి స్టైలిష్ మూవ్స్ చూపిస్తూ అదరగొట్టారు. స్మార్ట్ కొరియోగ్రఫీ, కూల్ వైబ్‌తో ట్రెండ్ సెట్ చెయ్యి నిజంగానే టైటిల్‌కి తగ్గట్టే కొత్త ట్రెండ్ సెట్ చేసింది. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా నిర్మిస్తున్న ఈ మిథాలజికల్ స్పెక్టాకిల్‌లో బాలీవుడ్ స్టార్ సోనాక్షి సిన్హా తొలిసారి తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. సినిమా నవంబర్ 7న థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

# 'డ్యూడ్' కథ చాలా కొత్తగా ఉంటుంది

## ప్రొడ్యూసర్స్ నవీన్ , రవిశంకర్



**లవ్ టుడే,** డ్రాగన్‌లతో రెండు వరుస హిట్‌లను అందించిన యూత్ సెన్సేషన్ ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్‌తో దీపావళికి ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంతో కీర్తిశ్వరన్ డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. 'ప్రేమలు' అద్భుతమైన విజయం తర్వాత ప్రదీప్ సరసన మమిత బైజు నటించగా, శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. ట్రైలర్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. అక్టోబర్ 17న తెలుగు, తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాతలు నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**మొన్న ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ 10 ఏళ్లలో ఇలాంటి సినిమా చేయాలనేది మా డ్రీమ్ అన్నారు. ఈ సినిమాలో ఉన్న అంత స్పెషల్ ఏమిటి?** ఇలాంటి సినిమా రాలేదు అనే ఉద్దేశంతో చెప్పడం కాదు. అనుకున్న బడ్జెట్లో అనుకున్న సమయంలో ప్రాసెస్ అంతా చాలా హ్యాపీగా జరిగిన సినిమా ఇది. అదే సమయంలో ప్రాఫిటబుల్ వెంచర్. సినిమా బడ్జెట్లో జరిగింది. ప్రాసెస్ జరుగుతున్నప్పుడు ఏ కంటెంట్ చూసిన అద్భుతంగా ఉండేది. తెలుగులో కూడా మేము అనుకున్న సమయంలో అనుకున్న బడ్జెట్‌తో తీసిన సినిమాలు ఉన్నాయి. మత్తు వదలరా, చిత్రలహరి, గ్యాంగ్ లీడర్ సినిమాలు అనుకున్న సమయంలోనే అయ్యాయి. **ఈ సినిమా ఎలా ఉండపోతుంది?** ఇది డిఫరెంట్ లవ్ స్టోరీ. చాలా కొత్త కథలాగా అనిపిస్తుంది. మనం సెకండ్ హాఫ్ గెస్ చేస్తుంటాం. కానీ ఈ సినిమా గెస్సింగ్‌కి భిన్నంగా వుంటుంది. మంచి క్వాలిటీ సినిమా చూసిన ఫీలింగ్ ఉంటుంది. **లాస్ట్ 20 మినిట్స్ చాలా ఎమోషనల్‌గా ఉంటుందని వినిపిస్తుంది. అది తమిళనాడుకి బాగా కనెక్ట్ అవుతుందని అంటున్నారు?** కథ ఎంత కావాలో అంతే మోతాదులో ఇందులో ఎమోషన్స్ అన్నీ ఉంటాయి. సినిమా అందరికీ నచ్చుతుంది అందరూ ఇష్టపడతారు. డ్యూడ్ ఈ కథకు యాప్ట్ టైటిల్. **తెలుగు, తమిళ్ బిజినెస్ ని కంపేర్ చేసుకుంటే ఎలా ఉంది?** థియేట్రికల్‌గా తమిళ్లో ఎక్కువ ఉంది. ప్రదీప్ గత చిత్రం తమిళనాడులో దాదాపుగా 31 కోట్లు చేసింది షేర్ చేసింది. ఇప్పుడు దివాళి సీజన్ కూడా యాడ్ అయ్యింది. అంతే రేంజ్ టాక్ వస్తే అంతకంటే మంచి షేర్ కలక్ట్ చేస్తుంది. తమిళ్లో ఎజిఎస్ ద్వారా మేము సొంతగా రిలీజ్ చేస్తున్నాము. **మీరు హిందీలో జాట్ సినిమా తీశారు.. అది తెలుగులో ఎందుకు ప్రమోట్ చేయలేదు?** తెలుగు ప్రమోషన్స్ కి సమయం కుదరలేదు. హిందీలో సినిమానే చాలా అద్భుతంగా ప్రమోట్ చేశారు. మా డైరెక్టర్ గారు హీరో చాలా కష్టపడే చేశారు. తెలుగులో చేయడానికి సమయం దొరకలేదు. అది మాకు మంచి వెంచర్. పార్ట్ 2 కూడా వుంటుంది. **తమిళ్లో వరుసగా సినిమాలు చేస్తున్నారు కదా.. కథల ఎంపిక ఎలా చేస్తున్నారు?** డీవోపీ నికేత్ గారు ఈ కథ మా దగ్గరికి తీసుకు వచ్చారు. మాకు కూడా చాలా నచ్చింది. తమిళనాడులో మాకు మంచి ఆఫీసు ఉంది. ఇప్పుడు ఒక కథ విన్నాము. అందరూ కొత్తవాళ్లతో ఆ సినిమా చేస్తున్నాం. **డ్యూడ్ ఫుల్‌గా యూత్ సినిమానా?** ఇది యూత్ తో పాటు ఫ్యామిలీ కూడా చూసే కంటెంట్. డెఫినెట్ గా చాలా కొత్తగా ఉంటుంది. చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. **ప్రభాస్ ఎన్టీఆర్ గారి సినిమాలు ఎప్పుడు రావచ్చు?** ప్రభాస్ గారు, ఎన్టీఆర్ గారి సినిమాలు రెండు కూడా 2026లో వస్తాయి **డ్యూడ్ కి ఎలాంటి అంచనాలతో రావాలి?** ప్రతి రంగనాథన్ గారి సినిమాలు ఎంటర్‌టైనింగ్‌గా ఉంటాయి. యూత్ ఫుల్ గాఉంటాయి. ఒక బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ ఉంటుంది.ఫ్యామిలీస్ యూత్ అందరికీ నచ్చే సినిమా ఇది.

**పెద్ది ఎప్పుడు వస్తుంది?**
పెద్ది 2026 మార్చ్ 27 కన్ఫామ్.



# 'సంబరాల యేటి గట్టు' అవుట్ స్టాండింగ్ సినిమా

## గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో మెగా సుప్రీం హీరో సాయి దుర్గా తేజ్

**మెగా సుప్రీం హీరో** సాయి దుర్గ తేజ్ క్రేజీ పాన్‌ఇండియా చిత్రం ఎస్‌వైజి (సంబరాల యేటిగట్టు) తో అద్భుతమైన సినిమాటిక్ అనుభవాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు. నూతన దర్శకుడు రోహిత్ కెపి దర్శకత్వంలో పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ హనుమాన్‌ను అందించిన ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా పవర్ ఫుల్ స్టోరీతో విజువల్ ట్రీట్ కానుంది. సాయి దుర్గ తేజ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ అసుర ఆగమన గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇది గూస్‌బంప్స్‌ను తెప్పించింది. "సంబరాల ఏటిగట్టు (ఎస్‌వైజి)" వరల్డ్‌ని ప్రజెంట్ చేసిన తీరు అద్భుతంగా వుంది. సాయి దుర్గ తేజ్‌ను ఒ పవర్ ఫుల్ యోధుడి పరిచయం చేస్తూ గ్లింప్స్ ప్రారంభమవుతుంది. సాయి దుర్గ తేజ్ ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎమోషన్స్ అదిరిపోయాయి. కళ్లలో మండే ఆవేశం, బలమైన డైలాగ్ డెలివరీ, యాక్షన్ సీక్వెన్స్‌లలోని ఫైర్ అన్నీ కలిపి ఆయన పాత్రను లార్జర్ దెన్ లైఫ్ ప్రజెంట్ చేశాయి. సినిమాటోగ్రాఫర్ వెట్రివెల్ పళనిసామీ కెమెరా వర్క్ అదిరిపోయింది. యాక్షన్ కొరియోగ్రఫీ నెక్స్ట్ లెవల్‌లో వుంది. కాంతార ఫేమ్ బి.అజనీష్ లోకనాథ్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రతి సీన్ ఎలివేట్ చేసింది ఎడిటర్ నవీన్ విజయకృష్ణ, ప్రొడక్షన్ డిజైనర్ గాంధీ నడికుడికర్ టెక్నికల్ నెక్స్ట్ లెవల్‌కి తీసుకెళ్లారు. "అసుర ఆగమనం" గ్లింప్స్ తెలుగు సినిమాకు కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసేలా ఉంది. సాయి దుర్గా తేజ్, రోహిత్ కె.పి. ఈ ప్రాజెక్ట్‌తో తెలుగు మిథికల్ యాక్షన్ సినిమాల స్థాయిని మరింత ఎత్తుకు తీసుకెళ్లారు. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా రిలీజ్ కానుంది. 'అసుర ఆగమన' గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌లో మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మాట్లాడుతూ.. నా లైఫ్‌లో చాలా ఇంపార్టెంట్ సినిమా ఇది.సినిమా కోసం నా సర్వస్వం ధారపోశాను. అద్భుతమైన క్వాలిటీతో ఇవ్వాలని చాలా హార్డ్ వర్క్ చేస్తున్నాము. మా నిర్మాతలు నిరంజన్ గారు చైతన్య గారు చాలా సపోర్ట్ చేశారు. డైరెక్టర్ రోహిత్ చాలా మంచి కథ రాసుకున్నారు. సినిమా అవుట్ స్టాండింగ్‌గా వుంటుంది. ఇది నా ప్రామిస్ అన్నారు. ప్రొడ్యూసర్ కె నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఈ సినిమా కోసం సాయి దుర్గ తేజ గారు ఎక్స్‌ట్రాడినరీగా వర్క్ చేశారు. ఈ సినిమా చాలా పెద్ద సక్సెస్ అవుతుందని కోరుకుంటున్నాను. దుర్గ తేజ్ గారికి హ్యాపీ బర్త్‌డే' అన్నారు. ప్రొడ్యూసర్ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.'సాయి అన్నకి హ్యాపీ బర్త్‌డే. టీజర్ మీ అందరికీ నచ్చిందని అనుకుంటున్నాను. సినిమా అంటే అభిమానించే వాళ్లు లేకపోతే ఒక ప్రొడక్షన్ హౌస్‌గా మేము ఉండలేము. మీ అందరి సపోర్ట్ కి థాంక్యూ' అన్నారు. డైరెక్టర్ రోహిత్ మాట్లాడుతూ 'నా ఫస్ట్ ఫిల్మైనప్పటికీ నిరంజన్ గారు చైతన్య గారు ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా సపోర్ట్ చేశారు నా మీద ఉంచిన కాన్ఫిడెన్స్‌కి థాంక్స్ చెప్తున్నాను అద్భుతమైన టీంతో చేసిన సినిమా ఏది నా ఎఫెక్ట్ ఎంతుందో దానికన్నా ఎక్కువ ఎఫర్ట్ వాళ్ళు ఉంది అందరికీ థాంక్యు వెరీ మచ్' అన్నారు.

# 'మిత్ర మండలి' స్క్రిప్ట్ విన్నప్పుడు ఫుల్ ఎంజాయ్ చేశాను: హీరో ప్రియదర్శి



**బీవీ వర్క్స్** బ్యానర్ మీద బన్నీ వాస్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్ మీద కళ్యాణ్ మంతెన, భాను ప్రతాప్, డా. విజేందర్ రెడ్డి తీగల నిర్మించిన చిత్రం 'మిత్ర మండలి'. ఈ మూవీలో ప్రియదర్శి, నిహారిక ఎన్ఎం హీరో హీరోయిన్లుగా నటించారు. ఈ సినిమాకు విజయేందర్ దర్శకత్వం వహిం చారు. బ్రహ్మానందం, వెన్నెల కిషోర్, సత్య, విష్ణు ఓయి, రాగ్ మయూర్, ప్రసాద్ బెహరా, విటివి గణేష్ ముఖ్య పాత్రలు పోషించిన ఈ చిత్రాన్ని అక్టోబరు 16న విడుదల చేస్తున్నారు. ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఈ క్రమంలో ఆయన చెప్పిన సంగతులివే..

**అనుదీప్, విజయేందర్ కలిసి ఈ కథను రాసుకున్నారా?** అనుదీప్, విజయ్, ఆదిత్య హాసన్, కళ్యాణ్ శంకర్ ఇలాఅందరూ రూమ్ మేట్స్. ఎవరిప్రభావం ఎవరి మీద పడింది అన్నది చెప్పడం కష్టం. వీళ్లకున్న పిచ్చే వాళ్లను కలిపిన ట్టుంది. విజయేందర్ చెప్పిన కథ వింటే.. అనుదీప్ కథను కాపీ కొట్టాడా?అని అనిపించింది. కానీ ప్రతీ ఒక్క విషయాన్ని ఎంతో వివరంగా చెప్పాడు. అప్పుడు నాకు విజయేందర్ సొంత కథే అని అర్థమైంది. బన్నీ వాస్ మిత్రమండలి, విజయేందర్ మిత్రమండలి, ఆర్టిస్టుల మిత్రమండలి, టెక్నీషి యన్స్ మిత్రమండలి ఇలా అందరం కలిసి ఈ మూవీని చేశాం. **'జాతి రత్నాలు' ఇచ్చిన కాన్ఫిడెంట్ తోనే ఈ మూవీని ఓకే చేశారా?** అనుదీప్ ఆ టైంలో 'జాతి రత్నాలు' కథ చెప్పినప్పుడు ఆయన రైటింగ్ నాకు చాలా నచ్చింది. సమాజంలోని కొన్ని సమస్యల్ని సెటైరికల్‌గా చెబుతుంటారు. ఇందులో కుల వ్యవస్థ మీద విజయేందర్ మంచి సెటైరికల్ సీన్లు రాసుకున్నారు. సినిమాల్లో ఇచ్చే సందేశాల ద్వారా సమాజం మారుతుందని నేను నమ్మను. **ఇప్పుడు ఏ కామెడీ సినిమా వచ్చినా కూడా 'జాతి రత్నాలు'తో పోల్చేస్తున్నారు? మళ్లీ ఇలాంటి జానర్‌లోనే సినిమా ఎందుకు చేస్తున్నారు?** 'జాతి రత్నాలు', 'మిత్ర మండలి' ఒకేలాఉండవు. 'జాతి రత్నాలు' తరువాత '35 చిన్న కథ కాదు', 'కోర్ట్' వంటి డిఫరెంట్ చిత్రాలు చేశాను. ఎప్పుడూ ఒకే రకమైన జానర్ చిత్రాల్ని చేయడం నాకు కూడా ఇష్టం ఉండదు. 'జాతి రత్నాలు' టైపులో ఎవరైనా కథ చెబితే కూడా వద్దని అంటాను. **మీ 'మిత్ర మండలి' మీద కావాలనే నెగెటివ్ క్యాంపైన్ జరుగుతోందా?** విమర్శించే హక్కు ఎవరికైనా ఉంటుంది. నిర్మాణా త్మకమైన విమర్శలు చేస్తే బాగుంటుంది. కానీ కావాలనే ద్వేషాన్ని ప్రదర్శిస్తు న్నారు.అలాంటి ద్వేషాన్ని వ్యాప్తి చేసే వాళ్ల కోసం మేం నలుగురు కలిసి ఆ ఫన్నీ వీడియోని చేశాం. అలా టార్గెటెడ్ హేట్రెడ్‌ని స్ప్రెడ్ చేసే వాళ్లు కనీసం సొంత పేరు కూడా పెట్టుకోరు. ఏవేవో పేర్లతో, ఫేక్ ఐడీలతో ఇలాంటి పనుల్ని చేసే వారిని మనం ఏం చేయగలం. **'మిత్ర మండలి'పై ఓవర్సీస్‌లో ఎలాంటి బజ్ ఉంది?** ఓవర్సీస్‌లో మంచి బజ్ ఉంది. అక్కడి వాళ్లు మన కంటే ఎక్కువ డబ్బులు పెట్టి సినిమాని చూస్తుం టారు. మన భాష, మన వాళ్ల మీద ఉన్న అభిమానంతో తెలుగు సినిమాల్ని చూస్తుంటారు. అలాంటి వారందరినీ మా 'మిత్ర మండలి' నవ్విస్తుంది. **'మిత్ర మండలి' ప్రాజెక్ట్‌లోని నిహారిక ఎన్ఎం ఎలా వచ్చారు?** నిహారిక ఎన్ఎం తెలుగమ్మాయి కావడం మాకు చాలా సులభతరమైంది. ఆమెమాతో ఎంతో కంఫర్టబుల్‌గా కలిసిపోయారు. మాకు ఆమె పెద్ద ఎస్సెట్‌గా మారారు. **స్క్రిప్ట్ విన్నప్పుడు ఎలా అనిపించింది?** 'మిత్ర మండల్ని స్క్రిప్ట్ విన్నప్పుడు నేను ఫుల్ ఎంజాయ్ చేశాను. నాకు ఆద్యంతం ఎంటర్‌టైనింగ్‌గానే అనిపించింది. అందుకే నేను 'మిత్ర మండలి'కి ఓకే చెప్పాను. నేను విన్నప్పుడు ఏం అనుకున్నానో.. తెరపైకి కూడా అదే వచ్చింది. అందుకే నేను అంత కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. **'మిత్ర మండలి'లో కథ ఎలా ఉంటుంది?** "మిత్ర మండలి'లో ఎవ్వరినీ ఉద్దేశించి కథను రాసుకోలేదు. ఓ ఫిక్షనల్ క్యాస్ట్ నేమ్ పెట్టి చాలా సెటైరికల్‌గా తీశాం. ఏ ఒక్క కులం మీదనో సెటైర్ వేస్తున్నట్టుగా అనిపించదు. ఇది మమ్మల్నే అన్నట్టు ఉందే? అని అనిపిస్తే మాత్రం మేం ఏమీ చేయలేం (నవ్వుతూ). ఎవ్వరి మనోభావాల్ని దెబ్బ తీసేలా మాత్రం మా చిత్రం ఉండదు.

# 'గోపి గాళ్ల గోవా ట్రిప్' ట్రైలర్ లాంచ్



**రాస్తా ఫిల్మ్స్,** ఔరాఉలిస్ ఆర్ట్స్, అవ్వల్ నంబర్ ప్రొడక్షన్స్, అవంతి సినిమా సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'గోపి గాళ్ల గోవా ట్రిప్'. ఈ మూవీలో అజిత్ మోహన్, రాజు శివరాత్రి, క్యాంప్ శశి, సాయి కుమార్, పవోన్ రమేష్, మోనిక బుసం వంటి వారు నటించారు. సాయి కుమార్, సీతా రామరాజు, రమణా రెడ్డి నిర్మించిన ఈ సినిమాను రోహిత్ అండ్ శశి తెరకెక్కించారు. ఈ మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్‌ను మంగళవారం నాడు నిర్వహించారు. ట్రైలర్ లాంఛ్ చేసిన అనంతరం నిర్వహించిన ఈవెంట్‌లో.. సాయి రాజేష్ మాట్లాడుతూ.. 'రోహిత్, శశి చాలా మంచి ఫిల్మ్ మేకర్స్. వాళ్లు సినిమాను తీసిన తీరు చూసి నాకు మైండ్ బ్లాక్ అవుతూ ఉంటుంది. ఈ చిత్రానికి ఎలాంటి సహాయమైనా సరే చేసేందుకు నేను ముందుంటాను. ఇలాంటి మూవీని మీడియా కచ్చితంగా సపోర్ట్ చేయాలి. ఎప్పటికైనా సరే రోహిత్ అండ్ శశి పేరు చాలా గట్టిగా వినిపిస్తుంది' అని అన్నారు. వెంకటేష్ మహా మాట్లాడుతూ.. 'కంచెరపాలెం మూవీని గోవా ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించేందుకు అక్కడికి వెళ్లాను. అప్పుడే వీళ్లని కలిశాను. అలా సరదాగా షార్ట్ ఫిల్మ్స్ తీస్తుండేవారు. ఈ ట్రైలర్ చూస్తే నాకు అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ మేకర్స్ తీసినట్టుగా అనిపించింది. రోహిత్, శశి, సాయి ఇలాఅందరికీ పెద్దసక్సెస్ రావా రావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. జగదీష్ భండారి మాట్లాడుతూ.. 'శశి వల్లే నేను ఈ ఇండస్ట్రీలోకి వచ్చాను. ఈ చిత్రంలో నా మేనల్లుడు నటించాడు. ఈ మూవీ పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.దర్శకుడు రోహిత్ మాట్లాడుతూ.. 'మా కోసం వచ్చిన దర్శకులు సాయి రాజేష్ గారికి, వెంకటేష్ మహా గారికి, రూపక్ గారికి థాంక్స్. ఇదొక క్రేజీ చిత్రం. అందరికీ ఈ చిత్రం నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. నిర్మాత సాయి కుమార్ మాట్లాడుతూ.. 'ఇదొక మంచి అనుభూతినిచ్చే చిత్రం అవుతుంది. ఈ మూవీని చూస్తే గోవాకి వెళ్లి వచ్చినట్టుగా ఉంటుంది. తెలుగు వాళ్లకి ఇదొక కొత్త ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే చిత్రం అవుతుంది. మా చిత్రానికి అందరూ సపోర్ట్ చేస్తారని కోరుకుంటున్నాను' అని అన్నారు. డైరెక్టర్ శశి మాట్లాడుతూ..'ఇది మాకు మూడో సినిమా. మాకు షార్ట్ ఫిల్మ్స్‌లు తీయడం అలవాటు. కానీ మాకు మార్కెటింగ్‌లు చేయడం తెలీదు. మేం అడిగిన వెంటనే వచ్చిన రాజేష్, మహా, రూపక్‌లకు థాంక్స్. ఇదొక రోడ్ ట్రావెల్ ఫిల్మ్. నిర్మాత సాయి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. మాలాంటి కొత్తవాళ్లని, చిన్న చిత్రాల్ని మీడియా, ఆడియెన్స్ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. దర్శకుడు రూపక్ మాట్లాడుతూ.. 'రోహిత్, శశి నాకు చాలా ఏళ్ల నుంచి తెలుసు. వీళ్లిద్దరూ చాలా సింపుల్‌గా సినిమాలు తీసేస్తుంటారు. వీళ్లకు తోడుగా నిలిచిన సాయికి థాంక్స్ అన్నారు.

# సహజ సంచలనం

## యుఎస్ ఓపెన్ మాజీ చాంప్ ఓటమి



**న్యూఢిల్లీ:** యూఎస్ ఓపెన్ మాజీ చాంపియన్‌పై భారత్‌కు చెందిన యామలపల్లి సహజ సంచలన విజయం సాధించింది. బుధవారం జరిగిన డబ్ల్యూటిఎ 125 అబిర్టో టాంపికో తొలి రౌండ్‌లో భారత క్రీడాకారిణి సహజ మాజీ యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ ఛాంపియన్ స్లోన్ స్టీఫెన్స్‌ను ఓడించింది.
ప్రపంచ ర్యాంక్‌లో 347వ స్థానంలో ఉన్న సహజ, మాజీ ప్రపంచ ర్యాంక్‌లో 3వ స్థానంలో గల స్లోన్‌పై 6-2, 6-2 తేడాతో వరుస సెట్లలో విజయం సాధించింది. 24 ఏళ్ల భారత క్రీడాకారిణి మొదటి సెట్‌లోని రెండవ గేమ్‌లోనే స్టీఫెన్స్ సర్వీస్‌ను బ్రేక్ చేస్తూ ఆధిపత్యం చెలాయించింది. నాల్గవ గేమ్‌లో ఆమె మళ్ళీ బ్రేక్ చేసి 4-0 ఆధిక్యంలో నిలిచింది. ఐదవ గేమ్‌లో స్టీఫెన్స్ ఒక గోల్ సాధించగలిగింది. ఎనిమిదో గేమ్‌లో సహ జా మళ్లీ బ్రేక్ చేసి మొదటి సెట్‌ను 6-2 తేడాతో గెలుచుకుంది. కాగా 2017యుఎస్ ఓపెన్ ఛాంపియన్ సహజ ఒకదాన్ని వెనక్కి తీసుకునే ముందు 5-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లడంతో రెండవ సెట్ కూడా ఇదే తరహాలోసాగింది.సహజా ఎనిమిదోగేమ్‌లో మరోసారిబ్రేక్ పాయింట్ ను గెలుచుకుని, రెండవ సెట్‌ను 6-2 తేడాతో గెలుచుకుంది మరియు మ్యాచ్‌ను గంటా 12 నిమిషాల్లో ముగించింది. సహజా తదుపరి మ్యాచ్‌లో గురువారం రెండో సీడ్ పెట్రా మార్కింకోతో తలపడనుంది.

### ఫిఫా వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌లో..

# ఆల్ టైమ్ లీడింగ్ స్కోరర్‌గా రొనాల్డో



**న్యూఢిల్లీ:** ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో క్రిస్టియానో రొనాల్డో ఆల్ టైమ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. పోర్చుగల్ స్ట్రైకర్ క్రిస్టియానో రొనాల్డో బుధవారం నాడు హంగేరీతో జరిగిన 2026 క్వాలిఫైయర్‌లో రెండుసార్లు గోల్ చేయడం ద్వారా ఫిఫా ప్రపంచ కప్ క్వాలిఫైయింగ్ చరిత్రలో ఆల్ టైమ్ లీడింగ్ గోల్ స్కోరర్‌గా నిలిచాడు. రొనాల్డో 22వ నిమిషంలో నెల్సన్ సెమెడో ఇచ్చిన క్రాస్‌ను ముగించి, పోర్చుగల్‌ను సమం చేశాడు, ఆ తర్వాత నునో మెండిస్ గోల్ చేసి ఆతిథ్య జట్టును 2-1 ఆధిక్యంలో ఉంచాడు. దీంతో 40 ఏళ్ల ఫార్వర్డ్ తన 40వ మరియు 41వ క్వాలిఫైయింగ్ గోల్స్ సాధించి, 1998 నుండి 2016 మధ్య 39 గోల్స్ చేసిన మాజీ గ్వాటెమాల అంతర్జాతీయ కార్లోస్ రూయిజ్‌ను అధిగమించాడు. ప్రపంచ కప్ క్వాలిఫయర్స్ చరిత్రలో టాప్ 3 గోల్స్ చేసిన ఆటగాళ్ల జాబితాలో క్రిస్టియానో రొనాల్డో, పోర్చుగల్ 41 గోల్స్, కార్లోస్ రూయిజ్ గ్వాటెమాల 39 గోల్స్, లియోనెల్ మెస్సీ, అర్జెంటీనా 36 గోల్స్‌తో ఉన్నారు.

# టెస్ట్‌లో పాకిస్థాన్ గెలుపు

## 93 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికా ఓటమి

**న్యూఢిల్లీ:** 2025-27 సీజన్‌లో పాకిస్తాన్ శుభారంభం చేసింది. సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో తొలి టెస్ట్ మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. లాహోర్‌లో బుధవారం జరిగిన తొలి టెస్టులో స్పిన్‌కు అనుకూలించే పిచ్‌పై రాణించి పర్యాటక సఫారీ జట్టును 93 పరుగుల తేడాతో ఓడించి తద్వారా డబ్ల్యూటిసి తాజా ఎడిషన్‌లో తొలి గెలుపు నమోదు చేసింది.



విజయానికి 277 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిన ఆతిథ్య జట్టు, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ నాలుగో రోజు 183 పరుగులకు ఆలౌటైంది. రెండు జట్ల నుండి స్పిన్నర్లు 34 వికెట్లు పడగొట్టారు. కేవలం ఆరు వికెట్లు మాత్రమే ఫాస్ట్ బౌలర్లకు దక్కాయి. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా ఎడమచేతి వాటం బౌలర్ సెనురాన్ ముత్తుసామి 174 పరుగులకు 11 వికెట్లు తీసుకున్నాడు. పాకిస్తాన్ తన తొలి ఇన్నింగ్స్‌లో 378 పరుగులు చేయగా, దక్షిణాఫ్రికా 269 పరుగులు చేసింది. ఆతిథ్య జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 167 పరుగులకు కుప్పకూలింది. లంచ్ సమయానికి టూరిస్ట్ ఆరు వికెట్లకు 137 రన్స్ చేసిన తదుపరి సాజిద్ ఖాన్ ముత్తుసామిని 6 రన్స్‌కు అవుట్ చేశాడు. పేసర్ షాహీన్ షా అఫ్రిది కైల్ వెర్రెయిన్ (19), ప్రెనెలన్ సుబ్రాయెన్ (8), కగిసో రబాడ (6)లను అవుట్ చేసి 33 పరుగులకు 4 వికెట్లు పడగొట్టాడు. బ్రెవిస్ 6 ఫోర్లు, 2 సిక్సర్లతో దూకుడుగా కెరీర్‌లో అత్యుత్తమ 54 రన్స్‌కు చేరుకున్నాక నోమన్ అతనిని బౌల్డ్ చేశాడు. సాజిద్ లంచ్ ముందు 45 పరుగులు చేసి బద్దలు కొట్టాడు. పాకిస్తాన్ జట్టు తొలి ఓవర్లోనే ఫాస్ట్‌బౌలర్ షాహీన్ ద్వారాదెబ్బకొట్టింది. అతను టోనీ డిజోర్జిని 16పరుగులవద్ద ఔట్ చేశాడు.

## వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు తన్వీ, రక్షిత, ఉన్నతి

**న్యూఢిల్లీ:** ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ మహిళా షట్లర్లు టాప్ సీడ్ తన్వి శర్మ, ఉన్నతి హుడా, రక్షిత శ్రీ రామ్‌రాజ్ 16వ రౌండ్‌కు దూసుకెళ్లారు. పురుషుల సింగిల్స్ విభాగంలో ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన ఏకైక భారత షట్లర్‌గా తలసిల జ్ఞాన దత్తు నిలిచాడు. గౌహతిలో బుధవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో తన్వి, ఉన్నతి, రక్షిత ప్రీక్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. తన్వి ఇండోనేషియాకు చెందిన ఓయి వినార్తోను 15-12, 15-7 తేడాతో, ఉన్నతి 15-8, 15-5 తేడాతో అమెరికాకు చెందిన అలిస్ వాంగ్‌ను, రక్షిత సింగపూర్‌కు చెందిన ఆలియా జకారియాపై 11-15, 15-5, 15-8 తేడాతో గెలిచారు. బాలుర సింగిల్స్ విభాగంలో జ్ఞాన దత్తు మాత్రమే భారత్‌కు ఆశాకిరణంగా నిలిచాడు. అతడు 15వ సీడ్ సూర్యాక్ష్ రావత్‌ను 32 మందితో కూడిన ఆల్ ఇండియన్ రౌండ్‌లో 11-5, 15-6, 15-11 తేడాతో ఓడించాడు. అలాగే మిక్స్‌డ్ డబుల్స్‌లో భవ్య ఛత్రా-విశాఖ టోప్పో జోడీ కూడా తదుపరి రౌండ్‌కు చేరుకుంది. 14వ సీడ్ భారత ద్వయం డెన్మార్క్‌కు చెందిన అస్కే రోమర్-జాస్మిన్ విల్లిస్ జోడీల చివరి పోరాటాన్ని 15-13, 15-11తో ఓడించాల్సి వచ్చింది. తదుపరి రక్షిత జకారియా 2-12 ఆధిక్యాన్ని నిలిపింది. 18 ఏళ్ల ఆమె ఆ తర్వాత అంతరాన్ని తగ్గించగలిగింది. తనకు అనుకూలంగా ఉండటంతో రక్షిత ఆటను తన ఆధీనంలోకి తీసుకుని తదుపరి రెండు గేమ్‌లను చాలా సులభంగా గెలిచి 32 నిమిషాల్లో మ్యాచ్‌ను ముగించింది.



# ఆసిస్ పర్యటనకు టీమిండియాలో కొత్త ప్లేయర్లు

## తొలిసారి అంతర్జాతీయ అరంగేట్రం



**న్యూఢిల్లీ:** భారత్, వెస్టిండీస్ మధ్య టెస్ట్ సిరీస్ ముగిసింది. టీం ఇండియా ఇప్పుడు ఆస్ట్రేలియా పర్యటనకు బయలు దేరనుంది. రెండు జట్లు అక్టోబర్ 19 నుండి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆడతాయి. తర్వాత ఐదు టి20 అంతర్జాతీయ మ్యాచ్‌లు కూడా జరుగుతాయి. రెండు సిరీస్‌లకు భారత జట్టును ప్రకటించారు. ఈ పర్యటనలో అంతర్జాతీయ మ్యాచ్ ఆడని ఆరుగురు భారతీయ ఆటగాళ్లు తొలిసారి ఆస్ట్రేలియాలో అడుగుపెడుతున్నారు. వీరిలో తిలక్ వర్మ టీ20 క్రికెట్‌లో భారత జట్టుకు కీలక బ్యాట్స్‌మన్‌గా మారాడు. ఆసియా కప్ ఫైనల్‌లో భారత దేశం తరపున మ్యాచ్‌విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ ఫార్మాట్‌లో అతను రెండు సెంచరీలు కూడా చేశాడు. అయితే, ఇది అతని మొదటి ఆస్ట్రేలియా పర్యటన అవుతుంది. రింకు సింగ్ ఇంతకు ముందు ఆస్ట్రేలియాతో ఆడాడు, కానీ ఇది అతని మొదటి పర్యటన అవుతుంది. రింకు 2023లో టీమిండియాలో అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత జట్టు టెస్ట్ సిరీస్ ఆడటానికి ఆస్ట్రేలియాకు వెళ్లినా రింకు ఇంకా ఆ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయలేదు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్‌కు వరుణ్ చక్రవర్తి గట్టి పోటీ ఇస్తాడు. అతను కేవలం 24 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లోనే 40 వికెట్లు పడగొట్టాడు. ఆసియా వెలుపల, అతను దక్షిణాఫ్రికాలో మాత్రమే అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాడు. అక్కడ అతను నాలుగు టీ20లలో 12 వికెట్లు పడగొట్టాడు. అభిషేక్ శర్మ ప్రస్తుతం ప్రపంచ నంబర్ వన్ టీ20 బ్యాట్స్‌మన్ కాకుండా మొదటి బంతి నుంచే దాడి చేస్తాడు. బౌలర్లలో అతన్ని భయంకరమైన లక్ష్యంగా మారుస్తాడు. అయితే ఆస్ట్రేలియా పెద్ద మైదానాల్లో సిక్సర్లు కొట్టడం అభిషేక్‌కు సవాలుగా ఉంటుంది. అలాగే జితేష్ శర్మ భారత టీ20 జట్టులో బ్యాకప్ వికెట్ కీపర్‌గా పనిచేస్తున్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఐపీఎల్ విజయంలో జితేష్ కీలక పాత్ర పోషించాడు. అయితే, అతను జనవరి 2024 నుండి భారతదేశం తరపున టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లలో ఆడలేదు. శివం దూబే 2019 లో భారత జట్టులోకి అరంగేట్రం చేశాడు. అయినప్పటికీ, అతను ఇంకా ఆస్ట్రేలియాలో ఆడలేదు. 41 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో, దూబే 419 పరుగులు చేసి 18 వికెట్లు పడగొట్టాడు.

# ఆర్బీఐ ఆదేశించినా తీరుమారని చెక్కుల క్లియరెన్స్!




**న్యూఢిల్లీ, అక్టోబరు 15:** చెక్కులను ఒక్క రోజులోనే క్లియర్ చేసి ఖాతాదారులకు వేగవంతమైన సేవలు అందించాలన్న ఆర్‌బీఐ సదుద్దేశం బెడిసికొట్టింది. ఈ నెల 4వ తేదీ నుంచి అమల్లోకి తెచ్చిన కొత్త చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సీటీఎస్) సాంకేతిక సమస్యలతో విఫలమై, దేశవ్యాప్తంగా ఖాతాదారులకు తీవ్ర ఇబ్బందులు సృష్టిస్తోంది. రోజుల తరబడి చెక్కులు క్లియర్ కాకపోవడంతో ఏపీ, తెలంగాణ సహా దేశవ్యాప్తంగా వేల కోట్ల రూపాయల లావాదేవీలు స్తంభించిపోయాయి. గతంలో చెక్కు క్లియరెన్స్‌కు రెండు రోజులు పట్టేది. అయితే, సీటీఎస్ విధానంతో అదే రోజు క్లియరింగ్ పూర్తవుతుందని ఆర్బీఐ ప్రకటించడంతో అంతా హర్షం వ్యక్తం చేశారు. కానీ, ఆచరణలో పరిస్థితి తలకిందులైంది. చెక్కు జారీ చేసిన వారి ఖాతా నుంచి డబ్బు డెబిట్ అవుతున్నా, స్వీకరించాల్సిన వారి ఖాతాల్లో ఐదారు రోజులైనా జమ కావడం లేదని వినియోగదారులు లబోదిబోమంటున్నారు. దీనిపై బ్యాంకులను సంప్రదిస్తే, సాఫ్ట్‌వేర్ అప్‌డేషన్ జరుగుతోందంటూ ఎస్ఎంఎస్‌లు పంపి చేతులు దులుపుకుంటున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఈ గందరగోళానికి ప్రధాన కారణం బ్యాంకుల సాఫ్ట్‌వేర్‌కు, సీటీఎస్ వ్యవస్థకు మధ్య సరైన అనుసంధానం లేకపోవడమేనని తెలుస్తోంది. చెక్కులపై ఉన్న కొన్ని అంకెలు, కోడ్‌లను కొత్త సిస్టమ్ సరిగ్గా గుర్తించలేకపోతోంది. దీంతో సిబ్బంది వాటిని మళ్లీ మాన్యువల్‌గా పరిశీలించి ప్రాసెస్ చేయాల్సి వస్తుండటంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీనికి తోడు, ఈ కొత్త విధానంపై బ్యాంకు సిబ్బందికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వకపోవడం కూడా సమస్యను మరింత జఠిలం చేసింది. ఈ ఇబ్బందులతో విసిగిపోయిన వ్యాపార సంస్థలు చెక్కులను నిరాకరించి, నెఫ్ట్ లేదా ఆర్‌టీజీఎస్ ద్వారా చెల్లింపులు చేయాలని ఖాతాదారులను కోరుతున్నాయి. మొత్తం మీద, వేగవంతమైన సేవలే లక్ష్యంగా ప్రవేశపెట్టిన సీటీఎస్ ప్రస్తుతం ఖాతాదారులకు చుక్కలు చూపిస్తూ, బ్యాంకింగ్ వ్యవస్థకు పెను సవాలుగా మారింది. కొన్ని బ్యాంకుల్లో అయితే చెక్కుల క్లియరెన్స్ పక్షం రోజులు దాటినా కావడంలేదు.

## రెండురోజుల నష్టాలనుంచి లాభాల్లోకి సెన్సెక్స్ నిఫ్టీ

**ముంబయి, అక్టోబరు 15:** రెండురోజుల నష్టాలనుంచి స్టాక్ మార్కెట్లు లాభాల్లోకి మారాయి. గ్లోబల్ సెంటిమెంట్ బలపడటం, దేశీయంగా ద్రవ్యోల్బణం దిగిరిఆవడం వంటి సెన్సెక్స్,నిఫ్టీలకు మద్దతునిచ్చాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 575.45 పాయింట్లు పెరిగి 82,605.43 వద్దముగిస్తే నిఫ్టీ 50 సూచీ 178.05 పాయింట్లుపెరిగి 25,323.55 వదనద స్థిరపడింది. గడచిన రెండు సెషన్లలో సెన్సెక్స్ 0.57శాతం, నిఫ్టీ 0.55శాతం క్షీణించిన సంగతి తెలిసిందే. ఆర్థికరంగ షేర్లు భారీగాపెరిగాయి. బజాజ్‌ఫైనాన్స్ 4.03శాతం, బజాజ్ ఫిన్‌సెర్వ్ 3.18శాతం, ఎల్అండ్‌టి 2.23శాతం వంటివినిఫ్టీలో పెరిగాయి. మార్కెట్‌పరంగా బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 1.07శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచీ కూడా 0.78శాతంపెరిగినట్లు స్పష్టం అవుతోంది.








# వడ్డీరేట్లు సవరించిన ఎస్‌బిఐ

**ముంబయి, అక్టోబరు 15:** దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్‌భారతీయ స్టేట్ బ్యాంక్ అక్టోబర్ నెలకు సంబంధించి కీలక రుణ రేట్లను ప్రకటించింది. ఇది అంతకుముందుతో పోలిస్తే ఏం మారలేదు. ఇక్కడ రెపో లింక్డ్ లెండింగ్ రేట్లకు సంబంధించి.. మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ బేస్డ్ లెండింగ్ రేట్లు ఎంటే వ్యయాధారిత రుణవడ్డీరేటు, ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ లింక్డ్ రేట్లను మార్చలేదు. స్థిరంగానే ఉంచుతున్నట్లు వెల్లడించింది. ఈ వడ్డీ రేట్లు ఇప్పుడు అక్టోబర్ 15 నుంచే అమల్లోకి వస్తున్నట్లు బ్యాంక్ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఆర్బీఐ ఇటీవల కీలక రెపో రేట్లను యథాతథంగానే ఉంచిన సంగతి తెలిసిందే. దీంతో బ్యాంకులు కూడా రుణ రేట్లను పెద్దగా మార్చట్లేదు. ఎస్బీఐ రుణ ఆధారిత వడ్డీ రేట్లు ఎంసీఎల్ఆర్ 7.90 శాతం నుంచి 8.85 శాతంగా ఉన్నాయి. ఓవర్‌నైట్, ఒక నెల ఎంసీఎల్ఆర్ 7.9 శాతంగా ఉంది. 3 నెలల ఎంసీఎల్ఆర్ 8.30 శాతంగా ఉంది. 6 నెలల ఎంసీఎల్ఆర్ 8.65 శాతంగా ఉంది. ఇక బ్యాంక్ ఏడాది ఎంసీఎల్ఆర్ 8.75శాతంగా ఉంది. చాలావరకు కన్జ్యూమర్‌లోన్స్ ఈ ఏడాది ఎంసీఎల్ఆర్‌తోనే లింక్ అయి ఉంటాయి. రెండేళ్ల ఎంసీఎల్ఆర్ 8.8 శాతంగా ఉండగా.. మూడేళ్ల ఎంసీఎల్ఆర్ 8.85 శాతంగా ఉంది. ఆర్బీఐ తన ఎంపిసి 3 సమీక్షల్లో కలిపి ఏకంగా 100 బేసిస్ పాయింట్లు వడ్డీ రేట్లు తగ్గించింది. దీంతో 6.50 శాతం నుంచి 5.5 శాతానికి చేరింది. ఇప్పటికీ కొన్ని బ్యాంకులు, ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు వడ్డీ రేట్లను తగ్గిస్తున్నా యి. ఎంసీఎల్ఆర్ అంటే వేర్వేరు ఫ్లోటింగ్ రేట్ లోన్లపై వడ్డీ రేట్లను నిర్ణయించేందుకు ఉద్దేశించింది.ముఖ్యంగా పర్సనల్‌లోన్, హోంలోన్, వెహికిల్‌లోన్స్ వడ్డీరేట్లను ఇదే నిర్ణయిం చింది. అన్ని బ్యాంకులు ఒకే విధానాన్ని పాటించాలన్న ఉద్దేశంతో ఆర్బీఐ.. ఎంసీఎల్ఆర్ విధానం తీసుకొచ్చింది. ఇక్కడ ఎంసీఎల్ఆర్ అంటే బ్యాంకులు లోన్లపై వసూలు చేసే కనీస వడ్డీరేటు అన్నమాట. ఇంతకంటే తక్కువ వడ్డీకి లోన్లు ఇవ్వకూడదు. ఎస్బీఐ హోం లోన్ వడ్డీ రేట్లు 7.50% ాతం నుంచి 8.70 శాతంగా ఉన్నాయి. టాప్ అప్ హోం లోన్ వడ్డీ రేట్లు 8 10.75 శాతంగా ఉన్నాయి. ఇవిఆగస్ట్1 నుంచే అమల్లో ఉన్నాయి.హోంలోన్ ప్రాసెసింగ్ ఫీజు లోన్ మొత్తంలో 0.35%గా ఉంది.కనీసం రూ.3వేలు గరిష్టంగా 12వేలు ప్లస్‌జీఎస్టీగా ఉంది.

# హెచ్‌ఆర్ విభాగంలో అమెజాన్ ఉద్వాసనకు రెడీ!

## ఎఐ వినియోగంపై భారీ పెట్టుబడులే కారణం




**ముంబయి, అక్టోబరు 15:** ప్రముఖ ఈకామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమవుతున్నది. ఈసారి సంస్థలోని మానవ వనరుల (హెచ్‌ఆర్) విభాగంలో దాదాపు 15 శాతం మంది ఉద్యోగులపై వేటు వేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. కృత్రిమ మేధ (ఏఐ) టెక్నాలజీపై భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో, ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. అమెజాన్‌లో హెచ్‌ఆర్ విభాగాన్ని పీపుల్ ఎక్స్‌పీరియన్స్ టెక్నాలజీ గ్రూప్‌గా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఈ విభాగంలో 10,000 మందికి పైగా పనిచేస్తున్నారు. తాజా తొలగింపుల ప్రభావం ప్రధానంగా వీరిపైనే ఉండనుంది. హెచ్‌ఆర్‌తో పాటు ఇతర వినియోగదారుల వ్యాపార విభాగాల్లోనూ ఉద్యోగాల కోత ఉండే అవకాశం ఉందని సంస్థ అంతర్గత వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ వార్తలపై స్పందించేందుకు అమెజాన్ ప్రతినిధి కెల్లీ నాంటెల్ నిరాకరించారు. కంపెనీ కార్యకలాపాల్లో ఏఐ వాడకాన్ని పెంచేందుకు అమెజాన్ భారీగా సన్నాహాలు చేస్తోంది. ఏఐ ఆధారిత డేటా సెంటర్లు, క్లౌడ్ కంప్యూటింగ్ సౌకర్యాల కోసం 2025లో 100 బిలియన్ డాలర్లకు పైగా ఖర్చు చేయనున్నట్లు ప్రకటించింది. ఈ పెట్టుబడులకు అనుగుణంగా ఉద్యోగుల ఖర్చులను తగ్గించుకొని, సామర్థ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా ఈ లేఆఫ్స్‌కు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. సీఈవో ఆండీ జెస్సీ నేతృత్వంలో 2022 చివరి నుంచి ఇప్పటివరకు కార్పొరేట్ కార్యాలయాల్లో సుమారు 27,000 మంది ఉద్యోగులను అమెజాన్ తొలగించింది. మెటా, గూగుల్ వంటి ఇతర టెక్ దిగ్గజాలు కూడా ఇదే బాటలో నడిచిన విషయం తెలిసిందే. గత జూన్‌లో ఉద్యోగులకు పంపిన ఒక మెమోలో సీఈవో ఆండీ జెస్సీ ఏఐ ప్రాధాన్యతను నొక్కిచెప్పారు. ఏఐని అందిపుచ్చుకుని, దాని సామర్థ్యాలను మెరుగుపరచడంలో సహాయపడే వారు కంపెనీని పునర్నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ఏఐ వాడకం పెరిగేకొద్దీ మా కార్పొరేట్ ఉద్యోగుల సంఖ్య తగ్గుతుందని భావిస్తున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా, రానున్న పండుగల సీజన్ కోసం అమెజాన్ సుమారు 2,50,000 మంది తాత్కాలిక సిబ్బందిని నియమించుకోనుంది. ఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, సీజనల్ పద్ధతుల్లో ఈ నియామకాలు చేపట్టనుంది. వీరికి గంటకు సగటున 19 డాలర్లు చెల్లించనున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



# విశాఖపట్నం- దేశానికి ఏఐ రాజధానిగా కొత్త అధ్యాయం

## విశాఖ పార్లమెంటు సభ్యులు శ్రీభరత్

విశాఖపట్నం, అక్టోబరు 15, ప్రభాతవార్త

విశాఖపట్నం భారతదేశానికి ఏఐ (ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్) రాజధానిగా మారే దిశగా ముందడుగు వేసిందని, ఇది నగరానికి గర్వకారణమని విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్ పేర్కొన్నారు. గూగుల్ సంస్థతో కుదిరిన 15 బిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడి ఒప్పందం, విశాఖలో ఆధునిక స్థాయి ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు మార్గం సుగమం చేసిందని ఆయన తెలిపారు. ఇది కేవలం పెట్టుబడి మాత్రమే కాదు, విశాఖలో ఉన్న అపార సామర్థ్యానికి, రాష్ట్ర నాయకత్వం చూపిన దూరదృష్టికి నిదర్శనమని చెప్పారు. "మన నగర అభివృద్ధి పయనంలో ఇది ఒక చారిత్రాత్మక మైలురాయి. విశాఖను గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌పై నిలబెట్టినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా, తన దూరదృష్టి నాయకత్వంతో మార్గదర్శనం చేసిన సీఎం నారా 10వ పేజీలో

### రహదారుల పనుల ప్రగతిని సమీక్షించిన

# వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

బృహత్తర ప్రణాళిక రహదారుల పనుల ప్రగతిని అధికారులు, గుత్తేదారులతో చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ బుధవారం వీఎంఆర్డీఏ కార్యాలయంలో సమీక్షించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ భోగాపురం విమానాశ్రయాన్ని అనుసంధానించే రహదారులపై ప్రత్యేక దృష్టి సారించినందున ఎట్టి పరిస్థితుల్లో నిర్దేశించిన కాలపరిమితిలోగా పనులను పూర్తి చేసి.. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అందుబాటులోకి తీసుకుని రావాలని చెప్పారు. అదేవిధంగా 10వ పేజీలో




### గూగుల్‌తో మెరిసిపోతున్న

# విశాఖ మహా నగరం




# ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో పార్టనర్ షిప్ సమ్మిట్

## ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



విశాఖపట్టణం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

వచ్చే నెల 14, 15 తేదీలలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే పార్టనర్ షిప్ సమ్మిట్ ఏర్పాట్లను బుధవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, తీసుకోవలసిన చర్యలు, చేపట్ట వలసిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అదేవిధంగా కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చే మార్గాలను, డెలిగేట్స్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొనేందుకు వచ్చే వారికి చేపట్ట వలసిన ఏర్పాట్లను, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లపై అధికారులతో చర్చించి పలు సూచనలు జారీ 10వ పేజీలో

# విద్యుత్ రంగంలో ఆవిష్కరణలకు హ్యాకథాన్

## ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి



విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) స్థాపించిన సెంటర్ అఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (సీఈఈటీ), ఆంధ్ర ప్రదేశ్, క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యుత్ రంగంలో సాంకేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు " హ్యాకఏపీ హ్యాకథాన్" నిర్వహించనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ రంగానికి సంబంధించిన వాస్తవ సమస్యలకు వినూత్న సాంకేతిక పరిష్కారాలు అందించగల స్టార్టప్ సంస్థలు ఈ హ్యాకథాన్‌లో పాల్గొనవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఎదురవుతున్న సవాళ్లకు స్మార్ట్, 10వ పేజీలో

### విశాఖ నగర పరిశుభ్రతకు

# షీ టీమ్స్ నిరంతర నిఘా

## నగర పరిశుభ్రత, సుందరీకరణ, అభివృద్ధే ప్రాధాన్యంగా జీవీఎంసీ ప్రత్యేక కార్యాచరణ -బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారవేస్తే కఠిన చర్యలు, జరిమానాలు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

విశాఖ నగర పరిశుభ్రత, సుందరీకరణ, అభివృద్ధే ప్రాధాన్యంగా మహా విశాఖ నగరపాలక సంస్థ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారవేసే వారిని గుర్తించేందుకు నగరంలో "షి" టీమ్స్ (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్సెమెంట్ టీమ్స్) నిరంతర నిఘాతో పనిచేస్తున్నాయని, పరిసర పరిశుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలు సహకరించాలని జీవీఎంసీ 10వ పేజీలో

# ధాన్యం సేకరణకు 63 కేంద్రాలు ఏర్పాటు

## బాణాసంచా తయారీ కేంద్రాలలో భద్రతాప్రమాణాలు తనిఖీచేయాలి : జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి



అనకాపల్లి, అక్టోబరు 15, ప్రభాతవార్త

ఖరీఫ్ సీజనుకు సంబంధించి వరిపంటకు ఇ పంట వివరాలు నమోదు ప్రక్రియ అక్టోబరు 25 నాటికి పూర్తిచేయాలని జాయింటు కలెక్టరు ఎం.జాహ్నవి అదికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరం నుండి రెవిన్యూ, వ్యవసాయ, నీటిపారుదల, సివిల్ సప్లయి మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఇ-పంట నమోదు, ధాన్యం సేకరణ, పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, 10వ పేజీలో

# బాణాసంచా తయారీ కేంద్రాలపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు



ఇద్దరు అరెస్ట్..
బాణసంచా సామాగ్రి, ముడి సరుకు స్వాధీనం -
నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే -
విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి

10లో

# శాంతిభద్రతల కోసం బందోబస్తు ఏర్పాటు చేశాం: జిల్లా ఎస్పీ



10లో

### సూపర్ జీఎస్టీ 2.0 పై అవగాహనకు శ్రీకారం చుట్టిన



# నూక్కడ్ నాటక్

## ఏకలవ్య విద్యార్థుల స్ఫూర్తిని కొనియాడిన జిల్లా కలెక్టర్



# నక్కపల్లి సిఐగా జూరెడ్డి మురళి



(నక్కపల్లి, ప్రభాతవార్త)

నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా వీఆర్లో ఉన్న జూరెడ్డి మురళిని నియమించారు. ఈ మేరకు మురళి బుధవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇంతవరకు విధుల్లో ఉన్న కే. కుమార్ స్వామి విఆర్ కు పంపించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ మురళిని ఎస్సై సన్నీ బాబు ఆధ్వర్యంలో స్టేషన్ సిబ్బంది స్వాగతం పలికారు. సిఐ మురళి మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాను కలిశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు.

# బాహాటంగా దారి దోపిడీ

## సీనరేజ్ పేరుతో అనధికార వసూళ్లు? -చెక్ పోస్ట్‌లు పెట్టి హల్ చల్ -కధ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం మైనింగ్ అధికారులు




10లో

# విశాఖలో మహిళ దారుణ హత్య..!

## నడి రోడ్డుపై కత్తితో పీక కోసి పరారైన నిందితుడు -వివాహేతర సంబంధమే కారణం..? -దర్యాప్తు చేస్తున్న ఫోర్త్ టౌన్ పోలీసులు

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో రోజు రోజుకు భయానక ఘటనలు పెరిగిపోతున్నాయి.. ప్రశాంత విశాఖలో ఏ క్షణం ఏం జరుగుతుందో.. ఎవరి చేతులో ఎవరు హతమౌతారో ఎవరూ కూడా ఊహించలేని పరిస్థితులు ఎదురౌతున్నాయి.. విశాఖలో రోజుకు ఏదో చోట హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతలు, కిడ్నాపులు జరుగుతూనే ఉంటున్నాయి. తాజాగా ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళను అతి కిరాతంగా నడిరోడ్డులో హత్య చేసిన ఘటన చోటు చేసుకొంది. పోలీసుల సమాచారం మేరకు శ్రావణ సంధ్య అలియాస్ సోనీ(30)



## ధాన్యం సేకరణకు 63 కేంద్రాలు ఏర్పాటు

9వ పేజీ తరువాయి ..

ఐవిఆర్ఎస్, నీటితీరువా, ఓటరు మ్యాపింగు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు సప్నిల్ దినకర్ పుండ్కర్ అక్టోబరు 25 నాటికి ఖరీఫ్ వరి పంటకు సంబంధించిన ఇ-పంట నమోదు నూరు శాతం పూర్తిచేయాలని తెలిపారు. ధాన్యం సేకరణ జిల్లాలో 63 సేకరణ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని, అవసరమైతే మరిన్ని కేంద్రాలను ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని జాయింటు కలెక్టరు తెలిపారు. జిల్లాకు నిర్దేశించిన లక్ష్యం 35వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణకు అవసరమైన ఎనిమిది లక్షల వరకు గోనేసంచులు అవసరమౌతాయని, అందులో నాలుగు లక్షల గోనేసంచులు బియ్యం మిల్లులు యజమాన్యాలు సరఫరా చేస్తాయన్నారు. ధాన్యం తీసుకువచ్చే రైతుల రవాణా, గోనె సంచులు సమకూర్చుకుంటే సదరు ఖర్చులు నేరుగా వారికే చెల్లించడం జరుగుతుందని తెలి పారు. ధాన్యం సేకరణకు సంబంధించి మండల, గ్రామస్థాయి కమిటీల నియామకం చేయాలన్నారు. తేమ శాతం మిషన్లు సేకరణకేంద్రాలు, మిల్లులలో ఒకే కంపెనీవి వినియోగించాలని, మిల్లుల వద్ద లోడింగు గంట లోగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని తెలియజేసారు. ధాన్యం సేకరణ ప్రక్రియ మొత్తం డిజిటల్ రికార్డు అవు తుందని, గత సంవత్సరం అందించిన టార్పాలిన్లు, అందుబాటులో గల టార్పాలిన్ల వివరాలు అందజే యాలని అధికారులకు తెలిపారు. రెవిన్యూ శాఖకు సంబంధించిన సేవలను నిర్దేశించిన గడువులోపల అందించాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అవసరమైన ఇంటి స్థలాలను ప్రస్తుతం గల లేఅవుట్లలో ఖాళీలలో భర్తీచేయాలని, అదనంగా భూమి అవసరమైతే అందుబాటులో గల నివాసానికి అనుకూలమైన ప్రభుత్వభూమిని గుర్తించి సేకరించాలని తెలిపారు. అభ్యంతరంలేని ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకున్నవారికి రెగ్యులరైజేషను చేయుటకు సమగ్రవివరాలతో ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను డివిజను, మండల, మండల స్థాయిలో సి.సి.ఎల్.ఎ. నిర్దేశించిన ప్రోఫార్మా ప్రకారం రిజిస్టరు చేయాలన్నారు. తిరస్కరించే అర్జీలకు అందుకు గల కారణాన్ని అర్జీదారునికి అందజేయాల న్నారు. ప్రభుత్వ భూముల సర్వే చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలను గుర్తించినట్లయిన ఆక్రమణదారులకు నోటీసులు అందజేయాలన్నారు. నీటితీరువా వసూలు పెంచాలని, నిర్దేశించిన మొత్తాలను వసూలు చేయాలని. వార్తాపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై తీసుకున్న చర్యలపై నివేదికలు అందించాల్సిందిగా అధికారులను జాయింటు కలెక్టరు ఆదేశించారు. దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా క్రయవిక్రయాలు పెరుగుతాయని, కావున తయారీ కేంద్రాలలో తనిఖీలు నిర్వహించాలని, భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రతలోపాలు గుర్తిస్తే నోటీసులు జారీచేయాలన్నారు. ఓటరు లిస్టులకు సంబంధించి ఓటరు వెరిఫికేషను పూర్తి చేసిన పిదప, ప్రతి ఓటరు మ్యాపింగు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి పి. సత్యనారాయణరావు, జిల్లా వ్యవసాయ అధికారి బి. మోహనరావు, సివిల్ సప్లయి జిల్లామేనేజరు పి.జయంతి, కలెక్టరు కార్యాలయ సూపరింటెండెంట్లు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల కోసం బందోబస్తు ఏర్పాటు చేశాం..

(నక్కపల్లి -ప్రభాతవార్త)

రాజయ్యపేట గ్రామంలో శాంతియుతంగా నిరసన చేసుకోవడానికి మత్స్యకారులకు అనుమతులిచ్చామని, కానీ ఇటీవల శాంతిభద్రతలకు విఘాతం కలిగేలా కొందరు ప్రేరేపించడంతో నేషనల్ హైవేను నాలుగుగంటలు పాటు బ్లాక్ చేయడం చట్ట విరుద్ధమని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా చెప్పారు. బల్క్ డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం నేప ధ్యంలో నక్కపల్లి నుంచి రాజయ్యపేట వరకూ భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకూ ఎస్పీ తుహిన్ సిన్హా బందోబస్తు ఏర్పాట్లు తనిఖీ చేశారు. ఉపమాక హైవే జంక్షన్, ఉపమాక గ్రామంలో నూ, రాజయ్యపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పొడవునా బందోబస్తుకు నియమితులైన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ తుహిన్ సిన్హా చాలా స్పష్టమైన ఆదేశాలిచ్చారు. సెక్షన్ 30 అమలులో వున్నందున ఆందోళనలు, ర్యాలీలు, రహదారులను బ్లాక్ చేయడం కుదరదని అటువంటి చర్యలను గట్టిగా అడ్డుకోవాలని ఆదేశించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. జాతీయ రహదారిని నాలుగు గంటల పాటు బ్లాక్ చేయడం వల్ల అనేక ప్రాంతాల్లో అంబులెన్సో ప్రయాణించేవారు, పిల్లలు, వృద్ధులు, రోగులు ఇబ్బందులు పడ్డారని, ఇది చట్టవిరుద్ధమని చెప్పారు. నాలుగు గంటల పాటు హైవే దిగ్బంధంపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని చెప్పారు. బయట వ్యక్తులు అనుమతుల్లేకుండా రాజయ్యపేటలో జరిగే ధర్నాలో పాల్గొనకూడదని చెప్పారు. శాంతిభద్రతలకు విఘాతం కల్గించకూ డదని, శాంతిభద్రతల పరిక్షణే తమ ప్రధమ కర్తవ్యమన్నారు. ఆయనతోపాటు అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్, డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్ ఉన్నారు.

## విశాఖపట్నం- దేశానికి ఏఐ రాజధానిగా కొత్త అధ్యాయం

9వ పేజీ తరువాయి ..

చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు" అని ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'వికసిత్ భారత్' దృష్టికోణానికి అనుగుణంగా ఉందని ఆయన అన్నారు. గూగుల్ ఏఐ హబ్ భారతదేశం డిజిటల్ రూపాంతరాన్ని వేగవంతం చేయడమే కాకుండా, మన దేశాన్ని ప్రపంచ టెక్నాలజీ రంగంలో శక్తివంతమైన స్థితికి తీసుకెళ్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## విద్యుత్ రంగంలో ఆవిష్కరణలకు హ్యాకథాన్

9వ పేజీ తరువాయి ..

డేటా ఆధారిత, ఆధునిక సాంకేతిక పరిష్కారాలను కనుగొనడం ఈ హ్యాకథాన్ ప్రధాన లక్ష్యమని వివరించారు. హ్యాకథాన్‌లో ఎంపికైన స్టార్టప్‌లు తమ పరిష్కారాలను రాష్ట్ర విద్యుత్ రంగ ప్రముఖుల సమక్షంలో ప్రదర్శించే అవకాశం పొందడంతోపాటు, విజేతలకు పైలట్ ప్రాజెక్టులు మరియు మూడు డిస్కామ్‌లలో పూర్తి స్థాయి ప్రాజెక్టులను అమలు చేసుకునే అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

### హ్యాకథాన్‌లో పరిష్కరించాల్సిన ప్రధాన సమస్యలు ప్రాబ్లెమ్ స్టేటమెంట్స్

**ప్రమాదాలను ముందస్తుగా గుర్తించే (ప్రిడిక్టివ్ మెయింటెనెన్స్) వ్యవస్థ**

డ్రోన్ ఆధారిత ఇన్‌స్పెక్షన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విశ్లేషణల ద్వారా విద్యుత్ మౌలిక సదుపాయాల స్థితిని అంచనా వేసి, సమయపాలిత మరమ్మతులకు బదులుగా పరిస్థితి ఆధారిత సంరక్షణ విధానాన్ని ప్రవేశపెట్టడం.

**స్మార్ట్ మీటర్ డేటా విశ్లేషణ ద్వారా ఆదాయ సంరక్షణ**

ప్రతి 15 నిమిషాలకు నమోదయ్యే స్మార్ట్ మీటర్ డేటాను విశ్లేషించి విద్యుత్ చౌర్యం, బిల్లింగ్ లోపాలు, రివెన్యూ లీకేజీలను గుర్తించేందుకు అనలిటిక్స్ పరిష్కారాల అభివృద్ధి.

**ట్రాన్స్‌ఫార్మర్ ఫెయిల్యూర్ ప్రిడిక్షన్**

స్మార్ట్ మీటర్, అవుటేజ్ డేటాను విశ్లేషించి ట్రాన్స్‌ఫార్మర్ పనితీరు, లోడింగ్, ఫాల్ట్ ప్యాటర్న్‌ల ఆధారంగా విఫలమయ్యే అవకాశాలను ముందుగానే గుర్తించడం.

**హైటెన్షన్ లైన్లలో ఇన్సులేటర్ వైఫల్యాల గుర్తింపు**

థర్మల్, ఆప్టికల్, అల్ట్రావయొలెట్ లేదా అకౌస్టిక్ సెన్సింగ్ పద్ధతుల ద్వారా పగటి, రాత్రి సమయాల్లోనూ ఇన్సులేటర్ లోపాలను సురక్షితంగా గుర్తించే సాంకేతిక పరిష్కారాల అభివృద్ధి. విద్యుత్ రంగం, ఇంధన పరివర్తనలో శిక్షణ, పరిశోధన, సాంకేతిక మార్పులను ముందుకు తీసుకువెళ్లేందుకు ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా స్థాపించిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (సీఈఈటీ).. స్టార్టప్‌లకు సహకార వేదికగా వ్యవహరిస్తోందని సీఎండీ తెలిపారు. సుస్థిర సాంకేతిక అభివృద్ధికి మద్దతు ఇస్తున్న అంతర్జాతీయ సంస్థ క్లైమేట్ కలెక్టివ్ ఫౌండేషన్ కూడా భాగస్వామ్య సంస్థగా ఈ కార్యక్రమంలో పాల్గొంటుందని తెలిపారు. విశాఖపట్నంలో జరగనున్న ఈ హ్యాకథాన్‌ను ఏపీఈపీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్ మూడు డిస్కామ్‌లు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. మరిన్ని వివరాల కోసం, రిజిస్ట్రేషన్ కోసం https://electronvibe.com/hackap-hackathon/ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు. ఈ నెల 22వ తేదీ రాత్రి 12 గంటల వరకు రిజిస్ట్రేషన్లు కొనసాగుతాయని, రాష్ట్రంలోని స్టార్టప్ సంస్థలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీఎండీ పృథ్వీతేజ్ పిలుపునిచ్చారు.

## బాణాసంచా తయారీ కేంద్రాలపై టాస్క్ ఫోర్స్ మెరుపు దాడులు

( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

దీపావళి పండుగ సందర్భంగా బాణా సంచా నిల్వలు దుకాణాల ఏర్పాటు అమ్మకాలలో నిబంధనలను అతిక్రమిస్తున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు.. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు విశాఖ నగర వ్యాప్తంగా బాణాసంచా తయారీ కేంద్రాలపై సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. దీంతో రంగంలోకి దిగిన సిటిఎఫ్ బృందాలు విశాఖలోని పలు చోట్ల అనాదికా రికంగా నడుస్తున్న మందుగుండు తయారీ కేంద్రాలపై మెరుపు దాడులు చేసారు..టాస్క్ ఫోర్స్ సిఐలు భాస్కరరావు ,అప్పలనాయుడు ల నేతృత్వంలో ఎస్సై భరత్ తమ సిబ్బందితో కలిసి బుధవారం ఉదయం 11 గంటల నుండి న్యూ పోర్టు, గాజువాక పోలీసు స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహిం చారు. ఈ మేరకు న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్తదిప్పపాలెం ఆర్చెచ్ కాలనీలోనీ మందు గుండు తయారీ కేంద్రంపై దాడులు నిర్వహించారు.. వడ్డ అప్పలరాజును అదుపులోనికి తీసుకొనీ రూ.40 వేలు విలువచేసే సరుకున స్వాధీనం చేసుకున్నారు. అలాగే గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలోని హై స్కూల్ రోడ్డు ఏరియాలో దాడులు నిర్వహించి బొద్దు గాంధీ అనే వ్యక్తిని అదుపులోనికి తీసుకొన్నారు.. అతని నుండి లక్ష రూపాయలు విలువచేసే బాణాసంచా సరుకును స్వాధీనం చేస్తున్నారు. అనంతరం వారిని సంభందిత పోలీస్ స్టేషన్ లకు అప్పగించారు. బాణసంచా సామాగ్రి అమ్ముతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసారు.

**నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలే ..**

బాణ సంచా నిల్వలు, దుకాణాల ఏర్పాటు, అమ్మకాలలో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయనీ ఈ సందర్భంగా సీపీ శంఖబ్రత బాగ్చి హెచ్చరించారు. నగరంలోని అన్ని పోలీసు స్టేషన్లు పరిధిలో ముమ్మర తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు . ఎక్కడైనా అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నారనే సమాచారం ఉంటే నేరుగా డయల్ -100/112 కు గాని, సీపీ ఫోన్ నెంబర్ 7995095799 గాని లేదా దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్ కి సమాచారం అందించాలని విజ్ఞప్తి చేసారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచి ,అనధికారిక బాణాసంచా నిల్వ చేస్తున్నవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు .

## సూపర్ జీఎస్టీ 2.0 పై అవగాహనకు శ్రీకారం చుట్టిన

చింతూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ బుధవారం చింతూరు పర్యటనకు వచ్చారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి జిఎస్టి 2.0 కు శ్రీకారం చుట్టింది. దానివల్ల బడుగు, బలహీన, పేద వర్గాలకు ఏరకంగా ఉపయోగపడుతుంది. అనే అంశంపై అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చింతూరు ఏకలవ్య పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు నూక్కడ్ నాటకాన్ని ప్రదర్శించి ప్రజలకు జీఎస్టీ తగ్గడం వల్ల కలిగిన ఉపయోగాలను కళ్ళకు కట్టినట్టు వివరించారు. గ్రామాలు,పట్టణాల్లో జి ఎస్ టీ తగ్గినా ఇంకా వ్యాపారులు రేట్లు తగ్గించకుండా ఏల అమ్మకాలు జరుపుతారు, సామాన్యులు ఎలా మోసపుతున్నారు, ఎలా రేట్లు తగ్గినట్టు తెలుసుకోవాలి అనే అంశాన్ని క్లుప్తంగా వివరించారు. విద్యార్థుల నాటకాన్ని వీక్షించిన కలెక్టర్ దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మంత్ర ముగ్దులు అయ్యారు. ఏకలవ్య పాఠశాల నిర్వాహకులకు విద్యార్థి విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం వల్ల వ్యవసాయ పనిముట్ల తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యం వాడే కిరణ వంటి వస్తువులపై జేసీ తగ్గడంలో రేట్లు తగ్గాయని ప్రజలు వాటిని అవగాహన చేసుకుని మోసపోకుండా లాభపడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయడానికి కృషి చేసిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్, మండల స్థాయి అధికారులు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ప్రిన్సిపాల్ ధలీప్ సింగ్, బాల శ్రీదేవి,అల్లం చాందిని, శైలు రాజ్ కిషోర్, చింతూరు ఎంపీడీవో శ్రీనివాస్ దొర పంచాయతీ కార్యదర్శి జగన్, వివిధ శాఖల అధికారులు అన్న అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బాహాటంగా దారి దోపిడీ

అనకాపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

అనకాపల్లిలో మైనింగ్ పేరిట అనధికార వసూళ్లు బాహాటంగా జరుగుతున్నాయి. కాదు...కాదు అధికారిక వసూళ్లు అని కాంట్రాక్టర్ చెబుతుంటే, వారికి మైనింగ్ అధికారులు వత్తాసు పలుకుతున్నారు. వివరాల్లోకి వెళితే...జిల్లాలో నల్లరాయి క్వారీల వద్ద సీనరేజ్ ఫీజు వసూళ్ల ముసుగులో అక్రమ దందాకు పాల్పడుతున్నారు. క్వారీలు, స్టోన్ క్రషర్ల యజమానులు వే బిల్లులు జారీ చేసినా, చేయకపోయినా చెక్ పోస్టుల వద్ద ముక్కు పిండి మరీ డబ్బులు వసూలు చేస్తున్నారు. జిల్లాలో గనుల శాఖ అనుమతులు పొందిన గ్రానైట్, రోడ్డు మెటల్, బిల్డింగ్ స్టోన్, గ్రావెల్ క్వారీలు సుమారు వంద వరకూ ఉన్నాయి. ఇవి కాకుండా అనధికారికంగా మరో వంద వరకు నల్లరాయి క్వారీలు నడుస్తున్నాయి. అనధికార క్వారీల నుంచి ప్రభుత్వానికి సీనరేజ్ రూపంలో ఒక్క రూపాయి కూడా ఆదాయం రావడం లేదు. మరోవైపు అధికార క్వారీల్లో సైతం అనుమతులకు మించి తవ్వకాలు జరుపుతున్నారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం. అక్రమ మైనింగ్, రవాణాకు చెక్ పెట్టేందుకు సీనరేజ్ వసూళ్లును ప్రైవేటీకరణ చేసింది. ఆన్‌లైన్ ద్వారా టెండర్లను ఆహ్వానించి, అందరికన్నా ఎక్కువ కోట్ చేసిన కంపెనీకి టెండర్ ఖరారుచేసింది. సదరు సంస్థ ఈ నెల ఎనిమిదో తేదీ నుంచి నిర్దేశించిన ప్రదేశాల్లో చెక్ గేట్లను ఏర్పాటు చేసి సీనరేజ్ వసూలు చేస్తున్నది. అయితే చెక్ పోస్ట్ ల వద్ద నియమితులైన సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు క్వారీ, క్రషర్ల యాజమాన్యాల నుంచి వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం గ్రానైల్, నల్లరాయి, మెటల్, గ్రావెల్, క్రషర్ బుగ్గిని రవాణా చేసే వాహనాలకు వే బిల్లు లేకపోతే అటువంటి వాహనాల నుంచి సీనరేజ్ వసూలు చేయాలి. ఈ చెల్లింపులు కూడా ఆన్ లైన్ ద్వారా జరగాలి. ఆ విధంగా ఎందుకు చేయడం లేదు ? వే బిల్లు వున్నా, లేకపోయినా నగదు రూపంలో డబ్బులు ఎందుకు తీసుకుంటున్నారు ? కాంట్రాక్టు పొందిన సంస్థ ముద్రించిన బిల్లులు కాకుండా చిన్న కాగితంపై రబ్బర్ స్టాంపు వేసి, దానిపై పెన్నుతో వాహనం నంబరు, తేదీ, సమయం, వసూలు చేసిన డబ్బులు, చెక్ పాయింట్ పేరు రాసి డ్రైవర్ల చేతిలో పెడుతున్నారు. ఇది ఏ రకమైన దందా ? వీటిపై కాంట్రాక్టు పొందిన సంస్థ పేరుగానీ, చిరునామా గానీ ఎందుకు లేవు ? కాంట్రాక్టు సంస్థే అక్రమ వసూళ్లను ఎందుకు చేపట్టింది ? కాంట్రాక్టు సంస్థకు తెలియకుండా సిబ్బందే అక్రమ వసూళ్లకు పాల్పడే అవకాశం లేదు. ఎందుకంటే ప్రైవేటు సంస్థలు అంతా పక్కాగా కార్యకలాపాలు చేస్తుంది ? దీని వెనుక ఉన్న సూత్రదారులు ఎవరు ?

**అంతా గనుల శాఖ మహత్యమేనా ...**

నిబంధనల ప్రకారం సీనరేజ్ సొమ్మును ఆన్లైన్లో చెల్లించిన తరువాత, చెక్ గేటు సిబ్బంది బిల్లు ఇవ్వాల్సి ఉంది. అలాగే క్వారీ, క్రషర్ యజమానులు వే బిల్లులు సందర్భంగా జీఎస్టీ చెల్లిస్తున్నారు. మళ్లీ ఈ చెక్ పోస్ట్ ల దగ్గర మళ్లీ జీఎస్టీ ల గోల ఏంటి ? ఎక్కడో బయటినుంచి వచ్చిన కాంట్రాక్టర్ ఇంత దర్జాగా దందా సాగించడం వెనుక ఎవరున్నారు ? మొత్తం ఈ ఎపిసోడ్ వెనుక గనుల శాఖ అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తం కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఈ శాఖ లో అధికారులు నడిపిస్తున్నట్లు భోగట్టా. అనకాపల్లి ప్రజలు అమాయకులు ఇక్కడ ఏం చేసినా నడుస్తుందని కాంట్రాక్టర్ కు హితబోధ చేసింది వీరేనని కొందరు క్వారీ యజమానులు అంటున్నారు. కాగా సదరు కాంట్రాక్టర్ టెండర్ పాడుకున్నప్పటికీ ఇంకా అధికారిక అనుమతులు చేతికి రానట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే అనధికారిక వసూళ్లు చేపడుతున్నారా ? వాస్తవానికి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించినపుడు ఇందుకు సంబంధించి మార్గ దర్శకాలు ఉంటాయి. గనుల శాఖ అధికారులు ప్రభుత్వ పాలసీని, మార్గదర్శకాలను ఖచ్చితంగా, ముందుగా క్వారీ, క్రషర్ల యజమానులకు తెలియచెప్పాలి. ఆ పని చేయకుండా తమ కార్యాలయంలో నోటీసు బోర్డులో సింపుల్ గా పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. చెక్ పోస్ట్ ల వద్ద లారీలు, ట్రాక్టర్ల యజమానులు గోల చేస్తున్నపుడైనా గనుల శాఖ అధికారులు కిమ్మనడం లేదు. ఇంత గోల జరుగుతున్నా జిల్లా అధికార యంత్రాంగం ఎందుకు స్పందించడం లేదని పలువురు వాపోతున్నారు.

## ఏయూ ఇంజనీరింగ్ కళాశాల గ్రౌండ్‌లో ..

9వ పేజీ తరువాయి ..

చేశారు. నేడు గ్రేట్ విశాఖ షాపింగ్ ఫెస్టివల్ జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ను విజయ వంతం చేయాలని జిల్లా కలెక్టర్ మున్ హరేందిర ప్రసాద్ కోరారు. ఎయూ గ్రౌండ్స్ లో షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ బుధవారం పరిశీలించారు. వివిధ రంగాలకు చెందిన వ్యాపార సంస్థల సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న స్టాళు పరిశీలించారు. 60 పైగా షాప్ లు ఏర్పాటు చేస్తున్నారని,ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు జరుగు తుందన్నారు. జీఎస్టీ తగ్గిన నేపథ్యంలో మార్కెట్ ధర కంటే తక్కువ రేటుకు ఫెస్టివల్‌లో లభిస్తాయని, విశాఖ ప్రజలు వినియోగించు కావాలని కోరారు. షాపింగ్ ఫెస్టివల్‌లో భాగంగా జీఎస్టీపై అవగాహన శిబిరం ఏర్పాటుపై జీఎస్టీ అధికారులతో చర్చించారు. దీపావళి ఫెస్టివల్ బాణసంచా సామ్రాగ్రి విక్రయించే స్టాల్స్‌ను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానం రోడ్డుకు అవతలవైపు ఉన్న మైదానాన్ని వినియోగించుకునేలా అధికారుల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జీఎస్టీ అదనపు కమిషనర్ ఎస్. శేఖర్, టూరిజం అధికారిణి జె.మాధవి, జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, సిఐఐ అధికారులతో పాటు అధికారులు పాల్గొన్నారు.

## విశాఖ నగర పరిశుభ్రతకు

9వ పేజీ తరువాయి ..

కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. విశాఖ నగర పరిశుభ్రతకు, పర్యావరణానికి, సుందరీకరణకు, ఆహ్లాద వాతావరణానికి భంగం కలిగించేలా విశాఖ నగరంలో గల పలు వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయాలు, నివాసితులు, సందర్శకులు బహిరంగ ప్రదేశాలలో, కాలువలలో, రోడ్లు, ఫుట్పాతులపై తమ వ్యర్థాలను పారవేస్తూ పరిసరాలను నిత్యం అశుభ్రపరచడం జీవీఎంసీ గమనిస్తూ వాటి నియంత్రణకు ఇప్పటికే ఏర్పాటు చేసిన" షి టీమ్స్" ద్వారా ప్రత్యేక నిఘాను నగరమంతా ఏర్పాటు చేశామన్నారు. అలాగే బీచ్ పరిసరాల్లోనున్న వ్యాపారస్తులు బీచ్ కు వచ్చే సందర్శకులకు, విహారయాత్రికులకు అవగాహన కల్పించకుండా బీచ్ తీర ప్రాంతాల్లో వ్యర్థాలను పారవేసి పరిసరాలను, అశుభ్రపరుస్తూ సముద్ర జలాల కలుషితానికి కారకులవుతున్నారన్నారు. అందుకే జీవీఎంసీ నగరంలో ఏర్పాటుచేసిన షీ టీమ్స్ నిరంతర నిఘా ద్వారా అతిక్రమించి వ్యర్థాలను పారవేసే వ్యాపారస్తులను, వాణిజ్యసముదాయాలను గుర్తించి 1000 రూపాయలు జరిమానా తో పాటు వారి వ్యాపార లైసెన్సులను రద్దు చేసే ప్రక్రియను, అలాగే కాలనీలలో, రోడ్లపై , బహిరంగ ప్రదేశాలలో, కాలువలలో, ఫుట్పాతులపై వ్యర్థాలు పారవేసే వారిపై 500 రూపాయలు జరిమానా విధింపు ప్రక్రియను చేపట్టామన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా నగరంలో గల పలు హోటల్లు, రెస్టారెంట్లు, ఆహారం విక్రయించే స్టాళ్లు, వంటశాలలు పై జీవీఎంసీ షీ టీమ్స్ తనిఖీలు నిర్వహించి అపరిశుభ్రమైన ఆహారాన్ని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను స్వాధీన పరుచుకుని జరిమానాలను విధించి, అతిక్రమించిన వ్యాపారాల లైసెన్సులను కూడా రద్దు చేయడం ఇప్పటికే జరుగుతోందన్నారు. ఆ దిశగా నగర పరిసరాల పరిశుభ్రతను మరింత పటిష్టపరిచేందుకు ఈ షీ టీమ్స్ నగరంలో నిరంతర నిఘా తో పరిశీలిస్తున్నాయన్నారు. విశాఖ నగరంలో అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సు, అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ కార్యక్రమాలు జరుగబోవు నేపథ్యంలో మహా విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరుస్తూ...,సుందరంగా, పచ్చదనం, విద్యుత్ కాంతులతో అందరినీ ఆకర్షించేలా తీర్చిదిద్దే కార్యక్రమాలను జీవీఎంసీ పూర్తి చేస్తోందన్నారు. కాబట్టి, వ్యాపారస్తులు, వాణిజ్య సముదాయాల వారు, కాలనీవాసులు, నివాసితులు తమ వద్ద రోజు ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో, రోడ్లపై, కాలువలపై ఫుట్పాతులపై పారవేయకుండా, జరిమానాలుతో వ్యాపార లైసెన్సుల రద్దులకు గురికాకుండా రోజు మీ వద్దకు వచ్చే జీవీఎంసీ వాహనాలకు వ్యర్థాలను వేరు చేసి అందించాలని, మన విశాఖ నగరాన్ని మరింత అభివృద్ధి పరుస్తూ సుందరంగా తీర్చిదిద్దుతూ అతిథులను, పర్యాటకులను, విదేశీయులను, విహారయాత్రికులను ఆకర్షించేలా జీవీఎంసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, పరిసరాల పరిశుభ్రతకు ,పర్యావరణ పరిరక్షణకు నగర ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## గూగుల్‌తో మెరిసిపోతున్న ..

( ప్రభాతవార్త -విశాఖపట్నం)

ప్రశాంత విశాఖ నగరం.. ఓ పక్క ఎత్తైన కొండలు.. మరోపక్క పచ్చదనం.. విశాలంగా కడలి సోయగాలు కూడా.. అద్భుతమైన మహానగరంగా పేరొందిన విశాఖలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుతో మరింత మెరిసిపోనుంది. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా రూపాంతరం చెందనున్న విశాఖలో.. భారీ పెట్టుబడులతో ఏర్పాటు కానున్న గూగుల్ ఏఐ డేటా సెంటర్ ఓ వరమే.

**చంద్రబాబు ట్వీట్**

వైజాగ్ పేరులో గూగుల్ లోగో ప్రతిబింబించేలా డిజైన్ చేసిన పోస్టర్‌ను గురువారం సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేసారు. వైజాగ్.. లోని జీ ప్లేస్‌లో గూగుల్ లోగోను చేర్చి సముద్రతీరాన్ని బ్యాక్ గ్రౌండ్‌లో ఉంచి పోస్టర్ ను చంద్రబాబు నాయుడు విడుదల చేశారు. 15 బిలియన్ డాలర్ల గూగుల్ ఏఐ డేటా సెంటర్ పెట్టుబడితో దేశం చూపు వైజాగ్ వైపు చూస్తుండడంతో యువత ఆనంద వ్యక్తం చేస్తుంది. దీనిని ప్రతిబింబించేలా వైజాగ్‌కు గూగుల్ అంటూ... వైజాగ్ పేరును, గూగుల్ లోగోను సీఎం సీబీఎన్ పోస్టు చేశారు. చంద్రబాబు నాయుడు వైజాగ్‌కు గూగుల్‌పై చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

## విశాఖలో మహిళ దారుణ హత్య ..!

9వ పేజీ తరువాయి ..

అనే మహిళ భర్తతో గొడవలు కారణంగా ఇద్దరు కవల పిల్లలతో కలిసి అక్కయ్యపాలెం, చెక్కుడురాయి భవనం సమీపంలో నివాసం ఉంటుంది . ఇదిలా ఉండగా కొన్ని నెలల క్రితం శ్రావణి ఇంటి సమీపంలో ఉండే కార్పెంటర్ పనులు చేసుకొనే శ్రీను అనే వ్యక్తి ఆమె స్కూటీ డూమ్ విరగొట్టడంతో వారి మధ్య గొడవ జరిగింది. దీంతో అప్పటి నుండి శ్రీను శ్రావణి పై కక్ష పెంచుకున్నాడు .. ఈ మేరకు కార్పెంటర్ శ్రీను బుధవారం మధ్యాహ్నం ఫుల్‌గా మద్యం సేవించి వాకింగ్ వెళ్లేందుకు బయటకు వచ్చిన శ్రావణి సంధ్యను వెనుక నుంచి వచ్చి నడి రోడ్డు లోనే సన్ మేక్ చెక్కుకొనే కత్తితో పీక కోసి పరారైయ్యాడు.దీంతో ఆమె తీవ్ర రక్తస్రావంతో అక్కడిక్కడడే మృతి చెందింది.. వెంటనే స్థానికులు గుర్తించి ఫోర్త్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి సీఐ ఉమాకాంత్, ఎస్ఐ వెంకట్రావ్లు చేరుకున్నారు .. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కెజిహెచ్ మార్చురీకి తరలించారు. ఘటన స్థలంలో ఆధారాలు సేకరించి స్థానికంగా వివరాలను తెలుసుకొన్నారు ..మృతురాలు తండ్రి పోలీస్ హెడ్ కానిస్టేబుల్ గా చెబుతున్నారు .. ఇదిలా ఉండగా మృతురాలు శ్రావణి సంధ్య భర్తతో దూరంగా ఉండడంతో కార్పెంటర్ శ్రీను తో వివాహేతర సంభందం పెట్టుకున్నట్టు స్థానికంగా అనుకొంటున్నారు.. ఇద్దరు వేర్వేరుగా ఉన్నప్పటికీ వివాహేతర సంభందం కొనసాగిస్తునట్టు స్థానికంగా తెలుస్తుంది .. అయితే ఇద్దరి మధ్య ఏం జరిగిందో ..? శ్రీను ఎందుకు ఆమెను ఘోరంగా హత్య చేసాడో అనేది తెలియాల్సి ఉంది ..ప్రభాత వార్త ప్రతినిధి దీనిపై పూర్తి వివరాలు తెలుసుకొనే ప్రయత్నం చేయగా ఫోర్త్ టౌన్ సిఐ ఉమాకాంత్ స్పందించలేదు ..

## రహదారుల పనుల ప్రగతిని సమీక్షించిన

9వ పేజీ తరువాయి ..

జీవీఎంసీతో సమన్వయం చేసుకొంటూ టీడీఆర్ సత్వరం ఇవ్వవలసిన లబ్ధిదారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం క్లియర్‌గా ఉన్న మేరకు పెగ్ మార్కింగ్ చేసి పనులు ముందుకు తీసుకొని వెళ్ళాలని సూచించారు. అటవీశాఖకు చెందిన భూములున్న రహదారి మార్గాల్లో అనుమతులు వేగంగా వచ్చే విధంగా సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తామని, అదే సమయంలో నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ లేకుండా పనులను పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీకృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, కార్యనిర్వాహక ఇంజినీర్లు రామరాజు, రాంబాబు, సుధీర్, వరుణ్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి చెత్త సేకరణలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి

### గృహాలు, అపార్ట్మెంట్ల నివాసితులు పరిసరాల పరిశుభ్రతను పాటించాలి -జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్ .వి.నరేష్ కుమార్



విశాఖపట్నం అక్టోబర్ 15, ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి గృహము, అపార్ట్మెంట్ల నివాసితులు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, ఇంటింటి చెత్త సేకరణలో ప్రజలు అవగాహన కలిగి భాగస్వామ్యంతో విశాఖ నగర అభివృద్ధికి, పరిసరాల పరిశుభ్రతకు, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డా.ఇఎన్ వి.నరేష్ కుమార్ ప్రజలకు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాన వైద్యాధికారి మాట్లాడుతూ నిత్యం జీవీఎంసీ పారిశుధ్య కార్మికులు ప్రతి ఇంటి నుండి వ్యర్థాలను సేకరిస్తూ క్లాప్ వాహనాల ద్వారా తరలించడం జరుగుతున్నదని, ఈ ప్రక్రియను మరింత సమర్థవంతంగా నూరు శాతం నిర్వహించేందుకు జీవీఎంసీ నిరంతర చర్యలు చేపట్టిందన్నారు. నగరంలో నిత్యం 610 క్లాప్ వాహనాలు, 65 ఈ -ఆటోల ద్వారా ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించడంతోపాటు 1100 డంపర్, కాంపాక్టర్ బిన్స్ సేకరణ తరలింపు ప్రక్రియ నిత్యం జీవీఎంసీ జరుపుతోందన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలు పూర్తి అవగాహన కలిగి నిత్యం తమ ఇంటికి వచ్చే క్లాప్ వాహనాలకు సేకరించిన వ్యర్థాలను అందించాలని, లేదా దగ్గర్లో ఉన్న డంపర్ బిన్ను, కాంపాక్టర్ బిన్ లలో వ్యర్థాలను వేసి విశాఖ నగర పరిశుభ్రతకు సహకరించాలని ప్రధాన వైద్యాధికారి తెలిపారు.

**"ప్రజలు ముఖ్యంగా చేయవలసినవి"**

ప్రతి గృహము, అపార్ట్మెంట్ల నివాసితులు పచ్చ, నీలం, ఎరుపు రంగులు గల డస్ట్ బిన్లను కొనుగోలు చేసుకుని తడి, పొడి మరియు ప్రమాదకరమైన వ్యర్థాలను వేరుచేసి నిత్యం జీవీఎంసీ క్లాప్ వాహనాలకు అందించాలి.ప్రతిరోజు ఉదయం మీ ఇంటి వద్దకు సేకరణకు వచ్చే వాహనానికి వ్యర్థాలను తప్పనిసరిగా అందించాలి.వ్యర్థాలు సేకరించే సమయాన్ని గమనించి ఆ సమయానికల్లా వ్యర్థాలను అందించాలి. పారిశుధ్య కార్మికుల కృషికి గౌరవిస్తూ సహకరించాలి.

**"ప్రజలు చేయకూడని పనులు"**

లిరోడ్లపై, కాలువలలో, ఫుట్పాతులపై ,బహిరంగ ప్రదేశాలలో , ఖాళీ స్థలాలలో వ్యర్థాలను పడవేయరాదు. మీ ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను రాత్రిపూట బయట ఉంచరాదు. ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులను ఉపయోగించరాదు. పశువుల వ్యర్థాలు, తడి వ్యర్థాలు ఇతరుల ఇళ్ల ముందు, పరిసరాలలో వేయరాదు. విశాఖ నగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, పర్యావరణహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ జీవీఎంసీ కు సహకరించాలని ప్రధాన వైద్యాధికారి పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పెద్దాసుపత్రిలో నీటి కష్టాలు

### మోటర్ మరమ్మతుల కారణంగానే సమస్య -వార్డుల్లో ఇబ్బందులు పడిన రోగులు, సహాయకులు



విశాఖసిటీ, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

ఉత్తరాంధ్ర ఆరోగ్య ప్రదాయినిగా సేవలందిస్తున్న కింగ్ జార్జి ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు నీటి ఇబ్బం దులు తప్పలేదు. ఆసుపత్రి లోని ప్రధాన ట్యాంకర్ నీటి సరఫరా చేసే మోటర్లో సమస్య తలెత్తడం తో వార్డుల్లోని రోగులు నానా అవస్థలు పడ్డారు. మంగళవారం సాయంత్రం మోటర్ మరమ్మత్తులకు గురికావడంతో బుధవారం ఉదయం వరకూ వార్డుల్లో నీటి సరఫరా లేకపోవడంతో రోగులు తీవ్ర అవస్థలు ఎదురుకొన్నారు. ముఖ్యంగా సేవావార్డు, భావనగర్-బీహెచ్6 వార్డులకు నీరు అందలేదు. దీంతో రోగులంతా మరుగుదోడ్లు సైతం వినియోగించుకునేందుకు నానా ఇబ్బందులు పడ్డారు. అయితే వాస్తవానికి 500 కెఎల్ నీరు జీవీఎంసీ నుంచి సరఫరాకాగా, స్థానికంగా ఉన్న మోటర్లు, ఇతర వాటి ద్వారా మరో 300కెఎల్ నీరు వినియోగిస్తారు. అయితే ఈ సమస్య పరిష్కారించే విషయంలో ఆసుపత్రి అధికారులు కనీసం పట్టించుకోవడం లేదని రోగులు, వారి సహాయకులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. అయితే కేజీహెచ్ అధికారులు మరమ్మత్తులకు గురైన మోటర్ స్థానంలో మరో మోటర్ ఏర్పాటు అందుబాటులోకి తీసుకువచ్చినప్పటికీ అది సరిపోకపోవడంతో, బుధవారం ఉదయం మరో మోటర్ అమర్చారు.అప్పటి నుంచి మోటర్ పూర్తిగా వినియోగంలోకి రావడంతో కాస్త ఇబ్బందులు తగ్గుముఖం పట్టాయి.

**వాటర్ ట్యాంక్ లేకపోవడమే అసలు సమస్య!**

వందేళ్ల చరిత్ర కలిగిన కేజీహెచ్కు ఇప్పటివరకూ నీటిని నిల్వచేసేందుకు అవసరమైన వాటర్ ట్యాంక్ లేకపోవడం ప్రధాన సమస్యగా చెప్పవచ్చు. అయితే ఆసుపత్రికికావాల్సిన వసతులు, ఇతర సదుపాయాల ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ ఎంఎన్ హరేంద్ర ప్రసాద్ కోరడంతో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, అడ్మిని స్ట్రేటర్, డిప్యూటీ కలెక్టర్ బీవీ రమణలు రూ.3.5కోట్లతో నూతన వాటర్ ట్యాంక్ నిర్మాణానానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి కలెక్టర్కు పంపారు. సిఎస్ఆర్ నిధుల వెచ్చించి ఆయా ట్యాంక్ నిర్మాణం చేపడితే రోగులు కష్టాలు తప్పే అవకాశం ఉంది. చిన్నపాటి మరమ్మత్తులు ఏర్పడిన ఒకటి, రెండు రోజుల పాటు తాగునీరు, ఇతర అవసరాలకు నీటి కోసం ఎదురుచూసే అవకాశం లేకుండా అన్ని చర్యలు తీసు కునే అవకాశం ఉంది. మరో వైపు ఇప్పటికే ఆసుపత్రిలోని చిన్నపాటి మరమ్మత్తులకు గురైన మోటర్లను సైతం సిద్ధం చేసి యుద్ధప్రాతిపదికన అమర్చే విధంగా తగు చర్యలు తీసుకున్నట్లు అడ్మినిస్ట్రేటర్ బీవీ రమణ తెలిపారు. ప్రస్తుతం బుధవారం ఉదయం నాటికి రోగులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MEDIDA VIJAYA MANI, W/O MEDIDA NAGESWARA RAO, previously called MEDIA VIJAYAMANI NAGESHWAR RAO, R/O 1-112, CHOPPALA VARI GROUP, MALIKI PURAM, DR. BR AMBEDKAR KONASEEMA, now changed my name from MEDIA VIJAYAMANI NAGESHWAR RAO to MEDIDA VIJAYA MANI. Henceforth I will be called as MEDIDA VIJAYA MANI for all purposes. (Ro.No.26362)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## వేదాంత -విజిసిబి పోర్ట్ వారి సహకారంతో.. క్వీన్ మేరీస్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థి ప్రతిభ



విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన పోటీల్లో పాత పాత పోస్ట్ ఆఫీస్ సమీపంలో ఉన్న క్వీన్ మేరీస్ గర్ల్స్ హైస్కూల్‌కు చెందిన సి.హెచ్ నమ్య అనే విద్యార్థిని కరాటే పోటీల్లో అర్హత సాధించింది. ఈ నేపథ్యంలో మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1020మంది పాల్గొనగా అందులో 12మంది మాత్రమే అర్హత సాధించగలిగారు అందులో నమ్యకి చోటు దాకరం అన్నారు. వేదాంత హెడ్‌సిఎస్ఆర్ అండ్ పి ఆర్ శ్రీలక్మి మాట్లాడుతూ, తాము కరాటే కోచ్ దుర్గ భవాని ద్వారా శిక్షణ ఇస్తున్నామని, ఇక్కడ తర్ఫీదు పొందిన విద్యార్థిని అర్హత సాధించడం తమకు ఏంతో గర్వకారణం అని తెలిపారు. శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మాజీ చైర్మన్ కొల్లి సింహాచలం మాట్లాడుతూ, పిల్లలు ఇటువంటి శిక్షణ పట్ల ఆసక్తి చూపాలని చెబుతూ.. ఇటువంటి కార్యక్రమాల్లో భాగస్వామ్యమైన వేదాంత సంస్థను అభినందించారు. 31మంది విద్యార్థినులు వైట్ బెల్ట్ నుంచి ఎల్లో బెల్ట్ అర్హత సాధించడం కూడా ఎంతో గర్వకారణం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జి ప్రిన్సిపాల్ వర్మ, 39 వార్డ్ నాయకురాలు రావణమ్మ, స్కూల్ యాజమాన్యం, ప్రాజెక్ట్ మేనేజర్ అబ్బాస్, అసిస్టెంట్ మేనేజర్ అనిల్, కరాటే కోచ్ దుర్గ భవాని పాల్గొన్నారు.

## జీఎస్టీపై అవగాహన కల్పిస్తూ 16 నుంచి 19 వరకు షాపింగ్ ఫెస్టివల్

**ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నాలుగు రోజుల పాటు కార్యక్రమాలు -స్వయం సహాయక సంఘాలు, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ వంటి సంస్థల ఆధ్వర్యంలో 60 స్టాళ్లు -జీఎస్టీ అధికారులతో కలిసి వివరాలు వెల్లడించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

విశాఖపట్నం, అక్టోబర్ 14, ప్రభాతవార్త



జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ది గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఆటో మొబైల్, ఎలక్ట్రానిక్స్, ఆహార తయారీ తదితర చిన్న, పెద్ద తరహా వ్యాపార సంస్థల సౌజన్యంతో సుమారు 60 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి రోజూ ఉదయం 10.00 నుంచి రాత్రి 10.00 గంటల వరకు అందుబాటులో ఉంటాయని చెప్పారు. షాపింగ్ ఫెస్టివల్‌లో భాగంగా జీఎస్టీపై అవగాహన శిబిరం ఉంటుందని, అలాగే ప్రజలను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయని పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సంస్కరణల్లో భాగంగా ప్రజలకు చేకూరుతున్న ఆర్థిక ప్రయోజనాలపై అవగాహన కల్పించే నిమిత్తం ఈ నెల 16వ తేదీ నుంచి ఏయూలో నిర్వహించబోయే షాపింగ్ ఫెస్టివల్ నిర్వహణ, ఇతర అంశాల గురించి జీఎస్టీ, టూరిజం అధికారులతో కలసి ఆయన మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ విలేకరులతో మాట్లాడారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పేరుతో సెప్టెంబర్ 22వ తేదీ నుంచి దీపావళి వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించేందుకు షెడ్యూల్ రూపొందించామని, దానిలో భాగంగా ఈ షాపింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని, ప్రజలంతా వచ్చి విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నామని, తాగునీరు, టాయిలెట్ల వంటి మౌలిక వసతులు కల్పిస్తున్నామని చెప్పారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకున్నామన్నారు. కార్యక్రమ సజావు నిర్వహణ కొరకు అధికారులతో కూడిన కమిటీలను వేశామని, వారంతా పర్యవేక్షిస్తారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున జీఎస్టీ తగ్గించి వినియోగదారులకు మేలు చేకూర్చాయనీ, ఆ ప్రయోజనాలను వారికి సవివరంగా తెలియజేసేందుకు ఈ వేదిక దోహదపడుతుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. పెద్దపెద్ద వ్యాపార సంస్థలతో పాటు స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో కూడా ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వినియోగదారులను ఉత్సాహ పరిచేలా సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రోత్సహించేలా లక్కీ డ్రా ఉంటుందని వివరించారు. విశాఖ ప్రజలంతా సహకరించి షాపింగ్ ఫెస్టివల్ ను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. స్టేట్ జీఎస్టీ అదనపు కమిషనర్ ఎస్. శేఖర్, అసిస్టెంట్ కమిషనర్ రాంబాబు, టూరిజం అధికారిణి జె. మాధవి, హోటల్స్ అండ్ టూరిజం అసోసియేషన్ ప్రతినిధి పవన్ కార్తీక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆనందపురంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు



ఆనందపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఆనందపురం ఉన్నత పాఠశాలలో ఈ నెల 17 నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు జరగనున్నాయని ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు తెలిపారు. ఐదు మండలాలకు చెందిన విద్యార్థులు పాల్గొనే ఈ పోటీలలో కబడ్డీ వాలీబాల్ బ్యాడ్మింటన్ యోగా, అథ్లెటిక్స్, ఖో-ఖో, చదరంగం పోటీలు నిర్వహిస్తారన్నారు. అండర్-14, అండర్-17 విభాగాలలో ఈ నెల 17న బాలురకు, ఈనెల 18న బాలికలకు పోటీలు నిర్వహించనున్నా మని చెప్పారు. ఈనెల 21 నుంచి 23 వరకు డివిజన్ స్థాయి క్రీడా పోటీలు జరుగనున్నాయని ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలల చెందిన విద్యార్థులందరూ పాల్గొనవచ్చని కామేశ్వరరావు ఈ సందర్భంగా చెప్పారు.

## నగరానికి గూగుల్ డేటా సెంటర్...సంబరాలలో తెలుగుయువత

గాజువాక,అక్టోబర్ 15,ప్రభాతవార్త



గూగుల్ సంస్థ 1,40,000 కోట్ల భారీ పెట్టుబడితో డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేయనుండటం పై తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకున్నారు. గాజువాక కూడలిలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు బుధవారం జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ సమన్వయకర్త ఏపీఐఐసి డైరెక్టర్ ప్రసాద్ల శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, గూగుల్ సంస్థకు మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఒప్పందం పట్ల యువత హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా యువత సంబరాలు చేసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రానికి ఈ భారీ ప్రాజెక్టును తీసుకురావడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్పొరేటర్లు, జనసేన సీనియర్ నాయకులు కరణం కనకారావు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత క్షిపణి పితామహుడు మాజీ రాష్ట్రపతి డా.అబ్దుల్ కలాం-కెఎన్ఆర్



గాజువాక,అక్టోబర్ 15,ప్రభాతవార్త

మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గాజువాక బీజేపీ ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు ఆయన చిత్ర పటానికి పూలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాజమహేంద్రవరం బీజేపీ కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ మాట్లాడుతూ భారత దేశ యువతను వెన్ను తట్టి ప్రోత్సహించలనే ఉద్దేశంతో ఆయన ఆత్మ "వింగ్స్ ఆఫ్ ఫైర్ " పుస్తకాన్ని రాసారని అన్నారు. భారత క్షిపణి పితామహుడు డాక్టర్ అబ్దుల్ కలాం అని అన్నారు. అభివృద్ధి చెందిన భారత దేశం కావాలన్నదే ఆయన ఆకాంక్ష అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా పని చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి సిటీ ఉపాధ్యక్షుడు రమేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కార్తీక మాసంకు శివాలయాల్లో విస్తృతమైన ఏర్పాట్లు : దేవదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.సుజాత

విశాఖపట్నం, అక్టోబర్ 15,ప్రభాతవార్త



పవిత్ర కార్తీక మాసం ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం, పార్వతీపురం, అనకాపల్లి, పాడేరు జిల్లాలో ఉన్న శివాలయా ల్లో భక్తుల సౌకర్యార్థం విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని దేవదాయ ధర్మాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.సుజాత చెప్పారు. నెల రోజుల పాటు జరుగనున్న కార్తీక మాసోత్సవాల సందర్భంగా శివాలయాల్లో చేయాల్సిన ఏర్పాట్లకు సంబంధించి బుధవారం ఉప కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కమిషనర్ సుజాత మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం ఆలయాల్లో ప్రత్యేక క్యూలైన్లు, వృద్ధులకు వీల్ చైర్స్,పిల్లలకు పాలు, బిస్కెట్లు అందజేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని పేర్కొన్నారు. అదేవిధంగా భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, ప్రసాదంను ఉచితంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. ఏర్పాట్లలో రాజీ పడరాదని అధికారులు భక్తుల మన్ననలు పొందేందుకు కృషి చేయాలని తెలిపారు. ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తామని, లోటుపాట్లు జరగరాదన్నారు. శివాలయాలను మామిడి తోరణాలతో అలంకరించాలని, శివ నామం నిత్యం వినబడేలా మైక్ సెట్లు ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆలయాల్లో రుద్రాభిషేకాలు, హోమాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని అన్నీ శివాలయాల్లో గట్టి పోలీసు బందోబస్తు కూడా సోమవారాలు,కార్తీక పౌర్ణమి, ఇతర పండగల రోజుల్లో ఏర్పాటు చేయాలన్నారు. శివాలయాల్లో ఆధ్యాత్మిక, సంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయాలని ఇందుకు విస్తృతమైన చర్యలు చేపట్టాలని ఎన్.సుజాత చెప్పారు. ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి సహాయ కమిషనర్ డి.వి.వి ప్రసాదరావు ఉప కమిషనర్ కార్యాలయం సూపరిండెంట్ ఎస్.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతిని రద్దు చేయాలని ఎంఆర్ఓకు వినతి



గాజువాక,అక్టోబర్15,ప్రభాతవార్త:

డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ యొక్క అనుమతిని రద్దు చేయాలని కోరుతూ పెదగంట్యాడ ఎమ్మార్వో కు బుధవారం వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ గంగవరం పోర్ట్ కాలుష్యంతో ఇప్పటికే అనారోగ్యం సమస్యలు ఎదుర్కొంటున్నామని, సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే స్థానిక ప్రజలు మరిన్ని సమస్యల వలయంలో చిక్కు కుంటారని ఆందోళన వ్యక్తం చేసారు. గంగవరం పోర్ట్, హేమాద్రి పరిశ్రమ, దంపియాడ్ ల వలన పెదగంట్యాడ చుట్టుపక్కల ఉన్న ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారని, ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని అదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ అనుమతిని రద్దు చేయాలని కోరుతూ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడుపూడి పరదేశి , గంట్యాడ గోవిందరాజు, దేవిపల్లి సంపూర్ణం, డాక్టర్ రాజారావు, ములకలపల్లి వెంకటేష్, మారిటిపూడి రాములు, కాకినాడ పరదేశి, కాకినాడ సింహాచలం, గంట్యాడ పైడికొండ, వంగలపూడి శ్రీను , మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర మీడియా పేనలుస్టుగా కేఎన్ఆర్ నియామకం

గాజువాక,అక్టోబర్ 15,ప్రభాతవార్త



బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్టుగా గాజువాకకు చెందిన కరణంరెడ్డి నరసింగరావుని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్. నరసింగరావు మాట్లాడుతూ తన కష్టాన్ని గుర్తించి రాష్ట్ర స్థాయిలో పార్టీకి పనిచేసే అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌కి, రాష్ట్ర ఆర్గనైజింగ్ జనరల్ సెక్రటరీ మధుకర్ జీకి, జిల్లా అధ్యక్షులు పరశురాంరాజుకి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను తాను శక్తి మేరకు నిరంతరం పని చేస్తున్నానని అన్నారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మీడియా ద్వారా వివరిస్తానని అన్నారు. దాని ద్వారా భాజపా బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## గూగుల్‌తో అభివృద్ధి పరుగులు: యువ నాయకుడు గంటా రవితేజ

### డేటా సెంటర్ భూముల వరకూ భారీ బైక్ ర్యాలీ



ఆనందపురం, అక్టోబర్ 15, ప్రభాతవార్త

గూగుల్ డేటా సెంటర్ ఒప్పందంతో విశాఖ అభివృద్ధి దిశగా పరుగులు తీస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ అన్నారు. బుధవారం ఆనందపురం జంక్షన్ నుంచి తర్లు వాడ గూగుల్ డేటా సెంటర్ ప్రాంతం వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తర్లువాడలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఒక్క విశాఖే కాకుండా ఆంధ్రప్రదేశ్ ఎకానమీని ప్రభావితం చేసే గూగుల్ డేటా సెంటర్.. రాబోయే రోజుల్లో 1.88 లక్షల మంది యువతకు ఉపాధి కలిగిస్తుందని వివరించారు. రాష్ట్రానికి గూగుల్ వంటి అతిపెద్ద ప్రాజెక్టు రావడానికి కారణం చంద్రబాబు అనే బ్రాండ్ అన్నారు. రూ. 87 వేల కోట్లతో ప్రతిపాదిస్తున్న 1 గిగా బైట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్‌తో విశాఖ పేరు ప్రపంచ వ్యాప్తంగా మార్మోగిపోతోందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కోసం అహర్నిశలు శ్రమించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్.. ముందుండి నడిపించిన ప్రధాని మోదీ.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. కేంద్ర మంత్రులకు విశాఖ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

### భారీ బైక్ ర్యాలీ

ముందుగా ఆనందపురం జంక్షన్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి గంటా రవితేజ పూలమాలలు వేసి బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఆనందపురం సహా భీమిలి రూరల్, పద్మనాభం మండలాలు, 1 నుంచి 8, 98 వార్డుల నుంచి భారీగా కూటమి నాయకులు తరలి వచ్చారు. ఆనందపురం డిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ పాలవలస, పందలపాక మీదుగా తర్లువాడ వరకూ 7 కిలో మీటర్లు సాగింది.

### సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధాని నరేంద్ర మోదీ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చిత్రపటాలకు గంటా రవితేజ, కూటమి నాయకులు పాలాభిషేకం చేశారు. థాంక్యూ సీఎం సార్ అంటూ ప్ల కార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. భారీ ఎత్తున బాణా సంచా కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. టీడీపీ ఆనందపురం, భీమిలి రూరల్, పద్మనాభం మండల టీడీపీ అధ్యక్షులు తాట్రాజు అప్పారావు, సరగడ అప్పారావు, కోరాడ రమణ, తర్లువాడ సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు, కార్పొరేటర్లు గాడు చిన్ని కుమారి లక్ష్మి, పి.వి.నరసింహం, మొల్లి హేమలత, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, కురుమిన లీలావతి, మామిడి దుర్గారావు, నాగోతి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

## రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన

ఆరిలోవ, అక్టోబర్ 15, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 10వ వార్డు డైరీ ఫారం హైవే రోడ్‌లో ముస్లిం సంఘం సంబంధించి రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు బుధవారం శంకుస్థాపన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై పూజా కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. 18 లక్షలు జీవీఎంసీ నిధులతో రిటర్నింగ్ వాల్ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మీ రాజశేఖర్, వార్డు అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, పార్టీ నాయకులు వేముల వెంకట్రావు, కాళ్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళిని పురస్కరించుకొని కంచరపాలెం పోలీసుల సూచనలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రానున్న దీపావళి పండగను పురస్కరించుకొని కంచరపాలెం పోలీసులు పలు సూచనలు చేశారు. అనుమతి లేకుండా బాణాసంచా అమ్మకం, నిల్వ, తయారీ లేదా రవాణా చేయడం పూర్తిగా నిషేధమని సిఐకే రవికుమార్ బుధవారం తెలిపారు. ప్రతి సంవత్సరం కొంతమంది వ్యక్తులు అనుమతి లేకుండా బాణాసంచా స్టాళ్లు పెట్టడం, ఇళ్లలో నిల్వ చేయడం, చిన్నపిల్లలను కూడా ఇలాంటి పనులకు ఉపయోగించడం వంటి ప్రమాదకరమైన చర్యలకు పాల్పడుతున్నారని, అటువంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. బాణాసంచా అమ్మకానికి స్టాల్ ఏర్పాటు చేయదలచిన వారు తప్పనిసరిగా ప్రత్యేక పర్మిషన్ తీసుకోవాలని ఆయన సూచించారు. ఒక పర్మిషన్ మీద బహుళ స్టాళ్లు ఏర్పాటు చేస్తే, అటువంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు, పార్కింగ్ సౌకర్యం ఉన్న సురక్షిత ప్రదేశాలను మాత్రమే ఎంచుకోవాలని, పార్కింగ్ లేకుండా ఉన్న ప్రదేశాలకు అనుమతి ఇవ్వమని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా బాణాసంచా విక్రయాలు, నిల్వలు, రవాణా నిర్వహించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎక్కడైనా అక్రమ బాణాసంచా తయారీ లేదా అమ్మకాలు గమనించినట్లయితే వెంటనే 112, లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.

## నేరాల నివారణకు ఆటో డ్రైవర్లు సహకరించాలి -వెస్ట్ క్రైమ్ సీఐ చంద్రమౌళి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



నేరాల నివారణకు ఆటో డ్రైవర్లు సహకరించాలని వెస్ట్ క్రైమ్ సీఐ మీసాల చంద్రమౌళి అన్నారు. ఈ మేరకు బుధవారం కంచరపాలెం సమీపంలోని కప్పరాడ ప్రాంతంలో చోరీల నివారణ, భద్రత సూచనలపై ఆటో డ్రైవర్లకు, స్థానిక మహిళలకు ఆయన అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులు సంచరిస్తున్నట్టయితే తమకు సమాచారం అందించాలని ఆయన కోరారు. అదే విధంగా మహిళలు రహదారిపై నడుచుకుంటూ వెళ్లేటప్పుడే ఆభరణాలు కనిపించకుండా చీర కొంగుతో కప్పేసుకోవాలని, దొంగలు మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్తుంటే వెంటనే బిగ్గరగా కేకలు వేసి చుట్టుపక్కల వాళ్లను అప్రమత్తం చేయాలని చెప్పారు. వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని, వీలైతే మహిళలు ఒంటరిగా వెళ్లేటప్పుడు బంగారు వస్తువులను ధరించక పోవడమే మంచిదన్నారు. అపార్ట్మెంట్లు, గ్రూప్ హౌస్ లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చుకోవాలని, ఇంట్లో దొంగలు పడితే సీసీ కెమెరా ద్వారా నిందితులను పట్టుకోవచ్చునన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, పోలీసు సూచనలు పాటించి, దొంగతనాల నివారణకు పోలీసులకు ఆటో డ్రైవర్లు స్థానికులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కంచరపాలెం క్రైమ్ ఎస్.ఐ. షేక్ అబ్దుల్ మారూఫ్, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, అక్టోబర్ 15, ప్రభాతవార్త

ఆరిలోవ ఎస్ఎస్ నుండి 220కేవీ డైరీ ఫార్మ్ ఎస్ఎస్ వరకు 33 కెవి యూజీ కేబుల్ చార్జింగ్ కోసం లైన్ క్లియరెన్స్ తీసుకోబడుతుందని, మరమతుల్లో పనులు కారణంగా ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 1గం.వరకు ఆరిలోవ ప్రాంతంలో గల గాంధీనగర్, తోటగరువు అన్నా నగర్, రవీంద్రనగర్, బిటిఆర్ నగర్, గణబాబు నగర్, బాలాజీ నగర్, బీసీ కాలనీ, ఓల్డ్ ఆరిలోవ, పెదగదిలి సంతపాలెం, సాయిబాబా టెంపుల్, నేతాజీ నగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.సింహాచలంనాయుడు తెలిపారు.

## అనుమతి లేకుండా బాణాసంచా అమ్మకం, నిల్వ, తయారీ, రవాణా పూర్తిగా నిషేధం: పెందుర్తి సిఐ సతీష్ కుమార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



అనుమతి లేకుండా బాణాసంచా అమ్మకం, నిల్వ, తయారీ, రవాణా చేయడం పూర్తిగా నిషేధమని పెందుర్తి సిఐ సతీష్ కుమార్ అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఆయన ప్రజలకు పలు సూచనలను తెలియజేశారు. ప్రతి సంవత్సరం కొంతమంది వ్యక్తులు అనుమతి లేకుండా బాణాసంచా స్టాళ్లు పెట్టడం, ఇళ్లలో నిల్వ చేయ డం లేదా చిన్నపిల్లలను కూడా ఇలాంటి పనులకు ఉపయోగించడం వంటి ప్రమాద కరమైన చర్యలకు పాల్పడుతున్నారనీ, ఇలాంటి వారు చట్టపరమైన కఠిన చర్యలకు గురవుతారని గట్టిగా హెచ్చరించారు. ఇప్పటికే పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పొర్లుపాలెం గ్రామం వద్ద కొండవలస రవికుమార్ అనే వ్యక్తి బాణాసంచా అక్రమంగా తయా రు చేస్తున్నప్పుడు పట్టుబడగా, పెద్ద మొత్తంలో బాణాసంచా, తయారీకి ఉపయోగించే పదార్థాలు స్వాధీనం చేయబడ్డాయి. అతనిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి, కోర్టులో హాజర పరచగా రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. బాణాసంచా అమ్మకానికి స్టాల్ ఏర్పాటు చేయదలచిన వారు తప్పనిసరిగా ప్రత్యేక పర్మిషన్ తీసుకోవాలన్నారు. ఒక పర్మిషన్ మీద బహుళ స్టాళ్లు ఏర్పాటు చేస్తే, అటు వంటి వారిపై కూడా చర్యలు తీసుకోబడతాయన్నారు. పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకునేటప్పుడు, పార్కింగ్ సౌకర్యం ఉన్న సురక్షిత ప్రదేశాలను మాత్రమే ఎంచుకో వాలన్నారు. పార్కింగ్ లేకుండా ఉన్న ప్రదేశాలకు అనుమతి ఇవ్వబడదన్నారు. దీపావళి సందర్భంగా పెందుర్తి పోలీస్ పరిధిలో నిఘా బలపరచ బడిందన్నారు. ఎవరైనా అనుమతి లేకుండా బాణాసంచా విక్రయాలు, నిల్వలు లేదా రవాణా నిర్వహించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎక్కడైనా అక్రమ బాణాసంచా తయారీ లేదా అమ్మకాలు గమనించినట్ల యితే వెంటనే 112 లేదా పెందుర్తి పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 9676797314, పెందుర్తి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 94407 96039కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో "అమృత సంవాద్"

విశాఖపట్నం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



విశాఖ రైల్వే స్టేషన్‌లో అమృత సంబాద్ ఇంట్రాక్టివ్ సెషన్ బుధవారం నిర్వహించారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ 5.0 కింద జరిగిన "అమృత సంవాద్" ఇంటరాక్టివ్ సెషన్, అభిప్రాయ సేకరణ ద్వారా ప్రయాణీకులతో అధికారులు సమన్వయం నిర్వహించబడుతుం ది. తూర్పు కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ కు చెందిన సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (సమన్వయం) ఎకె మహారాణా ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు, భాగస్వామ్య స్టేషన్ అభివృద్ధి ప్రయాణీకుల సౌకర్యాల నిరంతర మెరుగుదలకు రైల్వేల నిబద్ధతను చెప్పారు. స్పెషల్ క్యాంపెయిన్ 5.0లో భాగంగా, ఎకె మహారాణా విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను సందర్శించారు, అక్కడ ఆయన "అమృత సంవాద్" సంభాషణలో పాల్గొనమని ప్రయాణికులను వ్యక్తిగతంగా ఆహ్వానించారు. కొనసాగుతున్న, ప్రతిపాదిత స్టేషన్ సౌకర్యాలకు సంబంధించి సూచనలు, అభిప్రాయాలు, అంచనాలను పంచుకోవడానికి ప్రయాణికులకు ఈ సెషన్ బహిరంగ వేదికను అందించింది. ప్రయాణికులు సానుకూల అంశాలను మెరుగుదల కోసం శ్రద్ధ వహించే ప్రాంతాలను చూశారు. ప్రయాణీకుల నుండి వచ్చిన నిష్కపటమైన అభిప్రాయానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు సౌకర్యాల పెంపుదల కోసం కార్యాచరణ ప్రణాళికలలో సూచనలు ఫిర్యాదులతో సహా అన్ని ఇన్‌పుట్‌లను సముచితంగా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆదర్శ క్రీడా మైదానంలో బాణా సంచా సామాగ్రి స్టాల్స్‌కు అనుమతులు ఇస్తే సహించం

గాజువాక,అక్టోబర్ 15,ప్రభాతవార్త




ఆదర్శ క్రీడా మైదానంలో బాణా సంచా సామాగ్రి అమ్మకాలకోసం స్టాల్స్‌ఏర్పాటు చేసుకునేందుకు అధికారులు అనుమతులు ఇస్తే సహించేదిలేదని జీవీఎంసీ 73వవార్డ్ కార్పొరేటర్ భూపతి రాజుసుజాత అధికారులను హెచ్చరించారు. బుధవారం గాజువాక ఆదర్శ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మైదానంలో పెద్దలు వాకింగ్ చేస్తుంటారని, చుట్టుపక్కల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడలలో పాల్గొంటారని అన్నారు. అలాగే క్రీడా పోటీలు కూడా జరుగుతుంటాయని బాణా సంచా స్టాల్స్ ఏర్పాటు చేయడం వలన వారికి ఆటంకం కల్గుతుందని, మైదానం పూర్తిగా పాడై పోతుందని అన్నారు. దళారుల లబ్ది కోసం ఇక్కడ స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నారని, ఒక్కొక్క షాప్‌కి 10వేలు చొప్పున సుమారు 70షాపులకు వసూళ్లు చేసారని ఆరోపణలు వ్యక్తం చేసారు. తనకు తెలియకుండా తన వార్డ్ లో ఎలా అధికారులు అనుమతులు ఇచ్చారని మండి పడ్డారు. 4ఎమ్మెల్యేలు మారిన ఆదర్శ గ్రౌండ్ అభివృద్ధికి నోచుకోలేదని కేవలం ఓట్ల కోసం రాజకీయం చేసారని,తాను జీవీఎంసీ కౌన్సిల్ పోరాటం చేసి గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేసానని అన్నారు. అధికారులు అనుమతులు ఇస్తే సహించమని అన్నారు. కాగా ఆమె మాటలు పై అమ్మకం దారులలో కొంతమంది మండి పడుతున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు గతంలో వంటిల్లు అన్నా కాంటీన్ దగ్గర ప్రజా ప్రయోజనాలకోసం ఉపయోగపడే వాకింగ్ ట్రాక్ ఆక్రమించి బాణా చంచా అమ్మకాలు చేసినప్పుడు ఈ విషయం గుర్తుకు రాలేదా అని కొంతమంది ప్రశ్నిస్తున్నారు. అప్పుడు స్థానికులు వద్దన్న అమ్మకాలు జరిపించారు కదా అప్పుడు ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహించేవారు. తనకు వాటా అందలేదని అక్కసుతో స్థానిక ప్రజలను రెచ్చ గొట్టి అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తుందని కొంతమంది విమర్శిన్నారు. అధికారం పోగానే మతి భ్రమించిందని అందుకే ఆమె ఇలా ప్రవర్తిస్తుందని కొంతమంది వాదన. కేవలం తన వాటా కోసమేనని,అంతేకాకుండా కూటమిలోకి రానివ్వలేదని అధికార పార్టీ పై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని తెలుగు తమ్ముళ్లు మండి పడుతున్నారు. ప్రతీ ఏడాదిలాగే అమ్మకాలు కొనసాగిస్తామని అమ్మకం దారులు అంటున్నారు.

## ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా కార్యవర్గ సమావేశం

విశాఖపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ అండ్ ఇంజనీరింగ్ రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ విశాఖపట్నం జిల్లా కార్యవర్గ సమావేశం బుధవారం సాయంత్రం జిల్లా పరిషత్ ప్రాంగణంలో సంఘం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ షేక్ రియాజ్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ఈనెల 27న ఏలూరులో జరిగే రాష్ట్ర సభ సమావేశానికి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో సభ్యులు హాజరు కావాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు చెల్లించవలసిన మెడికల్ రీయింబర్స్మెంట్ తదితర అన్ని పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు గ్రాట్యూటీ, కమ్యుటేషన్ ఇతర ఫ్యాషనరీ బెనిఫిట్స్ అన్నీ తక్షణమే విడుదల చేయాలని పేర్కొన్నారు. కొత్త పీఆర్సీ ని ఏర్పాటు చేసి, తక్షణమే ఐ.ఆర్. ప్రకటించాలని, పెండింగ్ డి.ఎ, డి.ఆర్. బకాయిలు వెంటనే విడుదల చేయాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి యూ.కూర్మారావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్.కృష్ణ కుమార్,డి.ఎస్.కె.ప్రకాష్,వి.వెంకటేశ్వరరావు, పి.సత్యనారాయణ,బాపిరాజు తదితర సభ్యులు పాల్గొన్నారు.



Main tab page 12_Main tab page 12.qxd 10/15/2025 11:27 PM Page 1






## బాణాసంచర అనుమతులు తప్పనిసరి: సిఐ వరప్రసాద్

**గూడెం కొత్త వీధి అక్టోబర్ 15 ప్రభాతవార్త**




మండల కేంద్రంలో మరియు చుట్టుపక్కల గ్రామాలలో దీపావళి బాణాసంచారాల సామాగ్రి విక్రయదారులు అనుమతులు తప్పనిసరి అని గూడెం కొత్త వీధి సిఐ వరప్రసాద్ తెలిపారు. అనుమతి లేకుండా నాసిరకం సామాగ్రితో ప్రమాదాలు ఉన్నాయి కనుక అటువంటివి విక్రయాలు జరిపితే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు.ప్రజలు భద్రత దృష్ట్యా దీపావళి జరిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఏ ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు తెలపాలని కోరారు.

## గురుకుల ఔట్సోర్సింగ్ గురువుల భవితవ్యమేమిటో..!

**- గిరిజన సంక్షేమ శాఖ మంత్రి హామీపైనే ఆశలన్నీ..**

**కొయ్యూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా డీఎస్సీ కొంతమంది నిరుద్యోగులకు మోదాన్ని నింపగా, ఇప్పటికే గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఖేదాన్ని నింపింది. సుమారు 18 సం.గా గి.సం. గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయుల పోస్టులను మెగా డీఎస్సీలో వేకెన్సీ చూపించవద్దంటూ, ఒకవేళ వేకెన్సీ చూపించినప్పటికీ తమ సీనియారిటీకి వెయిటేజీ మార్కులు ఇవ్వాలంటూ గురుకులాల్లో పనిచేస్తున్న 1118 మంది అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు సుమారు 46 రోజులపాటు ఆందోళన కూడా చేపట్టారు. ఇందులో సుమారు 600 మంది ఉపాధ్యాయులు కోర్టును కూడా ఆశ్రయించారు. అయితే వీరిని 2026 ఎకడమిక్ ఇయర్ వరకు కంటిన్యూ చేయాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ప్రభుత్వం ఇవేమీ పట్టించుకోకుండా గురుకులాల్లో అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులు పనిచేస్తున్న పోస్టులను కూడా వేకెన్సీగా చూపించి, మెగా డీఎస్సీ నిర్వహించడం, ఎంపికైన నూతన ఉపాధ్యాయులను ఈ నెల 13న నియమించడం చక చకా జరిగిపోయింది. అయితే ఇప్పుడు గురుకులాల్లో అదనంగా ఉన్న అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎటువంటి ప్రత్యామ్నాయం చూపిస్తుందోనన్న ఉత్కంఠ నెలకొంది. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, కమిషనర్ చొరవ తీసుకొని వీరిని ట్రైబల్ వెల్ఫేర్ పరిధిలోని, వివిధ ఆశ్రమ పాఠశాలల్లోనూ, వివిధ ప్రాథమిక పాఠశాలల్లోనూ నియమిస్తే సమస్య పరిష్కారం అవుతుందని అంతా భావిస్తున్నారు. అదే గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ తదితర పోస్టుల్లోనూ వీరిని నియమించే అవకాశాలు ఉన్నాయన్న చర్చ సాగుతోంది. అయితే ఖిఅవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు ఎటువంటి అన్యాయం జరగనివ్వం ఖి అని భరోసానిచ్చిన గిరిజన సంక్షేమ శాఖ మంత్రి నిర్ణయం పైనే ఈ అవుట్సోర్సింగ్ గురువులంతా ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్నారు.

## జిఎస్టి 2.0పై అవగాహనకు శ్రీకారం చుట్టిన నూక్కడ్ నాటక్

**చింతూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ బుధవారం చింతూరు పర్యటనకు వచ్చారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించి జిఎస్టి 2.0 కు శ్రీకారం చుట్టింది. దానివల్ల బడుగు, బలహీన, పేద వర్గాలకు ఏరకంగా ఉపయోగపడుతుంది. అనే అంశంపై అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చింతూరు ఏకలవ్య పాఠశాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు నూక్కడ్ నాటకాన్ని ప్రదర్శించి ప్రజలకు జీఎస్టీ తగ్గడం వల్ల కలిగిన ఉపయోగాలను కళ్ళకు కట్టినట్టు వివరించారు. గ్రామాలు,పట్టణాల్లో జి ఎస్ టీ తగ్గినా ఇంకా వ్యాపారులు రేట్లు తగ్గించకుండా ఏల అమ్మకాలు జరుపుతారు, సామాన్యులు ఎలా మోసపుతున్నారు, ఎలా రేట్లు తగ్గినట్టు తెలుసుకోవాలి అనే అంశాన్ని క్లుప్తంగా వివరించారు. విద్యార్థుల నాటకాన్ని వీక్షించిన కలెక్టర్ దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మంత్ర ముద్దులు అయ్యారు. ఏకలవ్య పాఠశాల నిర్వాహకులకు విద్యార్థి విద్యార్థులను జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు, కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గించడం వల్ల వ్యవసాయ పనిముట్ల తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు, నిత్యం వాడే కిరణ వంటి వస్తువులపై జేసీ తగ్గడంలో రేట్లు తగ్గాయని ప్రజలు వాటిని అవగాహన చేసుకుని మోసపోకుండా లాభపడాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయడానికి కృషి చేసిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్, మండల స్థాయి అధికారులు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏకలవ్య ప్రిన్సిపాల్ ధలీప్ సింగ్, బాల శ్రీదేవి,అల్లం చాందిని, శైలు రాజ్ కిషోర్, చింతూరు ఎంపీడీవో శ్రీనివాస్ దొర పంచాయతీ కార్యదర్శి జగన్, వివిధ శాఖల అధికారులు అన్న అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బూడిదగడ్డ వాగుపై వంతెన నిర్మించండి మహాప్రభో ..!

**- జిల్లా కలెక్టర్‌ని కోరిన యు.చీడిపాలెం పంచాయితీ గిరిజనులు**

**కొయ్యూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



జిల్లాలోని రంపచోడవరం డివిజన్, అడ్డతీగల మండలం, వీరవరం పంచాయతీ, చాకిరేవుల గ్రామంలో ఇటీవల జరిగిన అధిఖర్మయోగి అభియాన్ కార్యక్రమంలో పాల్గొని, పల్లెనిద్ర చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను మండలంలోని యు. చీడిపాలెం సర్పంచ్ దడాల రమేష్, పలువురు గిరిజనులు కలిసి బూడిదగడ్డ వాగు పై వంతెన నిర్మించాలని కోరారు. మండలంలోని యు.చీడిపాలెం,గొట్టెలపాడు, కంపుమామిడి గ్రామాల ప్రజలు కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి గొట్టెలపాడు గ్రామంలో ఉన్నటువంటి బూడిదగడ్డ వాగు పై నిర్మాణం కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. గత మూడు సంవత్సరాల క్రితం ఈ వంతెన నిర్మాణానికి రూ.2కోట్లు, అలాగే పంచాయితీలో ఈదులబంద, గొందికోట మధ్యలో వాగుకి కూడా రూ.రెండు కోట్లతో నిధులు మంజూరయ్యాయాని, కానీ ఇప్పటికి ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదని, ఈ వంతెనలు నిర్మాణం జరిగితే దాదాపుగా ముప్పై గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని, ఈ సమస్య కారణంగా వర్షకాలంలో వాగులు వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ దడాల రమేష్, మూడు గ్రామాల గిరిజనులు కలిసి కలెక్టర్ కి వివరించారు.

## నిజాయితీగా సేవలందించినందుకు పదోన్నతి

**గూడెం కొత్తవీధి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



గూడెం కొత్త వీధి మండలంలోని గిరిజన సహకార సంస్థలో గూడెం కొత్త వీధి బ్రాంచ్ లో గోడౌన్ ఇన్చార్జిగా పనిచేస్తున్న బండారు వీరభద్ర రావు తన ఉద్యోగరీత్యా నీతి నిజాయితీగా సేవలందించినందుకు గాను సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి లభించింది. నా సేవలను గుర్తించి సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి కల్పించినందుకు గిరిజన సహకార సంస్థ ఎండి కల్పనకుమారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని జిసిసి సంస్థలో అంకిత భావతభావంతో సేవలందించినందుకు గుర్తింపుతో పాటు పదోన్నతులు కూడా లభిస్తాయని ఆయన అన్నారు.ఈ సందర్భంగా స్థానిక జిసిసి సిబ్బంది మరియు పలువురు వీరభద్ర రావు కి అభినందనలు తెలిపారు.

# బధిరులకు సైన్ లాంగ్వేజ్ ద్వారా నైపుణ్యం..

**- జాయింట్ కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ**

**పాడేరు,అక్టోబర్15, ప్రభాతవార్త**



విభిన్న సామర్థ్యాలు కలిగిన వ్యక్తులను, ముఖ్యంగా వినికిడి లోపం ఉన్న వారిని, నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దడం ఎంతైనా అవసరమని ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ అన్నారు. సమాజంలో బధిరుల కోసం ప్రత్యేకమైన సైన్ లాంగ్వేజ్ ఉంటుందని, వారిని పూర్తి నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తయారు చేయవచ్చని బుధవారం స్థానిక కాఫీ క్లబ్ లో నిర్వహించిన జాతీయ ప్రపంచ సంకేతిక దినోత్సవ కార్యక్రమానిక ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ ముఖ్య అతిధికా పాల్గొన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ సైన్ లాంగ్వేజ్ అనేది ఒక నాట్యం లాంటిదని వివరించారు. పూర్వకాలంలో భరతనాట్యంలో మాటలు లేకుండా, కేవలం ముఖ కవళికలు, చేతుల సంజ్ఞల ద్వారానే మహాభారతం, రామాయణం వంటి కథాంశాలను చెప్పేవారని ఉదహరించారు. సైన్ లాంగ్వేజ్‌కు యూనిఫామ్ లాంగ్వేజ్ ఉందని, ఇది ఒక ఆర్టిస్టిక్ టాలెంట్ అని, ఆసక్తి ఉన్నవారు దీనిని నేర్చుకోవచ్చన్నారు. సినీ రంగంలో వినికిడి, మాట లోపం ఉన్న నటి అభినయను ఉదాహరణగా పేర్కొన్నారు. ఆమె సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు వంటి సినిమాల్లో అద్భుతంగా నటించారని తెలిపారు. ఆర్టిస్టిక్ ఫీల్డ్‌లో ఆసక్తి ఉన్నవారికి కాంటాక్ట్‌లు ఏర్పాటు చేయడానికి తాము బాధ్యత తీసుకుంటామని వక్త హామీ ఇచ్చారు.

ఉపాధి అవకాశాల గురించి మాట్లాడుతూ, కొన్ని ప్రముఖ సంస్థలైన కేఎఫ్‌సీలు, మెక్‌డొనాల్డ్స్ వంటివి కంప్లీట్‌గా సైన్ లాంగ్వేజ్ బేస్డ్‌గా డెలివరీలు, ఆర్డర్స్ తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ తరహా విధానాన్ని ఐటీడీఏ ప్రాంతంలో కూడా ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉంటే, సైన్ లాంగ్వేజ్ ఆధారంగా ఆర్డర్లు ఇవ్వడం, తీసుకోవడం వంటి కార్యకలాపాలను నిర్వహించవచ్చన్నారు. ఇంట్లో ఉన్న బధిరులకు ఈ సైన్ లాంగ్వేజ్ నేర్పిస్తే, వారు తమ భావాలను వ్యక్తపరచడానికి వీలవుతుందని, కాబట్టి అందరూ దీనిని నేర్పించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు బధిరుల కోసం ప్రత్యేకమైన సైన్ లాంగ్వేజ్ (చిహ్నాలతో ఉన్న) గోడ ప్రతిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచలకులు కవిత, జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు, పీ ఏ సి ఎస్ చైర్మన్ డప్పోడి బుజ్జి వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శిశువుకు పాలు పట్టే సమయంలో జాగ్రత్తలు పాటించాలి

**రాజవొమ్మంగి, అక్టోబరు 15, ప్రభాతవార్త**



శిశువుకు పాలు పట్టే సమయంలో తగు జాగ్రత్తలను పాటించాలని అమినాబాద్ యం. ఎల్. హెచ్. పి కుమారి అన్నారు. బుధవారం అమినాబాద్ కాలనీ గ్రామ అంగన్వాడీ కేంద్రం.. 2 లో ఇమ్యూనైజేషన్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా యం. ఎల్. హెచ్.పి. కుమారి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పెరట్లో కూరగాయలు పెంపకాన్ని ప్రతీ ఇంటా చేసుకోవాలన్నారు. మునగాకు చాలా మంచిదని అన్నారు. చిన్నారులకు క్రమం తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలను వేయించాలన్నారు. ఈకార్యక్రమంలో యం. ఎల్. హెచ్. పి కె. కుమారి, ఏ. ఎన్. యం. డి. మల్లేశ్వరి, కొప్పు శేషారత్నం, మహిళా పోలీస్ వై. లోవకుమారి, అంగన్వాడీ వర్కర్ వి. చెల్లయ్యమ్మ, ఆశ వర్కర్స్ ఆర్. జమున, సి. హెచ్. వెంకటలక్ష్మి, గర్భిణీ లు, బాలింతలు, చిన్నారులు, పాల్గొన్నారు

## డిపోలకు సక్రమతూనికలుతో సరుకులు అందించాలి..!

**- తహసిల్దార్ ప్రసాద్‌కు రేషన్ డీలర్ల ప్రత్యేక వినతిపత్రం**

**కొయ్యూరు,అక్టోబర్ 15, ప్రభాతవార్త**



ఈ నెల నుంచి రేషన్ షాపులు ఆన్లైన్ అవడం వలన ఎం.ఎల్.ఎస్ పాయింట్ నుంచి సక్రమ తూనికలతో బియ్యం, నిత్యవసర సరుకులు సకాలంలో అందించాలని మండల రేషన్ డీలర్లు బుధవారం తాసిల్దార్ ప్రసాద్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా డీలర్లు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల నుంచి రేషన్ డిపోలను ఆఫ్లైన్ నుండి ఆన్లైన్ చేయడం హర్షించదగ్గ విషయమే అన్నారు. అయితే డిపోల అన్నిటికీ నిత్యవసర సరుకులు తూనికల్లో తేడాలు లేకుండా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రేషన్ డీలర్లు ఎస్వెచ్జి గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## హైడ్రో విద్యుత్ ప్రాజెక్ట్‌పై ప్రభుత్వ వైఖరి స్పష్టం

**- నెల 17న తలపెట్టిన మహాధర్నాకి ఎటువంటి అనుమతులు లేవు**

**- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్**

**పాడేరు,అక్టోబర్15, ప్రభాతవార్త**



ఈ నెల 17న తలపెట్టిన మహాధర్నకి ఎటువంటి అనుమతులు లేవని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన, ప్రజలను రెచ్చగొట్టి ఆందోళనకు జరిపిన యెడల చట్ట రిత్య శిక్షార్హులు అవుతారని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ హెచ్చరించారు. ఎస్పీ స్థానిక మీడియాతో మాట్లాడుతూ హైడ్రో విద్యుత్ ప్రాజెక్ట్ కు సంబంధించి మంత్రి గుమ్మడి సంధ్య రాణి ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ఏవిధంగా ఉందో ప్రకటించడం జరిగిందనీ ఎస్పీ తెలిపారు. ప్రభుత్వం గిరిజన సమాజాలకు ఎటువంటి నష్టం కలిగించే పనులు చేయదని మంత్రి స్పష్టం చేసిన విషయాన్ని ఎస్పీ గుర్తు చేశారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారన్నారు. అయినప్పటికీ ఇలా ధర్నాలు చేయడం వలన, ఆ ప్రాంతపు ప్రజలుకు నష్టం కలుగుతుండని ఎస్పీ అన్నారు. "తప్పుడు ప్రచారం తో ప్రజలను తప్పుడు దారిలో తీసుకు పోయేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని ఎస్పీ హెచ్చరించారు. ప్రాజెక్ట్ గురించి అసత్య ప్రచారం చేసి, ప్రజలలో భయం మరియు గందరగోళాన్ని పెంచే ఏ వ్యక్తి లేదా సంస్థ అయినా చట్టపరమైన చర్యలకు గురి అవుతారన్నారు. ఈ నెల 17న తలపెట్టిన "మహాధర్న" కి ఎటువంటి అనుమతులు లేవని, ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన, ప్రజలను రెచ్చగొట్టి ఆందోళనకు జరిపిన యెడల చట్ట రిత్య శిక్షార్హులు అవుతారని ఎస్పీ స్పష్టం చేసారు.

## పాడేరు హిల్స్..వాసవి క్లబ్ పాడేరు వనిత క్లబ్ ఆద్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**పాడేరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గుడ్ విల్ విజిట్స్ వాసవి క్లబ్ పాడేరు హిల్స్, వాసవి క్లబ్ పాడేరు వనిత క్లబ్ పాడేరు. వనిత మొద మాంబ పాడేరు వారి ఆధ్వర్యంలో శ్రీ మోదకొండమ్మ అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో మహిళలకు చీరలు పంపిణీ చేసారు. అమ్మవారి ఆలయంలో అన్నదాన కమిటీకి రైసు నిత్యవసర సరుకులు అందజేసారు.అలాగే జూనియర్ కాలేజీ ఆవరణలో. సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ చేసారు. మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ, సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ. మరియు డొక్కా సీతమ్మ. సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ. విగ్రహ నిర్వహించారు.విగ్రహాలను ఏర్పాటుకు దాతలు. శ్రీనాథ్ శ్రీను. వాళ్ల తండ్రి శ్రీనాథ్ జగ్గారావు. తల్లి శ్రీనాథ రమణమ్మ. మనమడు. శ్రీనాద్ హీమ కుమార్. జ్ఞాపకార్థం. ఏర్పాటు చేయడం జరిగింది. అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ వాసవి మాత అమ్మవారి దర్శనం. అమ్మవారి గుడిలో ఒక బీరువా బహుకరణ. శ్రీనాథ్ శ్రీను వల అమ్మ నాన్న జ్ఞాపకార్థం అందజేశారు. గుడి ప్రాంగణంలో వృద్ధులకు చీరలు బియ్యం పంపిణీ శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి దర్శనం, రాజరాజేశ్వరి గుడికి మరియు. శివపార్వతుల విగ్రహాలను దాతలు. ఉప్పల వెంకటరత్నం. సత్యవరపు రామచంద్రరావు. టైల్స్ షాపు నాని వీరి ఆర్థిక సహాయంతో అమ్మవారి గుడికి స్టీల్ గేట్లు వేయించారు. కాలేజీ పిల్లలకు నాట్ పుస్తకాలు పెన్స్ ఇవ్వడం జరుగుతుంది. ముఖ్య అతిథి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కొల్లూరు పార్వతి, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్. శ్రీనాధు శ్రీను. సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఉడా తినాధరావు. ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్. సత్యావరపు సోమరాజు. మరొక ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పుట్టా నానాజీ. ఉప్పల వెంకటరత్నం. మరియు మరొక ఇన్చార్జి శ్రీనాథ్ శిరీష. మరియు రీజన్ చైర్పర్సన్ పుట్టా నానాజీ. జోన్ చైర్ పర్సన్ పుట్ట మాధవి. రీజనల్ సెక్రెటరీ శ్రీనాథ్ మని. ప్రెసిడెంట్ పి సంతోష్. శ్రీనాదు మణి. డి .మధు డి ప్రసన్న.సెక్రెటరీ ఎస్ రమేష్. కే సురేష్ ,ఎస్ శ్రావణి, ఐ క్రాంతి కోశాధికారి ఎస్ అప్పారావు. ఎస్ రూపా వతి, కే దేవి క్లబ్ మెంబర్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## మూడు జిల్లాల్లో యూకలిప్టస్ కలప వేలం ద్వారా రూ. 1,255 కోట్ల ఆదాయం..

**- రీజినల్ మేనేజర్ శ్రీకంఠనాద్ రెడ్డి**

**రాజవొమ్మంగి, అక్టోబరు 15, ప్రభాతవార్త**



రాజమండ్రి రీజయన్ పరిధిలో గల రాజమండ్రి, అల్లూరి, ఏలూరు జిల్లాల్లో ఏ. పి. ఎఫ్ డి. సి సంస్థ ద్వారా 2013 సం. నుండి ఇప్పటి వరకూ పెరిగిన యూకలిప్టస్ వనాలు వేలం ద్వారా రూ. 1,255 కోట్ల 60 లక్షలు ఆదాయం సంస్థ కు వస్తున్నట్లు రీజినల్ మేనేజర్ శ్రీకంఠనాద్ రెడ్డి తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండలంలో 2013 సం.అమినాబాద్ ప్లాంటేషన్, 2007 సం. దూసరపాము ప్లాంటేషన్ లను అయన పరిశీలించారు. అనంతరం రాజవొమ్మంగి కార్యాలయం భవనాన్ని చూసి మరమ్మత్తులను చేయించాలని ప్లాంటేషన్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ ను ఆదేశించారు. తదుపరి ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ అల్లూరి, రాజమండ్రి, ఏలూరు జిల్లాల్లో 2, 820 హెక్టార్లు లో 1లక్షా 46 వేల టన్నుల దిగుబడికి రూ. 1,255 కోట్ల 60 లక్షలు టెండర్ జరుగగా ఇప్పటికి 574 హెక్టార్లలో 36 వేల 800 టన్నులు మాత్రమే కలప రవాణా సాగిందని అన్నారు. టన్నుకు రూ. 8,600 టెండర్ ధర అని వెల్లడించారు. కలప టెండర్ కు ముందు డివిజనల్ మేనేజర్, రీజినల్ మేనేజర్ స్థాయిల్లో పరిశీలన చేస్తామని అన్నారు. 100 చెట్లు శాంపిల్ గా వివిధ సైజుల్లో తీసి వాటిని తొలగించి తొక్క తీసి తూకం వేయగా వచ్చిన బరువు ఆధారంగా తోటలకు టెండర్ పిలువడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో రీజినల్ మేనేజర్ శ్రీకంఠనాధ్ రెడ్డి, రాజమండ్రి డి. యం లు సత్యకళ, సత్య, రాజవొమ్మంగి ప్లాంటేషన్ మేనేజర్ రాజేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం: ఎమ్మార్వో హెచ్.అన్నాజీరావు

**గూడెం కొత్త వీధి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**




మండలంలో గత 8 రోజులుగా కొనసాగుతున్న కాఫీ రైతుల నిరాహార దీక్షను విరమించాలంటూ గూడెం కొత్త వీధి తహసిల్దార్ హెచ్.అన్నాజీ రావు విజ్ఞప్తి చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కాఫీ మొక్కలు నష్టపరిహారం చెల్లింపునకు సంబంధించిన డిమాండ్ నోటీసులను నేషనల్ హైవే అధికారులకు పంపించారనీ,ఈ మేరకు త్వరలోనే రైతులకు నష్టపరిహారం చెల్లింపు దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. అయితే గతంలో ప్రకటించిన విధంగా కాకుండా కాఫీ రైతుల కు నష్టపరిహారం చెల్లింపు విషయంలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన పంటైన కాఫీ మొక్కలు కోల్పోవడంతో రైతులకు ఆధారం పోయిందని అయితే కాఫీ రైతులకు తక్కువ పరిహారం అందించడం భావ్యం కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## విశాఖను ప్రపంచం చూసేలా కృషి చేసిన కూటమి ప్రభుత్వం

**రాజవొమ్మంగి, అక్టోబరు 15, ప్రభాతవార్త**



ఏ. పి. లో కొత్త పారిశ్రామిక విధానం తీసుకొని వచ్చి అభివృద్ధి వైపు దూసుకుపోతున్న విశాఖ మహానగరాన్ని ప్రపంచ మంతా చూసేలా చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐ. టి మంత్రి నారా లోకేష్ ప్రజల మన్ననలను అందుకొంటున్నారని ఏపి ఐ.ఐ సీ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అన్నారు.వచ్చే ఐదు సంవత్సరాలలో ప్రపంచ దిగ్గజ సంస్థ గూగుల్ వైజాగ్ లో 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి అంటే దాదాపు గా 1,40,000 పెట్టుబడి పెట్టేందుకు ఈరోజు మ్యూచువల్ అగ్రిమెంట్ చేసుకుందన్నారు. విశాఖలో గగూల్ డేటా సెంటర్ స్థాపించడం రానున్న రోజుల్లో ప్రతీ ఏటా పది వేల కోట్ల రూపాయల పైగా రాష్ట్రానికి ఆదాయం సమకూరనుందన్నారు. వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లక్షల మందికి పరోక్ష ఉపాధి లభించనుందన్నారు. ఏపీఐఐసీ నుంచి వాటికి కావలిసిన మౌళిక వసతులు భూ కేటాయింపులు జరుగుతున్నాయని తెలిపారు. విశాఖ లో 99 పైసలకే ఎకరం భూమి ఇచ్చేస్తున్నారు రూపాయికి ఇడ్లీ అయినా వస్తుందా అలాంటిది ఎకరం భూమి ఇచేస్తారా అని దుష్ప్రచారం చేసిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు రాష్ట్రం లో జరుగుతున్న అభివృద్ధికి ముక్కున వేలు వేసుకుని తన మాటల్ని వెనక్కి తీసుకుని ఇప్పటికైనా మారి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఏ పి. ఐ. ఐ. సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు అన్నారు.

## విద్యార్థినులు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలి

**రాజవొమ్మంగి, అక్టోబరు 15, ప్రభాతవార్త**



విద్యార్థినులు సోషల్ మీడియా లో వచ్చే సందేశాలు పట్ల జాగ్రత్తగా ఉండాలని జడ్డంగి సచివాలయం మహిళా పోలీస్ కె. వీరలక్ష్మి సూచించారు. బుధవారం జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో హెచ్. యం. వారాతి శైలజ అధ్యక్షతన బాలికల సామాజిక.. విద్యాపరమైన హక్కులపై కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వీర లక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థినులు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించా లన్నారు. పొక్స చట్టం, శక్తి యాప్ పై వివరించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై వివరించారు. ఉన్నత స్థాయి చదువులకు పదోతరగతి మార్కులు కీలకమన్నారు. పదోతరగతి అయిన వెంటనే వివాహం చేస్తామని అంటే తనకు తెలియజేయాలని వీరలక్ష్మీ అన్నారు. జడ్డంగి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో కూడా కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో హెచ్. యం వారాతి శైలజ, ప్రసన్న కుమారి, వెంకటరత్నం, అంగన్వాడీ వర్కర్స్ బి. కనకరత్నం, ఇ. జానకమ్మ, యం. చిన్నమ్ములు, కె. చిన్నారి, టీచర్స్ రూబీవసంత, దేవుడమ్మ, విద్యార్థినులు పాల్గొన్నారు

Main tab page 7_2_Main tab page 7_2.qxd 10/15/2025 11:27 PM Page 1






## పేద రోగులు ప్రాణాలు గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం

**అనకాపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**




పేద రోగులు పాలిట ఆరోగ్య ప్రదాయిని అయిన ఆరోగ్యశ్రీ సేవలు 6 రోజులుగా ఆంధ్ర రాష్ట్రంలో నిలిపివేయడం దుర్మార్గమని సిపిఐ నేతలు వై.ఎన్.భద్రం, తాకాసి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు, కోరుభిల్లి శంకర్రావు, మత్తుర్తి సూరిబాబు తీవ్రంగా విమర్శించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ఆసుపత్రులకు బిల్లులు చెల్లించని కారణంగా ఆరు రోజులుగా సేవలను నిలిపివేయడంతో అత్యవసరంగా ఆపరేషన్ చేయవలసిన క్యాన్సర్, గుండె జబ్బులు తదితర వ్యాధులతోబాధపడుతున్న రోగులు వైద్యం అందక మృత్యువుతో పోరాడుతున్నారని వారు వాపోయారు. కూటమి ప్రభుత్వానికి పేద రోగుల ప్రాణాలు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ సేవలు నిలిచిపోయి ఆరు రోజులు గడుస్తున్నా కనీసం ఆసుపత్రి వర్గాలతో చర్చలు జరపడానికి కూడా ప్రభుత్వం పూనుకోకపోవడం చూస్తే పేద ప్రజలకు ఎంతో మేలు చేసే ప్రతిష్టాకరమైన"ఆరోగ్యశ్రీ "పథకాన్ని ఎత్తివేయాలని చూస్తుందని వారు ఆరోపించారు. గత ప్రభుత్వంపై ప్రజలకు వ్యతిరేక రాడానికి ఐదు సంవత్సరాలు పట్టగా కూటమి ప్రభుత్వంపై ఏడాది కాలంలోనే వ్యతిరేకత వచ్చిందని. ప్రజల్లో ఆగ్రహ జ్వాల తగిలితే కూటమి ప్రభుత్వం కూలిపోవడం ఖాయమని వారు హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం కలుగజేసుకొని ఆరోగ్యశ్రీని పునరుద్ధరించి వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని లేకుంటే కూటమి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## భూమి రీసర్వే ప్రక్రియ తర్వాత డాటా జాగ్రత్తగా నమోదు చేయాలి

### - రీ సర్వే పనులను పరిశీలించిన రీసర్వే నోడల్ అధికారి

**పాయకరావుపేట అక్టోబర్ 15, ప్రభాతవార్త**





భూమి రీ సర్వే ప్రక్రియ తర్వాత సంబంధిత భూమి డాటా జాగ్రత్తగా నమోదు చేయాలని భూమి రికార్డుల సర్వే అండ్ సెటిల్మెంట్ విభాగం హెడ్ క్వార్టర్ డిప్యూటీ డైరెక్టర్, పార్వతీపురం, అనకాపల్లి,కాకినాడ జిల్లాల రీ సర్వే నోడల్ అధికారి కే.సూర్యరావు సర్వే సిబ్బందిని ఆదేశించారు.మండలంలోని కుమారపురంలో జరుగుతున్న రీ సర్వే పనులను బుధవారం ఆయన స్థానిక తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు సహా జిల్లా సర్వే అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన కుమారపురం రెవెన్యూ గ్రామాలలో జరుగుతున్న రీ సర్వే పనుల తీరును పరిశీలించారు. సర్వే పనుల నాణ్యత, రీ సర్వేల తీరు తెన్నుల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సర్వే సిబ్బంది ద్వారా రోజువారీ సర్వే నోటీసులు గ్రామంలోని రైతులందరికీ సక్రమంగా అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.రీ సర్వేకు సంబంధించి రైతుల వద్ద ఉన్న నోటీసులను తీసుకొని పరిశీలించారు. భూమిపై హాజరైన రైతుల నుండి డాక్యుమెంటేషన్ ప్రక్రియ ఏ విధంగా జరుగుతున్నదనే దానిమీద తీక్షణంగా పరిశీలించారు. ఇందులో భాగంగా డిప్యూటీ డైరెక్టర్ సూర్యరావు రైతుల వద్ద వున్న దస్తావేజులన్నింటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భూమి రీ సర్వే పనులు పారదర్శకంగా ఉండాలని సూచించారు. భూమ్మీద సర్వే సమయంలో ప్రధానంగా రెండు కీలక సూచనలు ఇచ్చారు. ఇందులో ప్రధానంగా రైతులకు భూములు ఎలా దఖలు పడ్డాయనే దానిమీద భూమి మీద ఉన్న రైతు వద్ద డాక్యుమెంట్లు సహా వీఆర్వోల వద్ద ఉన్న రికార్డులను పరిశీలించాలన్నారు. భూమి సర్వే ప్రక్రియ పూర్తయిన తర్వాత డాటా ఎలా పొందుపరుస్తున్నారనే దానిమీద మండల సర్వేయర్ పొడకట్ల సత్తిబాబు సహా రి సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డాక్యుమెంటేషన్ కలిగి ఉన్న రైతులు భూమిపై ఉండి, దస్తావేజులు ఉన్నప్పటికీ వెబ్ ల్యాండ్ లో వివరాలు లేకపోతే,అదే రోజు మ్యుటేషన్ (మార్పు) చేసి, యాజమాన్య హక్కు (రికార్డ్ ఆఫ్ రైట్స్) నిబంధనల ప్రకారం మ్యుటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.అలాగే పిత్రార్జితం నుండి సాగు చేసుకుంటున్న రైతులు భూమి మీద ఉండి, పిత్రార్జితం నుండి సాగు చేసుకుంటున్నప్పటికీ ఆన్లైన్ లో వివరాలు నమోదు కాకపోతే నిబంధనల ప్రకారం మ్యుటేషన్ చేయాలని సంబంధిత వీఆర్వో డిప్యూటీ డైరెక్టర్ సూర్యారావు ఆదేశించారు.అలాగే రోజువారీ ప్రగతి,లక్ష్యం మేరకు ముందుగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం రీ సర్వే పనులను పూర్తి చేయాలని భూమి రికార్డుల సర్వే అండ్ సెటిల్మెంట్ విభాగం హెడ్ క్వార్టర్ డిప్యూటీ డైరెక్టర్,3 జిల్లాల రీ సర్వే నోడల్ అధికారి కే. సూర్యరావు సర్వే సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెం టజిల్లా సర్వేయర్ గోపాలరాజు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే కె.బంగారు దేవి, తహసిల్దార్ ఎస్ఏ మహేశ్వరరావు, మండల సర్వేయర్ పొడకట్ల సత్తిబాబు, వీఆర్వో సహా రీ సర్వే బృందాలు పాల్గొన్నాయి.

## రాజయ్యపేటలో మోహరించిన పోలీసు బలగాలు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



బల్క్ డ్రగ్స్ పార్కు ప్రక్రియ తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ మండలంలోని రాజయ్య పేట మత్స్యకారులు చేస్తున్న ఆందోళనలో భాగంగా ముందస్తు చర్యలో భాగంగా పెద్ద ఎత్తున పోలీసు బలగాలు మోహరించారు. నక్కపల్లి మండల మొదలుకొని రాజయ్యపేట గ్రామం వరకు పెద్ద ఎత్తున పోలీసులు అలజడి కనిపించడంతో పెద్ద చర్చనీయాంసం అవుతుంది. బుధవారం జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మత్స్యకారులతో ముఖాముఖిగా మాట్లాడుతానని చెప్పిన సందర్భంగా గత పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని పోలీసు బలగాలను సిద్ధం చేశారు. అనివార్య కారణాల కారణంగా కలెక్టర్ కార్యక్రమం రద్దు కావడంతో ఊపిరి పీల్చుకున్న పోలీసులు వెనుకకు వేసి అడుగు మళ్లీ ముందుకు వేసి ముందస్తు చర్యలో భాగంగా ఎక్కడ ఎటువంటి అవాంఛనమైన సంఘటన జరగకుండా ఉండేటట్లు బలగాలు సిద్ధమయ్యారు. నక్కపల్లి తో పాటు ఎక్కడ చూసినా పోలీసులే కనిపిస్తున్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్, డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాస్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

## డిఎల్ పురంలో రీ సర్వే భూములు పరిశీలన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని డిఎల్ పురంలో సర్వే జరిగిన భూములను బుధవా రం డిప్యూటీ డైరెక్టర్, సర్వే సెటి ల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ విజయవాడ వారు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే, అనకాపల్లి, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే నర్సీపట్నం మూడు జిల్లాల రీ సర్వే నోడల్ ఆఫీసర్ లతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామం లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన గ్రామంలో జరిగిన రీ సర్వే వివరములు రీ సర్వే టీమును అడిగి తెలుసుకున్నారు. రైతులతో కలిసి నోటీసులు ఇస్తున్నారా అని అడిగారు. అలాగే రీఈసర్వే సిబ్బంది రికార్డ్ వరకు ఏ విధంగా చేస్తున్నారు అనేది అడిగి తెలుసుకున్నారు. అడంగల్ నందు ఉన్న రైతులు భూమి మీద ఉన్న రైతులు వివరములు సరిగ్గా ఉన్నాయా లేదా అని రిజర్వేషన్ సిబ్బందిని అడిగి తెలుసుకోమన్నారు. రీ సర్వేలో సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండల సర్వేయర్ పొడగట్ల సత్తిబాబు ఉన్నారు.



# హస్త కళాకారులకు తోడుగా కూటమి ప్రభుత్వం..

### - ఆధునిక పరిజ్ఞానాన్ని కూడా శిక్షణ నిచ్చే ఏర్పాట్లు.. ఎమ్మెల్సీ నాగబాబు..









**ఎలమంచిలి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**

మండలంలోని ఏటుకొప్పాక గ్రామంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి షేకిలపాలెం వద్ద నుండి నాగబాబుకు భారీ స్వాగత ఏర్పాటు చేశారు జనసేన నాయకులు. ఏటికొప్పాక గ్రామ ప్రజలు ఎమ్మెల్సీ నాగబాబుకు సాదర స్వాగతం పలికారు. అనంతరం లక్క బొమ్మలను హస్త కళాకారులు తయారు చేయు విధానాన్ని పరిశీలించారు. ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్సీ నాగబాబు మాటాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు ఏటికొప్పాక గ్రామాన్ని సందర్శించినప్పుడు హస్త కళాకారులకు పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఏర్పడ్డాక అన్ని విధాల ఆదుకుంటామని మాట ఇచ్చానని మాట ఇచ్చిన ప్రకారం నేడు ఏటికొప్పాక గ్రామాన్ని పర్యటిస్తున్నానని తెలిపారు. హస్త కళాకారులకు ప్రధానంగా అంకుడు కర్రను ఉత్పత్తి చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అనేక చర్యలు చేపట్టారని, అటవీ శాఖ ద్వారా నర్సరీలోని సుమారు రెండువేల ఎకరాలలో అంకుడు కర్రను ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఈ అంకుడు కర్రకు సోలార్ ద్వారా ఉత్పత్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు స్థానికఎమ్మెల్యే సుందర విజయ కుమార్ ఎంతో శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక పరిజ్ఞానంతో రానున్న రోజుల్లో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించేందుకు హస్త కళాకారులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఏటికొప్పాక హస్త కళాకారుల గురించి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హస్త కళాకారులకు చేదోడుగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే జాతీయస్థాయిలో హస్త కళాకారులు గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 32వ రోజుకు చేరిన మహా శాంతియుత దీక్ష.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**




రాజయ్య పేట వద్ద ఏర్పాటు చేయబోతు న్నబల్క్ డ్రగ్ పార్క్ రద్దు చెయ్యాలి కోరుతూ మత్స్యకారులు చేస్తున్న శాంతియుత దీక్షలు బుధవారం నాటికి32వ రోజుకి చేరుకున్నాయి. మద్దతుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, సిపిఎం, ఏపీ మత్స్యకార సంఘాల పాల్గొని బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తే తీవ్రమైన కాలుష్యం వెదజల్లడం వల్ల మత్స్య సంపద,పచ్చని పంట పొలాలు తీవ్రంగా దెబ్బతింటాయని అన్నారు. దీనివల్ల మత్స్యకారులు రైతులు తీవ్రంగా నష్టపోయి జీవన మరణ సమస్యతో బాధపడతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బల్క్ డ్రగ్స్ పార్క్ రద్దు చేయాలని దీక్షలో పాల్గొన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీసం రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, పూర్తిస్థాయిలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మత్స్యకారుల పరిస్థితులు విన్నారని, బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేసే వరకు పోరాటాలు కొనసాగిద్దామని, మీకు అండగా ఉంటామని అన్నారు. పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి దృష్టి కూడా తీసుకెళ్లడం జరిగిందని రామకృష్ణ చెప్పారు. అనకాపల్లి జిల్లా జిల్లావ్యాప్తంగానే కాకుండా రాష్ట్రవ్యాప్త ఆందోళనకు చేపడతామని మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంల సిపిఐ జిల్లా సమితి సభ్యులు బి.బాబ్జి ,సిపిఎం ఎం రాజేష్ ,ఏపీ మత్స్యకార సంఘం నాయకులు రాష్ట్ర అధ్యక్షులు కర్రి.చంద్ర శేఖర్, నాయకులు సత్తిబాబు, ఎరుపల్లి నగేష్ ,మత్స్యకార నాయకులు నానాజీ, సోమేష్, షోమీ, మహేష్, పీక్కి స్వామి, అప్పలరాజు, సూరి, తాతీలు , కాశి ,సర్పంచ్ తల్లా భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## అతిపెద్ద డేటా సెంటర్ గూగుల్ రాంబిల్లికి రావడం అదృష్టం

### - ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

**ఎలమంచిలి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



పట్టణములోనే జిల్లా పరిషత్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ మాట్లాడుతూ మంగళవారం ఢిల్లీలో విశాఖ పట్నంలో గూగుల్ డేటా సెంటర్‌కు సంబంధించిన ఒప్పందాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తి చేసుకున్న సందర్భముగా ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. దేశంలోనే అతిపెద్ద పెట్టుబడులు గల గూగుల్ విశాఖపట్నం రాంబిల్లిలో ఏర్పాటు చేయను ఇది ఒక పెద్ద గేమ్ చేంజర్ కాబోతుందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ కు జిల్లా ఇన్చార్జి మంత్రులకు, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నుండి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలో, నిర్మాణాలు జరుగుతూ ఉంటే, అవగాహన రహిత్యం అసూయతో ప్రతిపక్ష నాయకులు రగిలిపోతున్న ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ఏదైనా విషయం తెలుసుకునే మాట్లాడాలని అన్నారు. పెద్దపెద్ద సంస్థలు పెట్టుబడులతో మన నియోజకవర్గానికి వస్తూ నియోజకవర్గంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు ఏర్పడే విధంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వాన్ని అభినందించాలని అన్నారు. రానున్న రోజుల్లో మరికొన్ని భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టడానికి కొన్ని పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పెద్దపెద్ద పరిశ్రమలను తీసుకురావడానికి కృషి చేస్తున్నారని వారు అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గాన్ని ఏదైనా కంపెనీ కోసం భూమి కావాలంటే అనుకుంటే దానికి కోసం అన్ని ఏర్పాట్లు చేయడానికి నియోజకవర్గం ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలోని జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పిఎసిఎస్ చైర్మన్ గోపీనాథ్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవం పాల్గొన్న ఎమ్మెల్యే

**ఎలమంచిలి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



పట్టణములోని గుర్రప్ప కళ్యాణమండపంలోని ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసోత్సవం ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లు ప్రోత్సహించాలని, ఆరోగ్యకరమైన అల్పాహారం అలవాటు చేసుకోవాలని అయిష్టత చూపకూడదని, పిల్లలను అతిగా తిననవ్వొద్దని, తినేటప్పుడు పరధ్యానం వినోదం మాన్పించాలని, శారీరక శ్రమ ఉండాలని, మొదటి 1000 రోజులు శిశువు అభివృద్ధికి అత్యంత కీలకమని, తల్లిపాలు ప్రాణాలను రక్షిస్తాయని, గర్భిణీ స్త్రీల కోసం సమతుల్య ఆహారం తీసుకోవాలని అన్నారు. నవజాతి శిశువు 0 నుండి 6 నెలలకు పిల్లల కోసం ప్రత్యేకంగా తల్లిపాలు ఇవ్వాలని, పుట్టిన గంటలోపు తల్లిపాలును ప్రారంభించాలని, శిశువు 6 నెలల నుండి 24 నెలల కోసం అనుబంధ ఆహారం ప్రారంభించాలని ఆరు నెలల వయసులో మృదువైన ఆహారాన్ని ఇవ్వాలని అన్నారు. వయసు పెరిగే కొద్దీ ఆహారపు పరిమాణం రకాలు పెంచుకుంటూ ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు ప్రాజెక్ట్ డైరెక్టర్ అధికారి సూర్యలక్ష్మి, సిడిపిఓ, ఇంద్రాదేవి,ప్రాజెక్ట్ సూపర్వైజర్, కూటమి నాయకులు గొర్ల నానాజీ, కరణం రవికుమార్, ఊట కూటి రమేష్ నాయుడు, జనసేన టిడిపి బిజెపి నాయకులు పాల్గొన్నారు.



## లోకేష్ కృషి తోనే గూగుల్ రాక..భారీగా బాణాసంచా పేల్చిన టీడీపీ శ్రేణులు

**అనకాపల్లి, అక్టోబర్ 15, ప్రభాతవార్త**



యువతకు ఉపాధి కల్పించాలనే సంకల్పంతో ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కృషి తోనే విశాఖ లో గూగుల్ సంస్థ ఏర్పాటు అవుతుందని శాసనమండలి మాజీ సభ్యులు బుద్ద నాగ జగదీశ్ అన్నారు. ఈ సందర్భంగా జగదీశ్ ఆధ్వర్యంలో భారీ బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహర్నిశలు 12 నెలల పాటు శ్రమించి నేషనల్ పాలసీని మార్పులు చేయించి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన గూగుల్ డేటా సెంటర్ రాకకు మార్గం సుగమం చేసారని, 2 లక్షల మందికి ఉపాధి కల్పించే సంస్థతో ఢిల్లీలో ఎంవోయు కుదుర్చుకున్నారని అన్నారు. దేశంలోనే 15 బిలియన్ డాలర్ల ఎఫ్ డి ఐ ఇదే తొలిసారి అని, అభివృద్ధి వికేంద్రీకరణ మాటలకే పరిమితం చేయకుండా శ్రీకాకుళం నుండి చిత్తూరు వరకు ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ప్రపంచం మొత్తం నేడు సిటీ ఆఫ్ డెస్టినీ వైపే చూస్తుందని, నాడు హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ నేడు విశాఖపట్నంలో గూగుల్ క్లౌడ్ సంస్థ తో మన ప్రభుత్వం ఒప్పందం శుభపరిణామని, ప్రపంచంలోనే అమెరికా తర్వాత అతి పెద్దది, దేశంలోనే తొలి ఏఐ హబ్ ను గూగుల్ క్లౌడ్ సంస్థ విశాఖలో ఏర్పాటు చేయబోతుందని అన్నారు. ఈ డేటా సెంటర్ ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు వ్యవసాయం వైద్య విద్యారంగాలు మెరుగుపడతాయని అన్నారు. ఈ సెంటర్ ద్వారా 12 దేశాలకు నేరుగా కంప్యూటర్ డేటా పంపేందుకు, బ్రాడ్ బ్యాండ్ వేగాన్ని పెంచేందుకు సముద్ర గర్భ కేబుల్ వ్యవస్థను గూగుల్ విశాఖలో ఏర్పాటు చేయనున్నారని అన్నారు. దేశం మొత్తం గర్వించే సంస్థ రాష్ట్రానికి వస్తే దేశవ్యాప్తంగా అందరూ ప్రశంసిస్తుంటే వైసిపి నేతలు స్వాగతించకుండా గూగుల్ క్లౌడ్ సంస్థకు భూములు ఇవ్వకుండా అడ్డుపడి, ఆ సంస్థపై కూడా తప్పుడు ప్రచారం చేసేందుకు కుట్రలు చేయడం దుర్మార్గమని మండిపడ్డారు.

## గూగుల్ డేటా సెంటర్ ఒప్పందం ఒక చరిత్ర "కొప్పిశెట్టి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**




విశాఖ నగరంలో గూగుల్ సంస్థ భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ ని ఏర్పాటు చేయడం రాష్ట్రానికి ఒక చారిత్రాత్మక పరిణామం అని, ఇది ఒక చరిత్రని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,విద్యా శాఖ మంత్రి లోకేష్ లు ఆధ్వర్యంలో ఢిల్లీలో ఏపీ ప్రభుత్వానికి గూగుల్ సంస్థకు మధ్య కుదిరిన ఒప్పందం పట్ల ఐటీ విశ్వ నగరంగా విశాఖ రూపురేఖలు దిద్దుకోవడానికి సిద్ధంగా ఉండడం సంతోషదాయకమని అన్నారు. ఈ సందర్భంగా నక్కపల్లిలో థాంక్యూ సీఎం.. థాంక్యూ లోకేష్ ..థాంక్యూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ..థాంక్యూ అనిత మేడం అంటూ.. విద్యార్థులు, టిడిపి నాయకులు ప్లే కార్డులు పట్టుకుని పట్నంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో నిర్వహించిన ర్యాలీ ఈ సందర్భంగా విశాఖపట్నం విశ్వ నగరంగా మారబోతుందని, 30 సంవత్సరాల్లో హైదరాబాద్ ఐటీ సాధించిన అభివృద్ధిని విశాఖ పది సంవత్సరాల్లోనే అందుకోబోతుందని ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థులు, నాయకులు ముందుకు సాగారు. అనేకమైన సాఫ్ట్వేర్ కంపెనీలను తీసుకొచ్చిన ఘనత ఆనాడు.. ఈనాడు చంద్రబాబుకి దక్కుతుందని వారన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలు రానున్నాయని, ఈ ప్రకటన గూగుల్ సీఈఓ సుందర్ పిచ్చై ప్రకటించడం ఆనందంగా ఉందని వెంకటేష్ అన్నారు. ఉమ్మడి విశాఖ ప్రాంతంలో అనేకమైన పెట్టుబడులతో పరిశ్రమలు రానున్నాయని, దేశంలో సురక్షిత నగరాల్లో ఒకటిగా గుర్తింపు పొందిన విశాఖ ఐటీ రాజధానిగా ఏఐ గూగుల్ డేటా హెడ్ క్వార్టర్ గా ప్రఖ్యాత తెచ్చుకోబోతుందని, దీనికి ప్రధాన కారణం చంద్రబాబు నాయకత్వం, కూటమి సహకారం తో రాష్ట్రానికి మేలు జరగబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గింజల లక్ష్మణరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వైబోయిన వెంకటరమణ, టిడిపి నాయకులు గరికన సింహాద్రి ,ఎలమంచిలి బుజ్జి ,కొప్పిశెట్టి వాసు ,నగిరెడ్డి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

## యూరియా వాడకంపై రైతులకు అవగాహన.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లోని కాగిత గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ( ఆత్మ) వారి ఆధ్వర్యంలో రైతులకు నానో యూరియా వాడకంపై బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కె. ఉమాప్రసాద్ మాట్లాడుతూ నానో యూరియా అనేది నానోటెక్నాలజీ ఆధారంగా రూపొందించిన ప్రత్యేక ఎరువు. ఇది చాలా తక్కువ పరిమాణంలో ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తుందని, రైతులకు ఆర్థికంగా, పర్యావరణ పరంగా మేలు కలుగుతుందని అన్నారు. జీవన ఎరువులు కూడా వ్యవసాయంలో వాడి నేలను సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ఏ టి ఎం సత్యవేణి, ఏ ఈ ఓ లు శ్రీనివాస్,సాయి, వ్యవసాయ సహాయకులు ధనరాజ్ ,ఆర్ ఎస్ కె సిబ్బంది,ఏపీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది తాసుబాబు, అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ

**గొలుగొండ అక్టోబర్ 15, ప్రభాతవార్త**



ఏ ఎల్ పురం హైస్కూల్లో మహాత్మా గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గాంధీజీ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమానికి అంతర్జాతీయ అధ్యక్షుడు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు ఈ ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ మాట్లాడుతూ వాసవి క్లబ్ 26 దేశాల్లో 100 కోట్లతో విస్తరించి సేవలు అందిస్తుందన్నారు.పేదవారికి అనేక సేవ కార్యక్రమాలు, ఆర్యవయసులకు ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకునే విధంగా వాసవి క్లబ్ వడ్డీ లేని రుణాలు అందిస్తుందన్నారు. అంతే కాకుండా ఎంతో ఆసరాగా నిలుస్తూ వెనుకబడిన వారిని ఆదుకుంటుందన్నారు. మరో ముఖ్య అతిథిగా జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ పూర్ణిమా, స్థానిక గ్రామస్తులు ,వాసవి క్లబ్ అధ్యక్షులు చెక్క సంతోష్ సెక్రటరీ యక్కల నాగేశ్వరరావు ట్రెజరర్ కుసుమంచు నానాజీ బొలిశెట్టి పాపారావు సేగూ బ్రహ్మాజీ తదితర వాసవి క్లబ్ నెంబర్స్ పాల్గొన్నారు

Main tab page 8_Main tab page 8.qxd 10/15/2025 11:28 PM Page 1



## అభివృద్ధి సంక్షేమం పారిశుధ్యంపై కార్యదర్శులు దృష్టి సారించాలి..

- ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు

గొలుగొండ అక్టోబర్ 15, ప్రభాతవార్త



గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమం పారిశుధ్యం పై కార్యదర్శులు దృష్టి సారించి అమలు జరిగేలా చూడాలని ఇన్చార్జి ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సంపద కేంద్రాల నిర్వహణ చక్రముగా జరగాలన్నారు. గ్రామాల పరిశుభ్రత లక్ష్యంగా పనిచేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు లబ్ధిదారులకు అందుతున్నది లేనిది ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. ముఖ్యంగా అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల కార్యదర్శి సిబ్బంది పాల్గొన్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

చోడవరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా హైదరాబాద్, కాకినాడ, విశాఖపట్నం సమీపంలో ఉన్న డివిఎస్ లాబరేటరీస్ లిమిటెడ్ లో ఉద్యోగ అవకాశాలకు గ్రాడ్యుయేట్ కొత్తగా పాస్ అయిన విద్యార్థిని, విద్యార్థులకు జాబ్ మేళానిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు వందమంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా సుమారు 48 మందికి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ శరత్, అజయ్ పాల్గొని ఇంటర్వ్యూ నిర్వహించారు.. గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించడమే లక్ష్యంగా మా సంస్థ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఉషోదయ విద్యా సంస్థ చైర్మన్ జె రమణాజీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉషోదయ కరస్పాండెంట్ .కృష్ణకుమారి ఎడ్యుకేషన్ వెల్ఫేర్ సొసైటీ మెంబర్ శ్యాంజి , డీన్ వెంకట వాసు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ ఎన్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ పి.దొరబాబు హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్ వి శ్రీను, ఇంచార్జ్ పి.కృష్ణవర్ధన్,కే.హర్షవర్ధన్ పాల్గొన్నారు

## నాణ్యమైన మద్యం కోసం సురక్ష యాప్ సంప్రదించండి

చోడవరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ప్రజలకు నిజమైన, నాణ్యమైన సురక్షితమైన మద్యం అందించటం కోసం ఏపీ ప్రభుత్వం ఎక్సైజ్ సురక్ష యాప్ "(ఏపీ ఈ ఎస్ ఏ) తీసుకువచ్చిందనీ చోడవరం చోడవరం ఎక్సైజ్ సీఐ కె పాపునాయుడు బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ యాప్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ యాప్ ను ఉపయోగించి మద్యం షాపుల్లో కొన్న మద్యం బాటిల్ మూతపై వున్న హెచ్ ఈ ఎల్ / క్యూఆర్ కోడ్ వినియోగదారులు స్కానింగ్ చేసి మద్యం బాటిల్ యొక్క పూర్తి వివరాలు ..బ్రాండ్ పేరు, బ్యాచ్ ,మ్యానుఫ్యాక్చరింగ్ తేదీ,ఎక్కడ తయారీ అయ్యింది అనే విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు. ఎమ్మార్పీ ధర ,ఏ డిపో నుంచి వచ్చింది ..తదితర వివరాలు పొందవచ్చన్నారు .తద్వారా మద్యం బాటిల్ పై వున్న లేబిల్ పై కల వివరాలుతో వినియోగదారుడు సరిపోల్చుకోవచ్చన్నారు . తద్వారా వినియోగదారుడు సదరు మద్యం బాటిల్ నకిలీదా లేదా నిజమైనదా అనేది గుర్తించవచ్చన్నారు.బీర్ బాటిల్ కు ఎటువంటి హీల్ కోడ్ ఉండదు. కాబట్టి సురేఖ యాప్ ద్వారా గుర్తించడం కుదరదు అని వినియోగదారులు గమనించవలిసిందిగా విజ్ఞప్తి చేశారు.మద్యం బాటిల్ కి మాత్రమే స్కానింగ్ చేసి పూర్తి వివరాలు పొందవచ్చన్నారు. వినియోగదారులు ఎటువంటి సందేహాలు చోడవరంలో ఉన్న స్టేషన్ హౌస్ ఆఫీసర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ వారిని సంప్రదించి పూర్తిగా వివరములు పొందవచ్చన్నారు.

## బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధిగా ఈర్ల శ్రీరామమూర్తి

చోడవరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర విభాగం మీడియా ప్రతినిధి వర్గాన్ని (స్టేట్ మీడియా ప్యానలిస్టు) నియమించింది. ఈ మేరకు 19 మంది అభ్యర్థులతో రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. అనకాపల్లి జిల్లా నుంచి సీనియర్ నాయకులు ఈర్ల శ్రీరామమూర్తిని మీడియా ప్రతినిధిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు శ్రీరామ్ మూర్తి రాష్ట్ర అధ్యక్షునికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా సరే మీడియాలో పార్టీ పరంగా అధికారికంగా మాట్లాడే అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ జాబితాలో విశాఖ నుంచి కేవీఎస్ చక్రవర్తి, కే నర్సింగరావు కూడా మీడియా ప్రతినిధులుగా నియమించారు. వీరితోపాటు ఎమ్మెల్సీ పాకసాధర్, కే అంజనేయ రెడ్డి, డి వెంకటేశ్వర రెడ్డి, యు కబ్బి, సిహెచ్ యశ్వంత్ కుమార్,టి నాగ రామకృష్ణ, వై రామచంద్ర రెడ్డి, వై రామ్ కుమార్, జి పుష్పలత, ఎం బాలకృష్ణ యాదవ్, ఎన్ ఆదిశేషు, సిహెచ్ రవీంద్రారెడ్డి, సి గాయత్రి, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, కొడగంటి శ్రీధర్, పోతిరెడ్డి కృష్ణ కాంత్ నాయుడు లను నియమించారు

## విశాఖలో గూగుల్ డాటా కేంద్రం ఏర్పాటు శుభ పరిణామం

- మండల టిడిపి అధ్యక్షులు ప్రదీప్ పట్టణంలో విద్యార్థులతో భారీ ర్యాలీ

పాయకరావుపేట,అక్టోబర్ 15, ప్రభాతవార్త






విశాఖ నగరంలో గూగుల్ సంస్థ డేటా సెంటర్ ఏర్పాటు చారిత్రాత్మకం, శుభపరిణామని మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ (పద్దు) అన్నారు.రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలబాబు ల ఆధ్వర్యంలో పట్టణంలోని మంగవరం రోడ్డు జంక్షన్ నుండి పాండురంగ స్వామి దేవస్థానం వరకు సుమారు 500 మంది విద్యార్థులతో ప్ల కార్డులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి నేతలు ఆ పార్టీ శ్రేణులు సహా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు సీఎం చంద్రబాబు,విద్యాశాఖ మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలబాబు లు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఉద్యోగాలు లేక చదివిన చదువుకు న్యాయం చేకూర్చలేక ఇబ్బంది పడ్డ యువ విద్యార్థులకు ఇటీవల జరిగిన మెగా డీఎస్సీ ఎంతో ఊరటనిచ్చిందన్నారు. అలాగే.ఈనియోజకవర్గ పేరుతో కంపెనీగా పేరొందిన గూగుల్ డేటా కేంద్రం విశాఖపట్నంలోకి రావడానికి ఎన్డీఏ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడం ఓ చారిత్రాత్మకం, శుభ పరిణామమని విద్యార్థుల హర్షధ్వానాల మ ధ్యఅన్నారు.తద్వారా రానున్న కాలంలో తమ చదువులకు న్యాయం చేకూరే విధంగా ఎన్నో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కలిగే వీలు ఉందన్న ఆశాభావాన్ని మండల పార్టీ అధ్యక్షులు చించలపు ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలబాబు లు వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరీ,టిడిపి ప్రధాన కార్యదర్శి బొంది కాశి విశ్వనాథ్, పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను, ఆప్కోస్ సీనియర్ నాయకులు గొర్ల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, పెద్దిరెడ్డి శ్రీను ,గూటూరు శ్రీను,దేవవరపు ఆనంద్, మల్లెపెద్ది వెంకటరమణ, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు,రాజాన అది, చెరుకూరి పేర్రాజు,పెద్దిరెడ్డి పండు, ఐటీడీపీ అధ్యక్షులు బొలిశెట్టి నాగేశ్వరరావు ,సూర సుబ్రహ్మణ్యం, బొడపాటి శ్రీను, మంజులూరి దుర్గాప్రసాద్,కొంకోట సత్తిబాబు, గంటా మణికంఠ,బంగారి,పట్టణ శాఖ జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు అపంట దొర, కర్రి బాబూరావు సహా అధిక సంఖ్యలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మద్యంపై హోరెత్తిన మండలపరిషత్ సర్వసభ్య సమావేశం

- బెల్ట్ షాపులు నియంత్రణపై ధ్వజమెత్తిన ప్రజా ప్రతినిధులు

రాజవొమ్మంగి, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మద్యం మత్తు వలన గిరిజన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని బెల్ట్ షాపు నియంత్రణలో ఎక్సైజ్ అధికారులు పట్టనట్లుగా ఉన్నారని రాజవొమ్మంగి ఎంపిపి గోము వెంకటలక్ష్మి తో పాటు ప్రజాప్రతినిధులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ధ్వజమెత్తారు. బుధవారం మండల పరిషత్ ఎంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ గత పది నెలల్లో 20 మద్యం కేసులు నమోదు చేశామని వివరించారు. సారా తాగిన వారిపై కేసులు పెడుతున్నారని గడుఒకుర్తి సర్పంచ్ సవిరాల చంద్రుడు అన్నారు. సివిల్ పోలీసులు మాత్రమే సారా నియంత్రణ పనిచేస్తున్నారని కొండపల్లి సర్పంచ్ కుంజం జగన్నాథం అన్నారు. సిఐ దృష్టికి సమస్యలు తీసుకుని వెళ్తామన్నారు. ఆర్డబ్ల్యుఎస్ జె ఇ సీతారాం నాయక్ జలజీవన్ మిషన్ ద్వారా చేస్తున్న



పనులు టెండర్ల గడువును వివరించారు. దూసరపాములో ఒక చేతిపంపు మరమ్మత్తులు నేటికి చేయలేదని ఎంపిటిసి నల్లా సత్యనారాయణ అన్నారు. నీటి సమస్యకు ఫండ్స్ కు లింకు పెట్టవద్దని జడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ అన్నారు. జాతీయ రహదారి పనులలో తొలగించిన చేతిపంపులు నేటికీ పున నిర్మించలేదని లబ్బర్తి ఎంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు అన్నారు. జాతీయ రహదారి పక్కన బోర్లు విషయంపై సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాలని అన్నారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ద్వారా బొడ్లగండి, లోతావారివీధికి రూ.24 లక్షలతో రెండు అంగన్వాడీ భవనాలను నూతనంగా నిర్మాణం జరుగుతుందని డి ఈ గౌతమి అన్నారు. కిమ్మలగడ్డ,ముర్లవారి వీధి రహదారి పనులు అడవి అభ్యంతరాలని ఎంపీటీసీ లోవ లక్ష్మి అడుగగా పనులు మొదలు పెడతామని అన్నారు. లోదొడ్డి కిండంగి రహదారులు అటవి అభ్యంతరాలతో నిలిచిపోయినట్లు డి. ఇ.గౌతమి తెలియజేశారు. మాతో ప్రారంభోత్సవం ఎందుకు చేయించారని ఎంపిపి



వెంకటలక్ష్మి ప్రశ్నించారు . రాజవొమ్మంగి ఏపీ ఆర్ పాఠశాలలో రూ.2.95 కోట్లతో డార్మం టరీ నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కో మరా పురం లోదొడ్డి రహదారి సమస్యను వైస్ ఎంపీటీసీ రాజేశ్వరి అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పీటీసీ వడుగుల జ్యోతి, వైస్ ఎంపీపీ చప్ప సత్య చంద్ర రాణి, ఎంపీడీవో ఎంపీడీవో యువకుల యాదగిరేశ్వరరావు సొసైటీ చైర్మన్ ముప్పన కేశవ్, ఎంపిటిసిలు గంగాదుర్గ, నిర్మలాదేవి, లోవలక్ష్మి, సత్యనారాయణ, అచ్చియ్యమ్మ, సుబ్బారావు, పెద్దిరాజు, సర్పంచులు కె. జగన్నాదం, గణి లక్ష్మీ, సత్యవతి, సుబ్బలక్ష్మీ, చంద్రుడు, మురళీకృష్ణ, ఆదిరాజు, ఆర్. ఐ శాంతకుమారి, జి. సి. సి మేనేజర్ గౌరమ్మ, వెలుగు ఏ. పి. యం రామాంజనేయులు, యం. ఇ. ఓ లు కె. వి. వి. సత్యనారాయణదొర, టి. సూరయ్యరెడ్డి, ఐ. సి. డి. ఎస్. సూపర్ వైజర్ వీరయ్యమ్మ, వ్యవసాయాధికారి చక్రధర్, పశువైద్యాధికారి డా. తరుణ్ కుమార్, హౌసింగ్ వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, పి. హెచ్. సి లు నాగవాసు, పద్మావతి, అప్పలనర్స, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బస్కి గ్రామాన్ని సందర్శించిన డిఎస్పి
## హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పై ఆందోళన చెందవద్దు

అరకు రూరల్, అక్టోబర్ 15 ప్రభాతవార్త



అరకులోయ మండలం లోని మారుమూల పంచాయతీ కేంద్రాన్ని బుధవారం పాడేరు డిఎస్పి షహబాజ్ అహ్మద్, అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి, సబ్ ఇన్స్పెక్టర్ గోపాల రావు సందర్శించారు. గ్రామ సందర్శనలో భాగంగా డి.ఎస్.పి గ్రామస్థులతో హైడ్రో పవర్ ప్రాజెక్టు పై మాట్లాడారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పనులను తక్షణమే నిలిపివేయబడ్డాయని, వీటి విషయాల పై ఎటువంటి భయాందోళనకు గురికావలసిన పని లేదని ఈ సందర్భంగా డిఎస్పి చెప్పారు. ప్రాజెక్ట్ పనులు ఇకనుంచి ముందుకు జరగవని, దీనిపై జిల్లా కలెక్టర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఇదివరకే ప్రకటనలు చేసినట్లు తెలిపారు. దాని ప్రకారమే ఎటువంటి ప్రాజెక్ట్ పనులు జరగవని పాడేరు డిఎస్పి తెలియజేశారు.

## సైబర్ నేరాల, మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

రాజవొమ్మంగి, అక్టోబరు 15, ప్రభాతవార్త




రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎస్ఐ శివ కుమార్ ఆధ్వర్యంలో సైబర్ నేరాల, మత్తు పదార్థాలుపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గుడ్ టచ్,"బ్యాడ్ టచ్ , స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, ఆన్లైన్ వేధింపులు, ఈవ్ టీజింగ్ చట్టాలపై కూడా విద్యార్థినులకు వివరించారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలన్నారు. విద్యార్థిని, విద్యార్థులంతా నిషేధిత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అద్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## బల్క్ డ్రగ్ పార్కును రద్దు చేయాలని ఆందోళన

నర్సీపట్నం,అక్టోబర్ 15,ప్రభాతవార్త




నక్కపల్లి మండలం రాజయ్యపేట బల్క్ డ్రగ్ పార్కును రద్దు చేయాలని, ప్రజాఉద్యమంపై నిర్బంధాన్ని విడనాడాలని సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబద్దేపల్లి మార్కెట్ యార్డు కూడలిలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ పర్యావరణం, ప్రజలకు నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని ఈ బల్క్ డ్రగ్ పార్క్ ని రద్దు చేయాలని ఆందోళన చేస్తున్న మత్స్యకారులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బందాన్ని విడిస్తుందన్నారు. ప్రజలు, పర్యావరణం నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పరిశ్రమ వలన మత్స్యకారులకు ఉపాధి కోల్పోతారని, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రోగాల బారిన పడతారన్నారు. కాకినాడ తీరం తొండంగి వద్ద వచ్చిన బల్క్ పరిశ్రమని అక్కడ మత్స్యకారులు, రాజకీయ పార్టీలు వ్యతిరేకించడంతో రాజయ్యపేట తీసుకొచ్చారని చెప్పారు. దీనిని రద్దు చేయాలని పోరాడుతున్న ప్రజా సంఘాల నాయకులపైన నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని, కావున వెంటనే అనుమతులు రద్దు చేయాలని. మత్స్యకారులపై నిర్బంధాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రాజేష్, సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, శివ తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ మద్యం విషప్రచారంతో జగన్ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు

- జిసిసి చైర్మన్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు,అక్టోబర్15, ప్రభాతవార్త



కల్తీ మద్యం ఘటనలపై జగన్ చేస్తున్న విషప్రచారం తనస్వప్రయోజనాలు, కుత్సిత రాజకీయాల్లో భాగమని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ గారు తీవ్రంగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రైతు, రైతుకూలీలు, నిరుద్యోగుల ఆత్మహత్యలపై ఒక్కసారైనా స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. 2022లో జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మరణాలపై కూడా జగన్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అసెంబ్లీలో ఆ మరణాలను సహజ మరణాలుగా చూపించి ప్రజలను మోసం చేశాడని ఆయన అన్నారు. తన స్వప్రయోజనాల కోసం జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాడని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు హాని చేసే ఏ ఘటన జరిగినా, ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని ఆయన అన్నారు. తాజాగా అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీ మద్యం ఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుందని, 14 మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించి 10 మందిని అరెస్ట్ చేసిందన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలపై ప్రభుత్వం స్వయంగా దర్యాప్తు ఆదేశించి, వారి పేర్లు బయటకు రావగానే పార్టీ వారిని సస్పెండ్ చేసిందని ఆయన గుర్తుచేశారు. జగన్ తన అవకాశవాద, విద్వేష రాజకీయాలు వదలకుండా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించడం విచారకరమని ఆయన మండిపడ్డారు. ప్రజల ప్రాణాలను బలి తీసుకున్న జగన్ పాలనను చరిత్ర ఎప్పటికీ క్షమించదని ఆయన అన్నారు.

## తప్పిపోయిన ముగ్గురు విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగింత

- అరకు సిఐ, అరకు, పెదబయలు, హుకుంపేట ఎస్ఐలను అభినందించిన డి.ఎస్.పి షేక్ షహబాజ్ అహ్మద్ సమాచారం ఇచ్చిన కార్పెంటర్ సుబ్రహ్మణ్యంకు నగదు రివార్డు

అరకులోయ, అక్టోబర్ 15, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ పోలీసు సర్కిల్ పరిధిలో నమోదవుతున్న పలు కేసులు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలతో , పాడేరు డి.ఎస్.పి షహబాద్ అహ్మద్ నేతృత్వంలో అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్లు చురుగ్గా వ్యవహరిస్తుండడంతో కేసులు త్వరితగతిన పరిష్కారం అవుతున్నాయి. ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాలు తమకు సక్రమంగా అర్థం కావడం లేదన్న నెపంతో పాఠశాల నుండి తప్పించుకో పోయిన ముగ్గురు విద్యార్థులను, పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి సకాలంలో వారిని పట్టుకుని తల్లిదండ్రులకు అప్పగించారు. దీనికి సంబంధించి పాడేరు డి.ఎస్.పి షహబాద్ అహ్మద్ మంగళవారం అరకు పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి జిల్లా, పెదబయలు ఏకలవ్య స్కూల్ ల్లో పదవ తరగతి చదువుతున్న పరదాని అరవింద్ , బద్నాయిని సాయి తేజ, మర్రి అశోక్ అనే ముగ్గురు విద్యార్థులు ఉపాధ్యాయు లు చెబుతున్న పాఠాలు అర్థం కావడంలేదన్న నెపంతో బుధవారం ఉదయం పాఠశాల నుండి తప్పించుకుని బయటకు వెళ్లిపోయారు. దీంతో ఆందోళన చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ పిల్లల ఆచూకీ లభ్యం కాకపోవడంతో చివరికి పాఠశాల ప్రిన్సిపల్ బుధవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో పెదబయలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై రమణ కేసు నమోదు చేశారు. దీనిపై జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు పాడేరు డి.ఎస్.పి షహబజ్ అహ్మద్ నేతృత్వంలో, అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి ఆధ్వర్యంలో పెదబయలు ఎస్ రమణ, అరకు ఎస్సై గోపాలరావు, హుకుంపేట ఎస్సై లు తమ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టి, చాకచక్యంగా వ్యవహరించి కేసును చేదించారు. తప్పించుకుపోయిన ముగ్గురు విద్యార్థుల ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం, పర్యాటక ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టడం వంటి చర్యలు చేపట్టారు. అదే సమయంలో సోషల్ మీడియాలో పోలీసులు పెట్టిన ముగ్గురు విద్యార్థుల ఫోటోలను అరకు సంతబయలు గ్రామానికి చెందిన కార్పెంటర్ కొత్తల సుబ్రహ్మణ్యం చూసి వారిని గుర్తించి, సమాచారాన్ని అరకు సీఐ హిమగిరి కి అందించారు. దీంతో సీఐ హుటాహుటిన తమ సిబ్బంది తో అరకు సంతబయలకు చేరుకొని ముగ్గురు విద్యార్థులను అదుపులోకి తీసుకొని అరకు స్టేషన్ కు తీసుకువచ్చి పాఠశాల నుండి తప్పించుకు పోవడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చి వారికి అప్పగించారు. కాగా ముగ్గురు విద్యార్థులను గుర్తించిన సుబ్రహ్మణ్యమును డీఎస్పీ అభినందించి నగదు రివార్డును అందజేశారు. అలాగే కేసును రెండు గంటల లోపు చేదించి విద్యార్థులను క్షేమంగా వారి తల్లిదండ్రులకు అప్పగించిన అరకు సీఐ హిమగిరి , అరకు ఎస్సై గోపాలరావు , పెదబయలు ఎస్ ఐ రమణ ను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## దీపావళి పండుగ నేపథ్యంలో అన్ని ముందస్తు చర్యలు

- దీపావళి సామాగ్రి విక్రయాలకు అనుమతులు తప్పని సరి
- లేదంటే చర్యలు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ హెచ్చరిక

పాడేరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త



దీపావళి పండుగ వస్తున్న నేపథ్యంలో బాణసంచా ప్రేలుళ్ళు జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా అంతట దీపావళి మందు గుండు సామాగ్రి స్టోరేజ్ గోడౌన్లు మరియు అమ్మకాలు జరిగే ప్రదేశాలను గుర్తించి, జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన అల్లూరి జిల్లా పోలీస్ ఆకస్మిక తనిఖీలు చేసి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం భద్రత చర్యలు తీసుకుంటున్నారా? లేదా అని క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దీపావళి మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు, దుకాణాల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను నిర్దేశించిందని, దానికి అనుగుణంగా మందుగుండు సామగ్రి తయారీ, నిల్వ గోడౌన్లు, దుకాణ దారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. బాణసంచా విక్రయాలు, నిల్వలు, తయారీ చేపట్టే వ్యాపారులు ఈ క్రింది ముఖ్య సూచనలు తప్పక బాణసంచా నిల్వలు, తయారీ, విక్రయాలు చేసే వారి వద్ద తప్పనిసరిగా అనుమతులు కలిగి ఉండాలన్నారు. బాణసంచా గోడౌన్లు, షాపులు, తయారీ కేంద్రాలు నివాస ప్రాంతాలకు నిర్దేశించిన దూరంలో ఉండాలన్నారు. ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ అన్నింటిని తప్పనిసరిగా పాటించాలన్నారు.. దురదృష్టవసాత్తు అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలనీ ఎస్పీ సూచించారు. ప్రతీ దుకాణం వద్ద ఫైర్ (అగ్నిమాపక యంత్రాలు), తగినంత పొడి ఇసుక, కావాల్సిన నీరు అందుబాటులో ఉండాలన్నారు. మైనర్లను బాణసంచా నిల్వ, తయారు, విక్రయాలు చేసే కేంద్రాల వద్ద పనుల్లో పెట్టురాదని ఎస్పీ స్పష్టం చేసారు. లైసెన్సు కలిగివున్న విక్రయదార్లు లైసెన్సు లేని వ్యాపారులకు బాణాసంచా విక్రయించి, తద్వారా ఏదైనా ప్రమాదం సంభవిస్తే, దానికి లైసెన్సు దారులే పూర్తి బాధ్యత వహించాలన్నారు. అనుమతి పొందిన దుకాణదారులు అధికారులు సూచించిన సమయం వరకు మాత్రమే విక్రయాలు నిర్వహించాలని, జిల్లాలో ఎక్కడైనా ఎవరైనా రహస్యగా మందు గుండు సామాగ్రి తయారు చేస్తున్నట్లు గాని, నిల్వ ఉంచినట్లు గాని తెలిసిన యెడల, డయల్ 112 కాల్ ద్వారా జిల్లా పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ప్రజలకు ఎస్పీ అమిత్ బర్దర్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్ర స్థాయి వుషూ ఛాంపియన్షిప్ పోటీల్లో నర్సీపట్నం క్రీడాకారులకు పతకాలు

నర్సీపట్నం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



రాజమండ్రిలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన అండర్ 19 బాలికల వుషూ టోర్నమెంట్లో నర్సీపట్నం క్రీడాకారులు పతకాలు సాధించారు. పరవాడ జోష్నమేరీ, వేంపటి ప్రణిత స్వర్ణ పతకాలు సాధించగా పెంటా దుర్గాభవానీ సిల్వర్ మెడల్, వెన్నెల కావ్య కాంస్య పతకాన్ని సాధించడం జరిగింది. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ సోషల్ వెల్ఫేర్లోకి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ స్కూల్ గేమ్స్ వుషూ పోటీలకు అర్హత సాధించారు. ఈ సందర్భంగా పిడి సాయి విజేతలకు అభినందించారు. మొత్తం నలుగురు వెళ్లగా ఇద్దరు నేషనల్స్కి సెలక్ట్ అయ్యారని ఎన్ఐఎస్ వుషు కోచ్ వేపాడ ప్రియాంక ట్రైనింగ్ కోచ్ తెలిపారు. ఛీఫ్ జడ్జిగా గూడూరు రమ్య ఇంటర్నేషనల్ వుషూ రిఫరీ పాల్గొన్నారు. వీరందరు ఈ నెలాఖరున మణిపూర్ జరుగు 69వ జాతీయ స్కూల్ గేమ్స్ అండర్ 19లో పాల్గొంటారని శాప్ కోచ్ అబ్బు తెలిపారు.

## నరకాన్ని తలపిస్తున్న రావివలస రహదారి.

### అలసత్వమా.. నిర్లక్ష్యమా..??? నిధులు మంజూరై నెలలు గడుస్తున్న.. ప్రారంభం కానీ రహదారి పనులు.. అవస్థలు పడుతున్న గ్రామీణ ప్రజలు

చీపురుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త



అధికారుల అలసత్వమా.. గుత్తేదారుల నిర్లక్ష్యము కలిసిపోవడంతో గ్రామీణ ప్రజలు నిత్యం రహదారి కష్టాలను ఎదుర్కొంటున్నారు. చిపురుపల్లి మండలంలోని రావివలస జంక్షన్ నుండి ఆర్ ది వలస పైల పేట తదితర గ్రామాలకు అనుసంధానం జరుపుతూ రహదారి నిర్మాణానికి నాబార్డు నిధులనుండి కోట్లాది రూపాయలు మంజూరయ్యాయి, అదేవిధంగా ఎలకలపేట నుండి కెల్లపాలెం మీదుగా పేరుపి ప్రధాన రహదారికి అనుసంధానం జరుపుతూ నాబార్డు నిధులనుండి నిధులు మంజూరయ్యాయి. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గోతులమయమైన రాళు తేలిన రహదారి పైన పాదాచారులతో పాటు వాహన శోధకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి త్వరితగతన పనులు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో గ్రామాల్లో పర్యటించిన పాలకులారా తాము ఎదుర్కొంటున్న రహదారి కష్టాలను కళ్ళారా పరిశీలించి సమస్యలను పరిష్కరించగలరని పలు గ్రామాల ప్రజలు ప్రజాప్రతినిధులను నాయకులను కోరుతున్నారు.

## ఏఐతో భవిష్యత్తు నాయకునిగా లోకేష్..

చీపురుపల్లి అక్టోబర్ 15 ప్రభాతవార్త



ప్రపంచస్థాయిలోని విశాఖపట్నానికి ఉన్నతమైన గుర్తింపుని తీసుకురావడంలో మంత్రి నారా లోకేష్ జరిపిన కృషి భవిష్యత్తులో తిరుగులేని నాయకునిగా నారా లోకేష్ తొలి అడుగు వేశారని చీపురుపల్లి మాజీ శాసనసభ్యులు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ గద్దె బాబురావు అన్నారు. బుధవారం చీపురుపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కృత్రిమ మేదస్సు ఏఐ తీసుకురావడానికి నారా లోకేష్ జరిపిన కృషిని దేశ ప్రధాని సైతం అభినందించారన్నారు. గూగుల్ ఏఐ విశాఖపట్నం కేంద్రంగా మంజూరు కావడం వలన విద్య వైద్య వ్యవసాయ తదితర రంగాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. తండ్రికి తగ్గ తనయుడిగా మంత్రి నారా లోకేష్ జరిపిన కృషి కారణంగా 15 వేల మిలియన్ డాలర్లను ఖర్చు పెడుతూ విశాఖపట్నం ప్రధాన కేంద్రంగా ఏఐ ఏర్పాటు చేయడం ఈ ప్రాంత వాసుల అదృష్టమని ఆయన అన్నారు. విశాఖపట్నాన్ని విశ్వసుందరముగా అభివృద్ధి చేయడంలో దేశ ప్రధాని మంత్రి మోడీ కృషి అభినందనీయం అన్నారు. రానున్న రెండు మూడు నెలలలో చారిత్రాత్మక ఒప్పందానికి పలుదేశాలు ఆంధ్రప్రదేశ్లో క్యూ కడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడు పాలన తరువాత నారా లోకేష్ రాష్ట్ర పరిపాలనకు పగ్గాలు చేపడతారని గద్దె అభిప్రాయపడ్డారు.

## తారు రోడ్డుకి ఇరువైపులా తుప్పలను తొలగించిన ఆటో డ్రైవర్లు

దత్తిరాజేరు అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలోని ఎన్ హెచ్ 26 జాతీయ రహదారి నుండి షికారు గంజి గ్రామం వరకు ఐదు కిలో మీటర్ల వరకురోడ్డుకి ఇరువైపుల ఉన్న తుప్పలను జెసిబితో తొలగిస్తున్నామని ఆటో యూనియన్ సభ్యులు భాష బలరాం వెంకటి తెలిపారు ఎస్ బూర్జు వలస ఎస్సై రాజేష్ ఆదేశాల మేరకు బుధవారం ఈ పనులు చేపడుతున్నామన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాల రద్దీ పెరగడంతో రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా ఉండేందుకే తప్పలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఆటో డ్రైవర్లు అందరూ పాల్గొన్నారు.

## ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవంపై అవగాహన

కొత్తవలసవార్త, అక్టోబర్ 15 ప్రభాతవార్త



అన్నీ రోగాలకు మూలం చేతులే శుభ్రపరచడం అని వైద్యాధికారి డా.గోపాలకృష్ణ అన్నారు. భూదవరం వియ్యంపేట పరిధిలో గల 8 సచివాలయాలలో వైద్యాధికారి గోపాలకృష్ణ ఆదేశాలు మేరకు ప్రపంచ చేతులు పరిశుభ్రత దినోత్సవం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినరు. ముఖ్యంగా స్కూల్స్, కాలేజీ విద్యార్థులు భోజనానికి ముందు, మలవిసర్జన తర్వాత చేతులు శుభ్రంగా సబ్బు తో 15 నుండి 20 సెకండ్స్ చేతులు రబ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్, ఎమ్. ఎల్. హెచ్. పి. లు, ఏ.ఏ. ఎమ్స్, ఆశ వర్కర్స్, అంగన్వాడీ వర్కర్స్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గొర్ల సీతారాం అంగన్వాడి సెంటర్ పిడి పరిశీలన

బొబ్బిలి అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలో గొర్ల సీతారాంపురం పంచాయతీ పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ పి విమల రాణి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రీస్కూల్ విద్యార్థులు పరిశీలించి మెనూ ప్రకారం పెడుతున్నది డైట్ పెడుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. గుడ్లు పరిమాణము నాణ్యత పరిశీలించి అనంతరం పోషక మహా కార్యక్రమం గురించి తల్లులతో సమావేశం జరిపించి ఐవైసీఎఫ్ గురించి గర్భిణీ బాలింత పిల్లలు తీసుకోవలసిన ఆహారం గురించి వారికి తెలియజేశారు. అంగన్వాడి టీచర్ పద్మ పరిస్థితి పనితీరు అభినందించారు ఆమె వెంట టిడిపి ఓ విజయలక్ష్మి సూపర్వైజర్ సుబ్బలక్ష్మి అనంతరం బాలసదను పరిశీలించి వసతులు ప్లేగ్రౌండ్ కిచెను బెడ్రూమ్స్పై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు డిపిఓ సత్యనారాయణ డి సి పి ఓ లక్ష్మి నాగరాజు పాల్గొన్నారు.

## దోమపోటు ఆకు ఎండు తెగులు పట్ల రైతులు జాగ్రత్త వహించాలి: వ్యవసాయ అధికారి

పాచిపెంట, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ప్రస్తుతం వరి పొలాల్లో దోమపోటు మరియు ఆకు ఎండు తెగులు మరియు పాము పొడ తెగులు ఆశించి ఉన్నాయని రైతులు తగు చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. మండలంలో చెరుకుపల్లి మరియు పనుకువలస గ్రామాలలో వరి పొలాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దోమపోటు అనేది పిల్ల పురుగులు దశలోనే నివారించుకోవాలని వందల సంఖ్యలో గుడ్లు పెట్టడం వలన ఉధృతే పెరిగినప్పుడు నివారణ చాలా కష్టం అవుతుంది అని ఒక్కోసారి పంట నష్టం 70 నుంచి 80 శాతం వరకు కూడా ఉండే అవకాశం ఉందని కాబట్టి రైతులు వ్యవసాయ సహాయకుల సేవలను వినియోగించుకుని దోమ ఉధృతిని తెలుసుకొని తగు చర్యలు చేపట్టాలని కోరారు. ప్రకృతి సేద్యం చేస్తున్న వాళ్లు తూటి కాడ కషాయం పిచికారి చేసుకోవడం ద్వారా దామ ఉధృతిని అరికట్టవచ్చని పేడ మూత్రం, ఇంగువ ద్రావణం పిచికారి ద్వారా పాము పొడ ఆకు ఎండు తెగుళ్లను సమర్థవంతంగా నివారించుకోవచ్చని తెలిపారు. ఏఈఓ నాగమణి వీఏఏ లావణ్య పాల్గొన్నారు.

## అందరం పరిశుభ్రం పాటించాలి : ఎంపిడివో రత్నం

రామభద్రపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ఎంపీడీవో అధ్యక్షతన గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమం రామభద్రపురం మండలంలో జెడ్పీటీసీ హైస్కూల్, రామభద్రపురం ఆవరణం లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చేతులు కడుక్కోవడం అందరికీ తెలిసిన విద్యే. ఇందులో కొత్తగా నేర్చుకోవాల్సిన నైపుణ్యాలేమీ లేవు. రెండుమూడేళ్ల కిందట కరోనా వచ్చినప్పుడు మందులూ, మాకులూ, వ్యాక్సిన్ల కంటే ముందుగా అందరి ప్రాణాలు రక్షించింది. ఈ చేతులు కడుక్కోవడమనే పనే చేతులు కడుక్కోవడంలో చేసే కొన్ని పొరబాట్లను సరిదిద్దుకోవటం వలన ఆరోగ్యం మెరుగుపరుస్తుందని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ హైస్కూల్ హెచ్ఎం, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## కలాంకి ఘన నివాళులు

గరివిడి అక్టోబర్,15 ప్రభాతవార్త




మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా గరివిడి సహాయ్ స్వచ్ఛంద ప్రతినిధులు అబ్దుల్ కలాంకి ఘన నివాళులు అర్పించారు. స్థానిక కలాం విగ్రహం వద్ద సహాయ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, గరివిడి మండల జెడ్పిటిసి సభ్యులు వాకాడ శ్రీనివాసరావు కొండపాలెం ఉప సర్పంచ్ బమ్మిడి కార్తిక్, మాజీ డిసిసిబి డైరెక్టర్ శివుకు కాంతారావు తదితరులు కలాం విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన దేశానికి అందించిన సేవలను మననం చేసుకున్నారు.

### కలాంకి శ్రద్ధాంజలి ఘటించిన పెన్షనర్లు

భారత రత్న, మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక పెన్షనర్ల భవనం వద్ద కలాం చిత్రపటానికి పింఛన్ దారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెన్షనర్ల సంఘ ప్రతినిధులు వివిఎస్ఎస్ఎన్ గుప్తా, యజ్జిపురపు సత్యం, మోహన్ రావు, పైడి నాయుడు, నెల్లిమర్ల పింఛను దారుల సంఘ అధ్యక్షుడు కె.చిన్నం నాయుడు తదితరులు కలాంని స్మరించుకున్నారు. ఆయన శాస్త్ర సాంకేతిక రంగాల్లో ను, దేశానికి అందించిన అమూల్యమైన సేవలను వారు గుర్తు చేసుకున్నారు.

## సీతారాములకు వెండి కిరీటాలను బహుకరించిన ఎమ్మెల్యే కోళ్ల దంపతులు

లక్కవరపుకోట, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మండలంలోని రంగా రాయపురంలో గల పురాతన శ్రీ సీతారామాలయం పునరుద్ధరణలో భాగంగా నూతనంగా చేయించిన శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలకు వెండి కిరీటంలను 2 లక్షలు ఖర్చు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతులు ఆలయ కమిటీ చైర్మన్ కరెడ్ల ఈశ్వరరావుకి గ్రామస్థుల సమక్షంలో బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలోఅన్న సమారాధనలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ కోట మండల టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్టు అనుమతులను రద్దు చేయాలి..

పాచిపెంట, అక్టోబర్ 15 ప్రభాతవార్త



హైడ్రో పవర్ ప్రాజెక్టును రద్దు చేయాలని నిరసనగా పాచిపెంట మండల కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్ గాంధీ బొమ్మ ఆవరణ నుండి ఎమ్మార్వో కార్యాలయం వద్దకు ర్యాలీ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు డి.పండు, శిల్పజన్ని రామయ్య గరిసి గుడ్డి సర్పంచ్ ఆనంద్ తంగలం సర్పంచ్ పోయ్ అప్పన్న మూటకూడు సర్పంచ్ మల్లేష్ గొట్టూరు సర్పంచ్ సింహాచలం ఎంపీటీసీ చదల రాజు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీధరపు అప్పారావు మాట్లాడుతూ షెడ్యూలు ప్రాంతాల్లో ఉన్నటువంటి గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల, అనుమతి లేకుండా, డ్రోన్లు పెట్టి సర్వేలు చేసి సర్వే రాలును పాతడం చట్టరీత్యా నేరమని ఇటువంటి నవయుగ అదాని పవర్ హైడ్రో పవర్ ప్రాజెక్టు కంపెనీలపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీసి కేసులను నమోదు చేయాలని అన్నారు. హైడ్రోపవర్ ప్రాజెక్టు వ్యతిరేక పోరాట కమిటీ కమిటీ కన్వీనర్ కోరాడ ఈశ్వరరావు మాట్లాడుతూ హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు చేసే విధంగా రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన పోరాటాలను ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు. పాచిపెంట మండలం తాసిల్దార్ రవికుమార్కి వినతిపత్రం అందజేశారు .తాసిల్దార్ మాట్లాడుతూ ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

## జరజాపుపేటలో ఘనంగా పోషణ మాసోత్సవం

నెల్లిమర్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త



ఐసిడిఎస్ నెల్లిమర్ల సెక్టార్ పరిధిలోని జరజాపుపేట గ్రామంలో సిడిపిఓ ప్రసన్న ఆదేశాలు మేరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం జరిగింది. సూపర్వైజర్ త్రినాధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో త్రినాధ మాట్లాడుతూ ఆరోగ్యమంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి బలమైన పునాదిగా ఉంటుందని అన్నారు. సమతుల్యమైన పోషకాహారం తీసుకోకపోతే రక్తహీనత వస్తుందని, తద్వారా అనారోగ్యానికి గురవుతారని ఆమె తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే ఆరు మాసాల వరకు తల్లిపాలు మాత్రమే పెట్టాలని, ఏడు నెలల నుండి అదనపు ఆహారం పెట్టాలని సూచించారు. 7వ నెల పిల్లలకు అన్న ప్రాసన జరిపించారు. అంగన్వాడి కార్యకర్తలు శ్రీదేవి, సుజాత, పుష్ప, లక్ష్మి, సరోజినీ, వెంకటలక్ష్మి, సుబ్బలక్ష్మి గర్భిణీలు, బాలింతలు లబ్ధిదారులు హాజరయ్యారు.

## పాడి పరిశ్రమ అభివృద్ధికి రైతులు దృష్టి సారించాలి : పశు సంవర్ధక శాఖ జిల్లా జెడి మురళీ కృష్ణ

నెల్లిమర్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త



పాడి పరిశ్రమ అభివృద్ధికి రైతులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని పశుసంవర్ధక శాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డా.మురళీకృష్ణ అన్నారు. గరివిడి పశువైద్య పాలిటెక్నిక్ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో మండలంలోని మొయిద విజయరాంపురం గ్రామంలో బుధవారం ప్రత్యేక పశు వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా జాయింట్ డైరెక్టర్ మురళీకృష్ణ లాంఛనంగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చని, ఈ విషయాన్ని ప్రతి రైతు తెలుసుకోవాలని అన్నారు. పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం గ్రామ సర్పంచ్ అట్టాడ కృష్ణ, డాక్టర్ రాధాకృష్ణ, మండల పశువైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, గరివిడి పశు వైద్య కళాశాల అధ్యాపకులుడాక్టర్ ప్రభాకరరావు, డాక్టర్ రవికుమార్, సిబ్బంది రామలక్ష్మి, రవిరాజ్, గోపాలమిత్ర అట్టాడ అప్పారావు, రైతులు పాల్గొన్నారు.

## గవర్నమెంట్ ఆఫీసు ప్లేస్‌లో పొగతాగడం నిషేధం

### సీడీఎంఏ ఆదేశాల మేరకు మున్సిపల్ ఏఇ అలేక్ కుమార్

సాలూరు, అక్టోబర్ 15, ప్రభాతవార్త



సాలూరు పట్టణ పురపాలిక కార్యలయం ఆవరణలో ఉన్న గోడపై ఇచ్చట పొగతాగడం నిషేధం అన్న బోర్డ్ పెయింట్ వేయడంలో బిజీగా ఉన్న ఏఇ అలేక్ కూమార్ ని ఎందకు అని స్థానిక విలేకరులు అడిగితే ఆయన చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి.ఏపి సర్కార్ ఆదేశాల మేరకు అలాగే కమీషనర్ అండ్ డిపార్ట్మెంట్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడిఎంఏ) సూచనలతో పట్టణంలో ఉన్న గవర్నమెంట్ ఆఫీసుల్లో ఇంకా స్కూళ ఆవరణల్లో పొగత్రాగడం నిషేధమని చూసే బాధ్యత మీదేనని చెప్పడంతో ఈ మహాకార్యం నిర్వహిస్తున్నామని తెలిపారు.అందులో భాగంగా బుధవారం ఉదయం ఎమ్మార్వో ఆఫీస్ ఇంకా ఎంపీడీవో కార్యా లయం అలాగే గవర్న మెంట్ స్కూల్ ఆవరణలో సుమారు 14 ప్లేసుల్లో పొగ త్రాగడం నిషేధం అనే బోర్డు పెయింటింగ్ వేశామని క్లారిటీ ఇచ్చారు. దీంతో పొగ తాగే జనాలు చుట్టా, బీడి ఇంకా సిగరెట్ పొగ గవర్నమెంట్ ప్లేసుల్లో ఎందుకు తాగుతామని ప్రైవేట్ ప్లేస్‌లు చాలా ఉన్నాయని వారు నవ్వుకోవడం పెద్ద హైలెట్. ఇందులో మున్సిపల్ అధికారి చక్రవర్తి ఇంకా సిబ్బంది పాల్గొన్నారు.

## పశువులకు ఉచిత చికిత్సలు

దత్తిరాజేరు అక్టోబర్ 15 ప్రభాతవార్త



జిల్లా.పశుగానాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో పెదకాద గ్రామంలో పశువులుకు ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించామని గజపతినగరం పశు వైద్య సహాయకులు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. జాతీయ గోకుల్ మిషన్‌లో భాగంగా 52 పశువులకు గర్భకోస వ్యాధి చికిత్స చేసామని 16 పశువులకు రక్త పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చామన్నారు. పాడి రైతులు ఉచిత పశు వైద్య శిబిరాలను వినియోగించుకోవా లన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యలు డా.లలిత జగదీష్ అవినాష్ సందీప్ మరియు టిడిపి మాజీ వైస్ ఎంపీపీ పెద్దింటి మోహన్ పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జరజాపుపేట బిపిఎం శ్రీనుకు ఉత్తమ అవార్డు


నెల్లిమర్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త



పోస్టల్ శాఖలో తక్కువ రోజుల్లో ఎక్కువ భీమా పాలసీలు చేయించినందుకు గాను నగర పంచాయతీ పరిధిలోని జరజాపుపేట బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ పసుమర్తి శ్రీనువాసరావుకు జిల్లా స్థాయి అవార్డు లభించింది. విజయనగరంలోని ప్రధాన పోస్ట్ ఆఫీస్‌లో బుధవారం జరిగిన కార్యక్రమంలో జరజాపు పేట బిపిఎం శ్రీనివాసరావుకు జిల్లా పోస్టల్ సూపరింటెండెంట్ కే.శ్రీనివాసులు అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐపిబిపి మేనేజర్ సతీష్, బాంధవి, ఏఎస్‌పి తదితరులు పాల్గొన్నారు.

## 104 జిల్లా మేనేజర్ ఆకస్మిక తనిఖీ

పార్వతీపురం, అక్టోబర్15, ప్రభాతవార్త



మండలంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న 104 వాహనాని 104 జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణ అకస్మా త్తుగా తనిఖీ చేసి, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసారు. వాహనంలో ఉండే వైద్య సదుపాయాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎటువంటి మందులు కొరత లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది పాల్గొన్నారు.

## సామాన్యులకు సిపిఆర్‌పై అవగాహన

నెల్లిమర్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త



మహారాజ వైద్య విద్యా కళాశాల (మిమ్స్)లో హృదయ శ్వాసకోశ పునరుజ్జీవనం (సి.పి.ఆర్)పై సామాన్యులకు అవగాహన కలిగించె కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మిమ్స్ వైద్య కళాశాల అనస్థీషియా మత్తు విభా గాధిపతి డా.అన్నపూర్ణ శర్మ, ఇతర వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగు తున్నాయి. ఒక వ్యక్తికి గుండె కొట్టుకోవడం లేదా శ్వాస తీసుకోవడం ఆగిపోయినప్పుడు, ప్రాణాలను రక్షించడానికి చేసే అత్యవసర ప్రక్రియ ఇదని వారు వివరించారు.సామాన్య ప్రజలకు, నర్సింగ్, వైద్య విద్యార్థులకు సిపిఆర్‌పై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు డా.అన్నపూర్ణ శర్మ తెలిపారు.

## మద్యం దుకాణాల్లో విస్తృత తనిఖీలు

### మద్యం నాణ్యతపై పరీక్షలు..సురక్ష యాప్‌ను డౌన్లోడ్ చేసుకోండి : ఎక్సైజ్ సి.ఐ.జనార్ధన్

గజపతినగరం, అక్టోబర్ 15, ప్రభాతవార్త



తమ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, మెంటాడ మండలాలలో గల 16 మద్యం షాపులలో గత మూడు రోజులుగా విస్తృత తనిఖీలు చేపట్టామని, ఆ దుకాణాలలో గల మద్యం నాణ్యత నిర్ధారణకు నమూనాలు సేకరించి విశాఖపట్నంలో గల కెమికల్ లేబరేటరీకి పంపినట్లు స్థానిక ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.జనార్దన్‌రావు తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత అక్టోబర్ నెల నుంచి ఇప్పటి వరకు మద్యం షాపుల నుండి సేకరించిన 106 మద్యం సీసాలు నమూనాలు, 151 బెల్టు కేసుల్లో పట్టు బడిన మద్యం సీసాలలో 151 నమూనాలు రసాయన పరీక్షలకు పంపామన్నారు. ఈ విధంగా పంపిన నమూనాలలో ఇప్పటి వరకు 217 మద్యం నమూనాలు నాణ్యమైన మద్యంగా నిర్ధారణ అయ్యిందన్నారు. మద్యం వినియోగదారులు ఈ మొబైల్ అప్లికేషన్‌ను వినియోగించుకోవాలని కోరారు. ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు ఏ మద్యం షాపులో అయినా మద్యం అమ్మినా, ఏ గ్రామంలో నైనా నాటు సారాయి అనవాళ్లు వుంటే 9440902367కు ఫోన్ చేసి తమకు పిర్యాదు చేయాలని, పిర్యాదు చేసిన వ్యక్తుల పేర్లు గొప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఎస్సై నరేంద్ర కుమార్ కూడా పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

## విద్యా నైపుణ్యాలతో సాంకేతిక విద్యలో అగ్రగామిగా నిలవాలి

గరివిడి అక్టోబర్,16 ప్రభాతవార్త



విద్యా నైపుణ్యాలతో సాంకేతిక విద్యలో పట్టు సాధించి అగ్రగామిగా నిలవాలని విద్యార్థి లోకానికి డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్, జెఎన్‌టియు గురజాడ(విజయనగరం) ప్రొఫెసర్ డా.కె.బాబులు ఉద్బోదించారు. గరివిడి అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన ఉపన్యశిస్తూ విద్యార్థులు ప్రథమ సంవత్సరం నుండే సమాచార, భావవ్యక్తీకరణ, విద్యా నైపుణ్యాల్లో మెరుగైన పట్టు సాధించాలన్నారు.సాధనతోనే ఏదైనా సాధ్యమవుతుందన్నారు. చీపురుపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎల్.విజయ లక్ష్మి, బిఎస్ఎన్ఎల్ డిప్యూటీ జనరల్ మెనేజర్ డి.దాలినాయుడు ,బ్రహ్మా కుమారి హేమలత,కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.బాలభాస్కరరావు, విద్యాపరమైన అంశాలపై ప్రసంగించారు. అవంతీ విద్యా సంస్థల ప్రతినిధి ముత్తెంసెట్టి మహేష్,వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనా ధికారి గరికపాటి అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా క్రీడా, కళా తదితర విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతు లు ప్రధానం చేశారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. విద్యార్థులు తమ హావభావాలతో ప్రదర్శించిన నృత్య రూపకాలు సభికులను మంత్ర ముగ్ధులను చేశాయి. విద్యార్థులు గానాలాపనలు కళాభిమానులను తన్మయత్వ పరిచాయి.అలాగే పల్సర్ బైకు రమణ తమ జానపద పాటలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కలగాలి : మాజీ డి సీఎం

సాలూరు అక్టోబర్ 15 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గంలో ఉన్న ఎర్ర సామంతవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న మూల వలస గ్రామానికి చెందిన తాడింగి. చిన్నారి అనారోగ్యంతో మరణించి నందుకు మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర ఆవేదన చెందారు. బుధవారం ఆయన నివాసం వద్ద పార్టీ శ్రేణులతో కలసి ఈమధ్య మృతి చెందిన గిరిజన విద్యార్థులకు అలాగే తాడంగి చిన్నారికి శ్రద్ధాంజలి ఘటించి కొద్దిసేపు మౌనం పాటిం చారు. అనంతరం రాజన్నదొర మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల మరణం పూర్తిగా కూటమి సర్కార్ నిర్లక్ష్యమని అలాగే ఈ ఘటనతో గిరిజన శాఖమంత్రికి అలాగే చంద్రబాబు ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని కోరారు. ఇప్పటికైనా గిరిజన ఆశ్రమ పాఠశాలలో సమ స్యలపై దృష్టి పెడితే మంచిదని సూచన చేశారు. మాజీ జిల్లా గ్రంధాల చైర్మన్ రెడ్డి పద్మావతి, కళ్యాణ్ పార్టీ నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పార్క్‌ను సందర్శించిన కలెక్టర్

కొత్తవలస, అక్టోబర్ 15 ప్రభాతవార్త



మండలంలో బలిగొట్టం గ్రామం వద్ద జరుగు ఎంఎస్ఎంఈ పార్క్ పనులును జిల్లా కలెక్టర్ ఎస్. రామ సుందర రెడ్డి భూదవరం క్షేత్ర స్థైలో పారిసీలేనా చేసేరు. బలిగొట్టం రెవెన్యూలోని సర్వ్ సంఖ్య 141లో 57.09లో చేపట్టే పార్కు పనులును పరిశీలించిరు. ఈ కార్యక్రమంలో తహల్దర్ పి.అప్పలరాజుతోపాటు మండల అధికారులు పాల్గోనిరి.

## నిబంధనలకు తిలోదకాలు ఇస్తేకఠిన చర్యలు డి.ఎస్.పి

బొబ్బిలి అక్టోబర్ 15 ప్రభాతవార్త

బొబ్బిలి డిఎస్పి పరిధిలో ఉన్న స్టేషన్ల కాకర్స్ వ్యాపారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని డీఎస్పీ భవ్య శ్రీ హెచ్చరించారు. పోలీస్ స్టేషన్లో 15 మండలాలకు చెందిన తాత్కాలిక కాకర్స్ అమ్మకం దారులతో సాయంకాలం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ జనావాసాల్లో కాకర సమకాలు పూర్తిగా నిషేధమన్నారు ఆరుబయట నిషేధమన్నారు ఆరుబయట అగ్నిమాపక ముందస్తు చర్యలు పాటించాలని అన్నారు ప్రమాదాలు జరగకుండా షాప్ యజమానులు ముందస్తు చర్యలన్నీ తీసుకున్న తర్వాతే తాత్కాలిక లైసెన్సులు అందజేయబడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ కుమార్ నారాయణరావు ఎస్ఐలు పాల్గొన్నారు.

## చంపావతి నదిలో వ్యక్తి గల్లంతు

నెల్లిమర్ల, అక్టోబర్ 15, ప్రభాతవార్త




నెల్లిమర్ల థామస్ పేట కు సమీపంలోని చంపావతి నదిలో స్నానానికి దిగిన జరజాపు పేటకు చెందిన కనకల అప్పారావు (46) బుధవారం మధ్యాహ్నం గల్లంతయ్యారు. వంట మనిషి వృత్తిపై జీవనం సాగిస్తున్న అప్పారావు థామస్ పేటలో ఓ వివాహ కార్యక్రమానికి వంట చేసి అనంతరం మరో వ్యక్తితో కలిసి సమీపంలోని చంపావతి నదిలో స్నానం చేసేందుకు దిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఎంతకూ అప్పారావు బయటకు రాకపోవడంతో కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. వెంటనే కుటుంబీకులు నెల్లిమర్ల ఎస్ఐ బి.గణేష్‌కు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే చంపవుతే నది వద్దకు చేరుకొని అప్పారావు ఆచూకీ కోసం గజ ఈత గాళ్ళ సహకారంతో గాలిస్తున్నారు. బుధవారం సాయంత్రం వరకు ఎలాంటి ఆచూకీ లభ్యం కాలేదు. కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. విషయం తెలుసుకున్న జరజాపు పేట గ్రామ పెద్దలు, బంధువులు, కుటుంబీకులు చంపావతి నది వద్దకు చేరుకుని విలపిస్తున్నారు. గ్రామ పెద్దలు సముద్రపు రామారావు, ఎంఎం నాయుడు, కాళ్ల రాజశేఖర్ తదితరులు రోజంతా ఘటనా స్థలం వద్ద ఉండి పరిస్థితులను సమీక్షించారు. నెల్లిమర్ల ఎస్సై గణేష్ ఇచ్చిన సమాచారం మేరకు ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు ఘటన స్థలం వద్దకు చేరుకున్నప్పటికీ చీకటి పడిన దృష్ట్యా గాలింపు చర్యలు గురువారం ఉదయం ప్రారంభించనున్నట్లు తెలిపారు. అప్పారావుకు భార్య, కుమారుడు, వివాహిత అయిన కుమార్తె ఉన్నారు. కుమారుడు ఇటీవలే పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపిక అయ్యాడు.

## 117వ రోజుకు చేరిన నిరసనలు..

### మాభూములు అప్పగించాలి.. జిందాల్ నిర్వాసితులు...


శృంగవరపుకోట,అక్టోబర్15, ప్రభాతవార్త



మండలంలోని బొడ్డవరలో చేపడుతున్న జిందాల్ నిర్వాసితుల నిరసనల కార్యక్రమం బుధవారంతో 117వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ జిందాల్ సమస్యలు మీద నిర్వహించిన గ్రామసభ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. జిందాల్ యాజమాన్యం మోసం చేసిందని మాభూములు మాకు అప్పగించాలని 198సంతకాలు చేసి గ్రామ సభలో ధరఖాస్తులు అందించామన్నారు. గ్రామసభ పెట్టి నెల రోజుల కావస్తున్నా నివేదిక బయట పెట్టకుండా అన్యాయం చేస్తున్నారని వెంటనే నివేదిక బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.మాసమస్యలు పరిష్కారించేవరకు నిరాహారదీక్షలు కొనసాగిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో పెద్ద ఎత్తున నిర్వాసితులు పాల్గొన్నారు.

## రహదారుల నిర్మాణం కోసం అటవీ అనుమతులు ఇవ్వండి


కొమరాడ, అక్టోబర్ 15, ప్రభాతవార్త



కొమరాడ మండలంలో అటవీ అనుమతులు మంజూరు కాక నిలిచిపోయిన రహదారుల నిర్మాణానికి తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా అటవీశాఖ అధికారిని ప్రసూనాను బుధవారం కలిసి కోరినట్లు మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ శేఖర్ పాత్రుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మసీమండ నుండి లంజి, సర్వపాడు నుండి సీసాడవలస నయా మీదుగా కొండ కూనేరు రహదారి, పూజారిగూడ నుండి కుస్తూరు గిరిజన గ్రామాల్లో రహదారులు నిర్మాణం చేయడానికి అటవీశాఖ అభ్యంతరాలు లేకుండా తగు ఆదేశాలు ఇప్పించాలని విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.ఈ మేరకు వినతి పత్రంను అందించారు. డిఎఫ్ఓ సానుకూలంగా స్పందిస్తూ రహదారులను పరిశీలించి ప్రతి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినట్లు శేఖర్ పాత్రుడు తెలిపారు.

## గ్లోబల్ హ్యాండ్ వాష్ డే

బాడంగి, అక్టోబర్ 15, ప్రభాతవార్త



గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా బాడంగి మండలం గజరాయని వలస గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులతో కలిసి అక్కడ ఉన్న విద్యార్థిని విద్యార్థులందరికీ హ్యాండ్ వాష్ చేయడం వల్ల కలుగు ఉపయోగాలు, ఏ ఏ సందర్భాల్లో హ్యాండ్ వాష్ చేసుకోవాలన్న విషయాన్ని, ఏ రకంగా చేతుల శుభ్రం చేసుకోవాలి. అనే విధానాన్ని 7 రకాల టెక్నిక్స్ ద్వారా వివరించి వారికి అవగాహన కల్పించడం జరిగినది మరియు గజరాయనవలస గ్రామ పరిధిలో ఉన్న రెండు అంగన్వాడి కేంద్రాల యందు అంగన్వాడీ టీచర్లతో కలిసి అంగన్వాడి పిల్లలందరికి కూడా అవగాహన కల్పించడం జరిగింది. నాతో పాటుగా గజరాయని వలస గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొనడం జరిగింది.

శ్రీకాకుళం వార్త



## విశాఖలో గూగుల్ అడుగులతో టెక్ విప్లవం -ప్రభుత్వ విప్ బెందాళం అశోక్




కవిటి, అక్టోబర్ 15, ప్రభాతవార్త

విశాఖలో గూగుల్ సంస్థ భారీ డేటా సెంటర్ స్థాపనతో ఆంధ్రప్రదేశ్‌లో టెక్ విప్లవానికి నాంది పలుకుతోందని ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ తెలిపారు. కవిటి మండలం రామయ్య పుట్టుగ క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మాదిరిగా విశాఖను డిజిటల్ రాజధానిగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తుందని ఆయన అన్నారు. గూగుల్ రాకతో రాష్ట్రంలో ఐటీ, డేటా, టెక్నాలజీ రంగాల్లో లక్షలాది ఉద్యోగాలు సృష్టి అవుతాయని తెలిపారు. ప్రపంచస్థాయి సంస్థలు విశాఖ వైపు మొగ్గు చూపడం సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దూరదృష్టి ఫలితమని చెప్పారు. రాష్ట్రం టెక్ రంగంలో జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందుతుందని, ఈ ప్రాజెక్ట్ వల్ల విద్యుత్, రవాణా, నిర్మాణ రంగాల్లో కూడా వేగంగా అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బెందాళం రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులు ముద్దు... యూరియా వద్దు

కంచిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



వ్యవసాయంలో పొలాలకు సేంద్రియ ఎరువులు ముద్దని యూరియా వద్దని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ విప్ ఇచ్ఛాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే బెందాళం అశోక్‌బాబు పిలుపు నిచ్చారు. బుధవారం కంచిలి నేచురల్ ఫార్మింగ్ యూనిట్ కార్యాలయం వద్ద మాట్లాడుతూ పూర్వకాలంలో వ్యవసా యంలో అధిక దిగుబడి కోసం యూరియాను వాడడం జరి గిందని కానీ యూరియా రైతులు ఎక్కువ మోతాదులో వాడడం వలన అనేక రకాలైన వ్యాధులు సంక్ర మిస్తున్నాయని దీనికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేచురల్ ఫార్మింగ్ కమిటీల ద్వారా రైతులకు అవగా హన కల్పిస్తూ ప్రకృతి వ్యవసాయం ఎలా చేయాలో నేర్పిస్తున్నారని ప్రతి రైతు దీన్ని సద్విని యోగం చేసుకోవాలని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి



సంతబొమ్మాళి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

తుది శ్వాస వరకు భారతమాత సేవలో తరించి యువత భవిత కోసం తపించిన మహాతపస్వి, మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మెన్ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాంను ప్రతి విద్యార్థి ఆదర్శవంతంగా తీసుకోవాలని గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ అన్నారు. అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా బుధవారం సంతబొమ్మాలి శాఖా గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్రపతికి ముందు రక్షణ, పరిశోధన అభివృద్ధి సంస్థ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రోలో పనిచేసే క్షిపణ శాస్త్రవేత్తగా ఎన్నో సేవలు చేశారని నేటి విద్యార్థులు, యువత అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు ఎల్.బాబురావు కేశవరావు, పాఠకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్జీఆర్ ట్రస్ట్ సహకారంతో త్రాగునీటి సౌకర్యం

సీతంపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



దివంగత మాజీ ఎమ్మెల్యే నిమ్మక గోపాలరావు (ఎన్జీఆర్ ట్రస్ట్) ఆధ్వర్యంలో గిరిజనులు త్రాగునీటి అవసరాలు తీర్చడానికి స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ మంచినీటి వాటర్ ట్యాంకును ఏర్పాటు చేశారు. సీతంపేట మండలం చిన్నబగ్గ గ్రామంలో నీటి ఎద్దడి అధికంగా ఉండడం వాటిని నివారించ డానికి వాటర్ ట్యాంక్ ద్వారా నీటిని సరఫరా చేశారు. గిరిజనుల త్రాగునీటి అవసరాల తీర్చడానికి స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ తన సొంత నిధులతో తన తండ్రి జ్ఞాపకార్థం వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి గిరిజనులకు త్రాగునీటి సౌకర్యం కల్పించడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. ఈ మంచినీటి ట్యాంకును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పాముపాడ తెగులుకు నివారణ చర్యలు పాటించాలి



కోటబొమ్మాళి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

వరిసాగుకు సోకిన పాముపాడ, సుడిదోమ తెగులుకు నివారణ చర్యలు పాటించాలని రాగోలు వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త ఆర్.ఉదయ్‌బాబు రైతులకు సూచించారు. ఆయన బుధవారం మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో వరి సాగును ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ సుడిదోమ నివారణకు పొలంలో ఉన్న నీటిని పూర్తిగా తీసివేసి ఆరబెట్టి ఎసిఫేట్ 1.5 గ్రాముల మందును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఉధృతి ఎక్కువగా ఉన్న వరి చేనుకు పైమెట్రోజెన్ మందును 0.6 గ్రాములు, లేదా డైనోటెఫ్యూరాన్ మందును 0.4 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి మొదులు తడిచేటట్టు స్ప్రే చేయాలని రైతులకు సూచించారు. అలాగే చీడపీడల నివారణ చర్యలు గూర్చి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు రసాయన ఎరువులపైనే కాకుండా జీవన ఎరువులు వినియోగించాలని సూచించారు. టెక్కలి ఏడీఏ కె.జగన్మోహన్‌రావు, మండల వ్యవసాయాధికారి ఎస్. గోవిందరావు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణను సద్వినియోగం చేసుకోండి

వీరఘట్టం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:




నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వి నియోగం చేసుకోవాలని ఎంపీడీవో వి.వెంకటరమణ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్, వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గల నిరక్షరాస్యులైన వయోజనులందరి అక్షరాస్యతను పెంపొందించి రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యతను సాధించడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఉల్లాస్ అక్షరాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి పదిమంది అభ్యాసకు లకు ఒక వాలంటీర్ టీచర్‌ను ఎంపిక చేసి వారి ద్వారా ఈ అభ్యాసకులకు 100 రోజులపాటు చదువు చెప్పడం ద్వారా అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. ప్రభుత్వ ఉద్దేశాన్ని ఎవరు నిర్లక్ష్యం చేయకుండా శతశాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఆయన పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలోని 200 మంది వాలంటీర్ శిక్షణ ఉపా ధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జి.సత్యంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు వలన పేదలకు, ప్రజలకు మేలు : ఎంపీ కలిశెట్టి

రణస్థలం, అక్టోబర్ 15 ప్రభాతవార్త



ఎన్డీఏ ఆధ్వర్యంలో తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలు వలన పేదలకు, ప్రజలకు మేలు జరుగుతుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన కూటమి నాయకులతో కలిసి ఎచ్చెర్ల నియోజకవర్గం కోష్ట జంక్షన్‌లో షాపులను సందర్శించి ఎన్డీఏ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలను గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలు వినియోగిస్తున్న నిత్యావసర సరుకులపై జీఎస్టీ స్లాబ్‌లు తగ్గించడం వలన ప్రతి కుటుంబంపై నెలకు 15వేలు వరకు ఆదా అవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఆలోచన చేస్తుందని వారి తరుపున భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్‌కు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంక శ్యామలరావు, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా నర్సింహం సంఘం అధ్యక్షులు పిన్నింటి భానోజీ నాయుడు, కోష్ట పంచాయతీ నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, మండల పార్టీ జనరల్ సెక్రటరీ కనకారావు, ఎంపీటీసీ పిసిని ఆసిరి నాయుడు, ఎంపీటీసీ దానయ్య వంశీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రజా వ్యతిరేకం -జెడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజు

కవిటి, అక్టోబర్ 15 (ప్రభాతవార్త)



కవిటి మండలం దూగానపుట్టుగ మరియు సహలాలపుట్టుగ గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జెడ్పీ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజు ఆధ్వర్యంలో జరిగింది. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ప్రజావ్యతిరేక నిర్ణయమని ఆమె తీవ్రంగా విమర్శించారు. వైద్యానికి, విద్యకు పెద్దపీట వేసిన ఘనత వైఎస్సార్ కుటుంబానిదేనని ఆమె పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే ఆరోగ్య సేవలను దెబ్బతీసే విధంగా ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ పిరియా సాయిరాజ్ ప్రజలకు ఉద్యమ ఉద్దేశ్యాన్ని వివరించారు. అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు మరియు అనుబంధ కమిటీల నియామకాలపై సమీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, సర్పంచులు దూగాన భద్రాచలం, లక్ష్మీ రవి ప్రధాన్, భద్రి ప్రకాష్, ఎంపీటీసీ పిరియా కృష్ణారావు, దూగాన మోహనరావు, దూగాన నారాయణ, దూగాన అనిల్, బానుదేవ్, దూగాన గంగారావు తదితర గ్రామ పెద్దలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా, శిశు సంక్షేమం, భద్రతకు సమర్ధవంతంగా పని చేయాలి



శ్రీకాకుళం, అక్టోబరు 15 ప్రభాతవార్త:

గ్రామ, వార్డు సచివాలయం పరిధిలోని మహిళా శిశు, సంక్షేమం, భద్రత ప్రాధాన్యంగా విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా పోలీస్ సూపరిండెంట్ కె.వి.మహేశ్వర రెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో గ్రామ వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శుల డివిజన్ స్థాయి వార్షిక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. మహిళా పోలీసుల సమస్యలను పరిష్కారం దిశగా, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచేలా అవసరమైన దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా శిశు సంరక్షణ, శాంతి భద్రతలు కల్పించడంలో మహిళా పోలీసులు కీలకంగా వ్యవహరించాల న్నారు. మండలాల్లోని ఎంపీడీవోలు, స్టేషన్ హెడ్ అధికారి, మహిళా పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జీరో వైలెన్స్‌గా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు ఇప్పటినుండే ముందస్తుగా సున్నిత, సమస్యాత్మక గ్రామాలు గుర్తించాలన్నారు. గతంలో పంచాయితీ ఎన్నికలు నిర్వహించిన పోలింగ్ కేంద్రాలు, ఉన్న వసతులు, సమస్యాత్మక వ్యక్తుల వివరాలు, తదితర విషయాలపై క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి సంసిద్ధం కావాలన్నారు. నారీ శక్తి, సంకల్పం కార్యక్రమంలో భాగంగా శక్తి టీం బృందాలు, సిబ్బంది గ్రామాల మహిళలకు పాఠశాలల కళాశాల విద్యార్థులకు ఫోక్సో చట్టం, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, అత్యవసర సేవలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈఓ డి.సత్యనారాయణ, డీఎస్పీ వివేకానంద, డివిజన్‌లోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐలు, ఎంపీడీవోలు, మహిళా పోలీస్‌లు, పాల్గొన్నారు.

## డిసెంబర్ నాటికి ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌ను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, అక్టోబరు 15 ప్రభాతవార్త:



ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌ను ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలన్నీ ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్‌లోనే ఉండాలన్నారు. ఒక్కో శాఖకు ఎంత స్క్వేర్ ఫీట్ అవసరం ఉంటుంది, ఆ శాఖ యొక్క కేడర్ స్ట్రెంత్‌కు అవసరాన్ని చూసి కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ, ఏఓలను ఆదేశించారు. ప్రజోపయోగ శాఖలను కింది ఫ్లోర్‌లోనే ఉండేటట్లు చూడాలన్నారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ అన్ని ఫ్లోర్లలోని గదులను క్షుణ్ణంగా పరిశీలించి జేసీతో చర్చించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ లోనే స్టాఫ్ క్యాంటీన్‌కు కేటాయించిన గదిని పరిశీలించారు. అంతకు ముందు పార్కింగ్ ఏరియాను పరిశీలించారు. ప్రవేశ ద్వారంలో వాహనాలు, ప్రజలు నడిచి వెళ్లే మార్గాలు వేర్వేరుగా ఉండాలన్నారు. ప్రవేశ ద్వారం నుండి కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంపై సుదీర్ఘంగా పరిశీలించి చర్చించారు. బయట చిన్న షాప్స్ పెట్టుకునే విధంగా స్టాల్స్ (అరకు కాఫీ, చేనేత వస్త్రాలు, తదితర మైనవి) ఏర్పాటు చేయాలని ఎస్ఈని ఆదేశించారు. ఎంట్రన్స్ డోర్ పెద్దదిగా ఉండాలన్నారు, ఎంట్రన్స్‌లో పెద్ద గోడలపై పెయింటింగ్ వేయాలని చెప్పారు. లోపల వైపు ఉన్న లాన్‌లో నీరు నిల్వ ఉండరాదన్నారు. వెనుకవైపు పార్క్ లేదా ఆడుకొనేందుకు వీలుగా చేయాలని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఈ పి. సత్య నారాయణ, ఆర్ అండ్ బి ఈఈ ఎ.తిరుపతిరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి జి.ఎ.సూర్యనారాయణ, కాంట్రాక్టర్ శ్రీరాం, పాల్గొన్నారు.

## మద్యం నాణ్యత ప్రమాణా తెలుసుకునేందుకు క్యూ ఆర్ కోడ్




రాజాం, అక్టోబర్ 15 ప్రభాతవార్త


ఇటీవల కాలంలో నాసిరకం మద్యం వినియోగంలో ఉందం టూ వినియోగదారుల నుంచి విమర్శలు వస్తున్న క్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ వినియోగదారులను దృష్టి లో పెట్టుకొని క్యూ ఆర్ కోడ్ కలిగిన ఒక మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టిందని రాజాం ఎక్సైజ్ సీఐ ఆర్.జైభీమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా జై భీమ్ మాట్లాడుతూ వినియోగదారులు మద్యం కొనుగోలు చేసిన అనంతరం మద్యం సీసాపై భాగంలో క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి మద్యం ఎక్కడ తయారైంది, ఏ డిపో నుండి వచ్చింది, ఏ షాపులో కొనుగోలు చేశారు వాటి వివరాలు సులువుగా తెలుసుకోవచ్చును. అలాగే, బీరు సీసాపై గాని, ఉండే వేరే బార్ కోడ్‌ను స్కాన్ చేయొద్దు. ఆ బార్ కోడు కేవలం ఆ లేబుల్‌కి సంబంధించింది. అదేవిధంగా బీరు సీసాపై ఎటువంటి హీల్ ఉండదు. ఈ మొబైల్ యాప్ లిక్కర్ సీసాపై మాత్రమే వర్తిస్తుంది. కావున వినియోగదారులు తమ మొబైల్ గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకోవల్సిందిగా సూచించారు. మద్యం వినియోగదారులు ఏమైనా సందేశాలు, సలహాలు సూచనలు తెలియపర్చాలన్నా 144005, లేదా 9000248926 నంబర్లకు సంప్రదించనని సూచించారు.

## భారత జాతి ముద్దుబిడ్డ కలాం

కంచిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



భారత జాతి ముద్దుబిడ్డ అబ్దుల్ కలాం అని పలువురు కొనియాడారు. భారతదేశ మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జయంతి వేడుకలు బుధవారం కంచిలి మండలం బూరగాం గ్రామంలో ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో గల అబ్దుల్ కలాం విగ్రహానికి ప్రధానోపాధ్యాయులు ముప్పన సోమేశ్వరరావు జ్యోతి వెలిగించి అనంతరం పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కలాం భారతదేశంలో నిరుపేద ముస్లిం కుటుంబంలో పుట్టి ఉన్నత విద్యను అభ్యసించి భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాల్లో నిలబెట్టిన మహనీయుడని కొనియాడారు. 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరంలో ముస్లిం కుటుంబంలో జన్మించి ప్రాథమిక విద్య అభ్యసించిన తరువాత తిరుచినాపల్లిలో గల సెయింట్ జోసెఫ్ కళాశాల నుండి భౌతిక శాస్త్రంలో గ్రావిటీయేషన్ పట్టా పొందారు. 1960లో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్‌లో శాస్త్రవేత్తగా చేరారు. 1969లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో చేరారు. 1970లో రోహిణి ఉపగ్రహాన్ని అంతరిక్ష కక్షలోనికి పంపించి చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయారు. 2002లో భారత రాష్ట్రపతిగా ఎన్నికై దేశం కోసం అనేక సేవలందించి పద్మభూషణ్, పద్మ విభూషణ్ వంటి లెక్కలేనన్ని జాతీయ అవార్డులు పొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంతారావు, రోజా రాణి చంద్రశేఖర్, కొసరాజు, నిరంజన్, చలపతి, గణేష్, సోమేశ్వర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జీఎస్టీ ఫలాలు అందరికీ అందేలా చూడాలి

ఇచ్ఛాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

సూపర్ జీఎస్టీ 2.0 సంస్కరణల ఫలాలు అందరికీ అందేలా చూడాలని బిజెపి జిల్లా ట్రేడ్ సెల్ కన్వీనర్ జి.సాయికామేష్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌తో భేటి అయ్యారు. జిల్లా కేంద్రంలో జీఎస్టీ అమలు తీరును పరిశీలించారు. జీఎస్టీ అధికారు లు, రెవెన్యూ అధికారులు, డిఆర్ఓ వెంకటేశ్వరరావు, తదితరులతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, సాహు, ప్రసాద్ ఆచారి, జోష్, జనార్ధన్, సిర్ధార్థ పాల్గొన్నారు.

## సీతయ్య ఫౌండేషన్‌కు రూ.10వేలు విరాళం

కంచిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



ఇచ్ఛాపురం పట్టణ 'రిలయన్స్ స్మార్ట్ బజార్' వ్యాపార సంస్థలో సేవలు అందిస్తున్న టిహెచ్2డి సిబ్బంది యువత సామాజిక సేవలో భాగంగా బుధవారం 'సీతయ్య ఫౌండేషన్' వృద్ధాశ్రమంనకు యువకులు విచ్చేసి ఆశ్రమ వృద్ధుల నిత్యాన్నదాన సేవార్థం దాతృత్వంతో 10,000 రూపాయల విరాళంను సహాయంగా ఆశ్రమ నిర్వాహకులు గుల్ల రమేష్, మోహనరావులకు అందజేశారు. సామాజిక సేవా దృక్పథంతో వృద్ధాశ్రమం సేవలో తరించిన రిలయన్స్ స్మార్ట్ బజార్ టిహెచ్2డి సిబ్బంది దాతృత్వ సహాయంనకు సీతయ్య ఫౌండేషన్ తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

## కారు చీకట్లో విధులు... సిబ్బందికి తప్పని కష్టాలు

సీతంపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



ఐటీడీఏ కార్యాలయంలో వివిధ శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కారు చీకట్లో విధులు నిర్వహించవలసిన పరిస్థితి నెలకొంది. ఐటీడీఏలో జనరేటర్ సౌకర్యం ఉన్నప్పటికీ ఇంజనీరింగ్. గిరిజన సంక్షేమ శాఖ డిడి కార్యాలయం తహసిల్దార్ కార్యాలయం చీకట్లో విధులు నిర్వహించ వలసి పరిస్థితి ఉంది. అత్యవసర సమయంలో ఐటీడీఏ జనరేటర్ ఉన్న ప్రయోజనం లేకుండా పోతుందని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. జనరేటర్ వినియోగించక పోవడంతో కొన్ని శాఖల సిబ్బంది చీకట్లోనే విధులు నిర్వహించవలసిన పరిస్థితి ఉంది. బుధవారం సాయంకాలం 5.00 గంటలు నుంచి రాత్రి 6.30 వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఆ సమయంలో అధికారులు కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నప్పటికీ విద్యుత్ లేకపోవడం జనరేటర్ వినియోగంలోకి తీసుకు రాకపోవడంతో అధికారులు చీకట్లో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. తహసిల్దార్ కార్యాలయానికి జనరేటర్ సౌకర్యం లేకపోవడం కారు చీకట్లోనే విధులు నిర్వహించారు. విద్యుత్ అంతరాయం ఏర్పడినప్పుడు జనరేటర్ వినియోగంలోకి తీసుకువస్తే సిబ్బందికి చీకటి కష్టాలు తీరుతాయని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## అంచలంచెలుగా రహదారి పనులు వేగవంతం చేయాలి



### భయాందోళనలతో వాహన చోదకుల ప్రయాణం

సరుబుజ్జిలి, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఆలికాం బత్తిలి మరియు జగన్నాధపురం సరుబుజ్జిలి నాలుగు రోడ్ల కూడలి విస్తరణ పనులకు సెప్టెంబర్ నెలలో శంకుస్థాపన చేయగా వర్షాల కారణంగా అంచలంచెలుగా జరుగుతున్నాయి. దాంతో రవాణా సౌకర్యానికి అంతరాయం ఏర్పడుతుందనివాహన చోదకులు లబోదిబోమంటున్నారు. అలికాం బత్తిలి రహదారి సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ నుండి బోర్రంపేట వరకు రహదారిలో వర్షాల కారణంగా పెద్ద పెద్ద గుంతలతో రవాణా సౌకర్యానికి అంతరాయం కలుగుతుందని, అత్యవసర ప్రయాణాలు భయాందోళనగా ఉందని వాహన చోదకులు లబోదిబోమంటున్నారు. నాలుగు రోడ్ల కూడలి నుండి హిందుస్థాన్ పెట్రోలియం బంకు వరకు ఏర్పడిన గుంతల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. రహదారి విస్తరణ కారణంగా దుకాణదారుల క్రయవిక్రయాలు తగ్గిపోయాయని అన్నారు. రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామస్తులు వాహన చోదకులు కోరుచున్నారు.

## పొగాకు వాడకం వల్ల నష్టాలపై విద్యార్థులతో ర్యాలీ

సంతబొమ్మాళి, అక్టోబర్ 15 ప్రభాతవార్త



సంతబొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాలని పొగాకు వ్యతిరేక విద్యాసంస్థగా ప్రకటిస్తూ పొగాకు వాడకం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయల ఆధ్వర్యంలో గ్రామం లో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ, ప్రధాన వీధులలో నిర్వహించి అంబేద్కర్ సర్కిల్ వద్ద ముగిసింది. ర్యాలీలో ప్రధాన ఉపాధ్యాయులు, పాఠాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బలగ. వెంకట్రావు మాట్లాడుతూ పొగాకు వినియోగం ప్రాణాంతకమని, ముఖ్యంగా యువత ఈ వ్యసనానికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. సిగరెట్లు, గుట్కా, ఖైనీ వంటి పొగాకు ఉత్పత్తులు ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పాటు ఇతర అనేక వ్యాధులకు కారణమవుతాయని వివరించారు. పొగాకు వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. ర్యాలీలో పాల్గొన్నవారు పొగాకు వద్దు, ఆరోగ్యం ముఖ్యం అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేసి, పొగాకు రహిత సమాజం కోసం కృషి చేస్తామని అందరూ శపథం చేశారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని చందనరావు, టి.జయరాం, శివప్రసాద్, ప్రసాదరావు, రామక్రిష్ణ, నాయుడు, దాలి నాయుడు, ప్రమీల అంజనీ బాయి తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ మద్యం గుర్తింపునకు సురక్ష యాప్

ఇచ్ఛాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

నకిలీ మద్యం గుర్తించేందుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఏపీ ఎక్సైజ్ సురక్ష అనే మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చిందని సీఐ దుర్గాప్రసాద్ చెప్పారు. గూగుల్ ప్లేస్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకుని కంజ్యూమర్‌ను సెలక్ట్ చేసుకుని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలని చెప్పా రు. సీసా మూతపై ఉన్న సీల్‌పై కోడ్ స్కాన్ చేస్తే మద్యం వివరాలు తెలుస్తాయని, సీసాపై ఉన్న వేరే బార్ కోడ్‌ను స్కాన్ చేయవద్దని చెప్పారు. బీర్ సీసా మీద సీల్ ఉండదని, కేవలం మద్యం నాణ్యతకే యాప్ వర్తిస్తుందని, నకిలీ మద్యం గుర్తించినట్లయితే 14405 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

## గుంతలు కప్పి రహదారి బాగు చేయండి



కోటబొమ్మాళి, అక్టోబర్ 15 ప్రభాతవార

కోటబొమ్మాళి ప్రధాన రహదారికి అనుకుని స్టేటబ్యాంకుకు ఎదురుగా అల్లు కమ్యూనికేషన్ సందు రహదారి బాగు చేయాలని ఆ వీధి వాసులు కోరు తున్నారు. ఇటీవల కొత్తమ్మతల్లి జాతర సందర్భంగా ఈ రహదారిలో పెద్ద పెద్ద గుంతలు తవ్వి వదిలి వేశారని దీనితో నడవడానికి కూడా ఇబ్బందిగా ఈ రహదారి మారిందని ఆ వీధివాసులు అంటున్నారు. ఇటీవల కురిసిన వర్షానికి ఆటో ఒకటి దిగిపోయి ఇబ్బందిగా మారిందని అలాగే ద్విచక్ర వాహనదారులు పలువురు పడిపోయారని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు స్పందించి రహదారిని బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

## గిరిజన ప్రాంతాల్లో టెక్నాలజీ అమలు చేయండి



ఆమదాలవలస, అక్టోబర్ 15, ప్రభాతవార్త

మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఆది కర్మయోగి ఫేజ్ 1 పథకం అమల్లో భాగంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉద్దేశించిందని స్థానిక ఎమ్మెల్యే పియుసి కమిటీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. గిరిజన సంక్షేమ అధికారులు, నియోజకవర్గంలో గల గిరిజన ప్రాంత సచివాలయ సిబ్బందితో మున్సిపల్ కార్యాలయం వద్ద సమీక్ష నిర్వహించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో మోడరన్ టెక్నాలజీతో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సంకల్పించింది అన్నారు. అందుకు అనుగుణంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఆదివాసి ప్రాంతాల్లో విద్య, వైద్యం, మెరుగైన రవాణా వ్యవస్థ అభివృద్ధి పరిచేందుకు ప్రభుత్వం సంకల్పించింద న్నారు. రవాణా వ్యవస్థ మెరుగు పట్టడం ద్వారా ఆదివాసీలకు మెరుగైన సదుపాయాలు కల్పించడంలో ముందడుగు పడుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమల్లో అధికారులు పారదర్శకత పాటించాలని చెప్పారు.

## ఆపదలో ఉన్న మహిళలకు ఆపన్న హస్తం వన్‌స్టాఫ్ సెంటర్లు

బూర్జ, అక్టోబర్ 15 ప్రభాతవార్త:



ఆపదలో ఉన్న మహిళలకు అపన్న హస్తంగా వన్ స్టాప్ సెంటర్లు సిద్ధంగా ఉన్నాయని మహిళలు భయపడాల్సిన అవసరం లేదని కేస్ వర్కర్ ఉప్పిలి ప్రసన్న రాణి అన్నారు. బూర్జ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వన్ స్టాప్ సెంటర్ల ద్వారా ప్రాజెక్ట్ సంకల్పం అనే కార్యక్రమం నిర్వహించారు. ఆడపిల్లలని రక్షిద్దాం, ఆడపిల్లలని చదివిద్దాం అనే నినాదంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు, ఆడపిల్లలను చదివించడంతో పాటు, వారి స్వీయ రక్షణకై విద్యార్థినులకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, సురక్షిత స్పర్శ, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, వరకట్న వేధింపులు, గృహ హింస, మానవ అక్రమ రవాణా, అత్యాచారాలు వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. నిరాశ్రయులైన ఆడపిల్లలకు, మహిళలకు జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి శాఖ వారు నిర్వహిస్తున్న హోమ్స్ ఉన్నాయని తెలిపారు. ఆడపిల్లలకు మహిళలకు ఎటువంటి కష్టం కలిగిన 1098, 181,112 హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. బాలికలు ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుష్మా, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శశిధర్ ఇతర భోధన సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జిలు త్వరిత గతిన పూర్తి చేయండి



ఇచ్ఛాపురం, అక్టోబర్ 15 ప్రభాతవార్త:

ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్ పరిధిలో ఎం.తోటూరు ఎల్.సి గేటు, పాతాళీశ్వర గుడి దాడిలో నిర్మించనున్న అండర్ బ్రిడ్జి పనులు వెంటనే ప్రారంభించాలని జెడ్ఆర్‌యుసిసి మెంబర్ శ్రీనివాస్ రౌళో కోరారు. టెండర్లు పూర్తయి రెండు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించడం లేదని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవా లని కోరారు. ఈ మేరకు ఈస్ట్‌కోస్ట్ రైల్వే ఖుర్దా డివిజన్ డిఆర్ఎం అలోక్ త్రిపాఠి, సీనియర్ డివిజనల్ ఇంజనీర్ అభిషేక్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అభికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సదానంద రౌళో, బుగత వాసు, రత్నాల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## చెకుముకి సంబరాలు విజయవంతం చేయండి

వీరఘట్టం, అక్టోబర్ 15 ప్రభాతవార్త

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న చెకుముకి సంబరాలను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్ మహేశ్వరరావు, కె.గౌరు నాయుడు, సబ్ కమిటీ కన్వీనర్ ఆర్.ధనుంజయ నాయుడులు బుధవారం ప్రకటనలో కోరారు. 8, 9, 10 తరగతి విద్యార్థులకు ఈ నెల 18న పాఠశాల స్థాయిలోనూ నవంబర్ 1 మండల స్థాయిలోను, 23న జిల్లాస్థాయిలోను పోటీలు జరుగుతాయని వారు తెలిపారు. అలాగే డిసెంబర్ 12, 13, 14 తేదీల్లో రాష్ట్రస్థాయిలో పోటీలు జరుగుతాయని వారు వివరించారు.

## ఏపీవో అదనపు బాధ్యతలు పీహెచ్ఓకి అప్పగింత

సీతంపేట, అక్టోబర్ 15 ప్రభాతవార్త

ఐటీడీఏ ప్రాజెక్ట్ ఉద్యానవనాల అధికారి వెంకట గణేష్‌కు ఏపీఓ అదనపు బాధ్యతలను ఐటిడిఏ పిఓకు అప్పగించారు. ఇంతవరకు ఏపీవోగా పని చేసిన చినబాబు కొద్ది రోజులు సెలవుపై వెళ్లడంతో ఆ బాధ్యతలను బుధవారం నుంచి ఏపీఓ విధులు పీహెచ్ఓ నిర్వహించనున్నట్లు పిఓ ఒక ప్రకటనలో తెలిపారు.